PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 179 | విజయవాడ, శనివారం 3 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 3 February 2024 | Rs



హక్కుల కార్యకర్త, హర్ష మందర్ ఇల్లు, కార్యాలయంలో సిబిఐ సోదాలు

7

డబుల్ సెంచరీ దిశగా జైస్వాల్

- భారత్ 336/6
- ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్

8

దద్దరిల్లిన పార్లమెంట్

- జార్ఖండ్‌పై నిలదీసిన ప్రతిపక్షం
- లోక్‌సభలో ఇండియా ఫోరం ఎంపిలు వాకౌట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జార్ఖండ్ అంశంపై పార్లమెంటు దద్దరిల్లింది. గురువారం ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత వాయిదా పడిన పార్లమెంటు శుక్రవారం తిరిగి ప్రారంభం కాగానే ఇండియా ఫోరం నేతలు హేమంత్ సోరెన్ అరెస్టు అంశాన్ని లేవనెత్తారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. "బీహార్‌లో నితీష్ కుమార్ రాజీనామా చేసిన 12 గంటల్లోనే మళ్లీ ఆయన నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. జార్ఖండ్‌లో మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతున్నా చంపాయ్ సోరెన్ ప్రమాణ స్వీకారాన్ని జాప్యం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రోద్బలంతోనే హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారు. రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం ధ్వంసం చేస్తోంది" అని విమర్శించారు.

లోక్‌సభలోనూ ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర చర్చ జరిగింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ ధోరణికి నిరసనగా ఉభయ సభల నుంచి ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

కాంగ్రెస్ ఎంపి వ్యాఖ్యలపై దుమారం

బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే.. దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరుగుతుందని కాంగ్రెస్ ఎంపి డికె సురేష్ వ్యాఖ్యానించారు. దీనిపై ఉభయ సభల్లోనూ తీవ్ర దుమారం చెలరేగింది. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని రాజ్యసభలో పీయూష్ గోయల్ డిమాండ్ చేశారు. దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్ధాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని ఖర్గే స్పష్టం చేశారు. డికె సురేష్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలని, ఆయనపై పార్టీ తక్షణం చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు.

బిజెపి సిఎం వ్యాఖ్యలపై ఖర్గే ఆగ్రహం

వర్ణ వ్యవస్థను ఉద్దేశించి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్‌పై దుమారం రేగింది. దేశంలోని ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి చాతుర్వర్ణ వ్యవస్థను బలపరుస్తూ ఈ విధమైన భాషను వాడటం సిగ్గుచేటని, తక్షణమే ఆయనను తొలగించాలని కాంగ్రెస్ చీఫ్, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్న ఆ సిఎం ప్రస్తుతం బిజెపి పంచన చేరారని, ఆయన పేరును కూడా తాను ప్రస్తావించనని ఖర్గే అన్నారు. "వ్యవసాయం, వ్యాపారం వైశ్యుల సహజ కర్తవ్యాలని, బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులకు సేవలు చేసే విధి శూద్రులది" అని బిజెపి సిఎం ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈ పోస్ట్‌ను తరువాత తొలగించారు.. ఇలాంటి వ్యక్తులను పార్టీలో ఎలా కొనసాగిస్తున్నారని తాను ప్రధానిని అడుగుతున్నానని ప్రశ్నించారు. మరోవైపు ఉభయ సభల్లో ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు పార్లమెంట్‌లోని తన ఛాంబర్లో కేంద్ర మంత్రులతో ప్రధాని మోడీ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. దీనికి హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు ప్రహ్లాద్ జోషి, అనురాగ్ ఠాకూర్, నితిన్ గడ్కరీ, అర్జున్ రామ్ మేఘ్వాల్ హాజరయ్యారు. అలాగే మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో ఇండియా వేదిక నేతల సమావేశం జరిగింది. పార్లమెంట్ ఉభయ సభల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

లోక్‌సభలో ఆందోళన చేస్తున్న ఇండియా ఫోరం ఎంపిలు

ఓట్ల వేటలో అంకెల గారడీ...

- బడ్జెట్‌లో నిర్మలమ్మ మాయాజాలం
- 9 నెలలు నత్తనడక... ఆపై కుందేలు పరుగు

7

10 మందితో వైసిపి ఆరో జాబితా

- జిడి నెల్లూరు, ఎమ్మిగనూరు, చిత్తూరు ఎంపి అభ్యర్థుల మార్పు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న ఎన్నికల్లో వైసిపి తరపున పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి ఆ పార్టీ పది మందితో ఆరో జాబితాను విడుదల చేసింది. గతంలో గంగాధర నెల్లూరుకు చిత్తూరు ఎంపి రెడ్డప్పను, గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే కె నారాయణస్వామిని చిత్తూరు ఎంపి అభ్యర్థిగా ప్రకటించారు. అయితే డిప్యూటీ సిఎం కె నారాయణస్వామి ఎంపిగా పోటీ చేయలేనని అసెంబ్లీకే పంపాలని ఒత్తిడి తేవడంతో తిరిగి గంగాధర నెల్లూరు అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించింది. చిత్తూరు ఎంపిగా సిట్టింగ్ ఎంపి ఎన్ రెడ్డప్పనే ప్రకటించింది. అలాగే రెండో విడత జాబితాలో ఎమ్మిగనూరు నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన మాచాని వెంకటేష్ స్థానంలో మాజీ ఎంపి బుట్టా రేణుక పేరును ప్రకటించింది. రాజమండ్రి ఎంపి అభ్యర్థిగా గూడూరి శ్రీనివాస్, నర్సాపురం స్థానానికి అడ్వకేట్ గూడూరి ఉమాబాల, గుంటూరు పార్లమెంటుకు ఉమ్మారెడ్డి రమణ, మైలవరం అసెంబ్లీకి సర్నాల తిరుపతిరావు యాదవ్, మార్కాపురం అసెంబ్లీకి అన్నా రాంబాబు, గిద్దలూరుకు కె నాగార్జునరెడ్డి, నెల్లూరు సిటీకి ఎమ్‌డి ఖలీల్‌ను ప్రకటించింది. ఉత్తరాంధ్ర పార్లమెంటు నియోజకవర్గాలకు రీజనల్ కో-ఆర్డినేటర్‌గా వైవి సుబ్బారెడ్డిని పార్టీ నియమించింది. అలాగే అరకు పార్లమెంటు పరిధిలోని సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గాలు, విజయన గరం, శ్రీకాకుళం పార్లమెంటు నియోజక వర్గాలకు మజ్జి శ్రీనివాసరావును డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్‌గా నియమించింది.

ఎపి భవన్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎపిసిసి చీఫ్ షర్మిల తదితరులు

ప్రత్యేక హోదా ఇవ్వండి

ఎపి భవన్ వద్ద కాంగ్రెస్ ధర్నా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన ఎపి భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిలా మాట్లాడుతూ "పదేళ్లయినా విభజన చట్టంలోని హామీలు అమలుకు నోచుకోలేదన్నారు పోలవరం ప్రాజెక్టు పూర్తి కాలేదు. రాజధాని నిర్మాణానికి సహకారం, కడప స్టీల్ ప్లాంట్ హామీ అమలుకు నోచుకోలేదు. దుగరాజపట్నం పోర్ట్‌ను నిర్లక్ష్యం చేశారు. విశాఖ రైల్వే జోన్ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. హోదా కాదు కదా ప్రత్యేక ప్యాకేజీ కూడా ఇవ్వలేదు. బుందేల్‌ఖండ్ తరహాలో రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదు. వైజాగ్ - చెన్నై కారిడార్‌ను ఏర్పాటు చేయలేదు. ఎపిని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. హామీలు అమలు చేయనప్పుడు బిజెపికి ఎందుకు ఏపిలో పార్టీలు మద్దతునిస్తున్నాయి. తమ పోరాటం ఇకముందు కూడా కొనసాగుతుంది. అన్ని పార్టీల నేతలను కలవడంతోపాటు అందరికీ లేఖలు రాస్తాం. కేంద్రప్రభుత్వం చట్టాన్ని గౌరవించి విభజన హామీలను అమలు చేయాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. తొలుత కాంగ్రెస్ కార్యకర్తలు బ్యానర్లు కట్టడంతో అనుమతి లేదంటూ పోలీసులు అభ్యంతరం తెలిపారు. ఆ తరువాత కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది.

ఎపికి బిజెపి ద్రోహం

- కాంగ్రెస్ నేతలతో ఏచూరి

తొలిపేజీ తరువాయి

ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

- సిఇఒ ఎంకె మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లాల ఎన్నికల అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. సచివాలయంలోని ఆయన కార్యాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల సంసిద్ధత, ఓటర్ల జాబితాపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంకె మీనా మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటన, నోటిఫికేషన్ జారీకి ఎక్కువ సమయం లేదన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తాజా మార్గదర్శకాలను ఇప్పటికే అన్ని జిల్లాలకు పంపినట్లు పేర్కొన్నారు. వాటిపై ఎన్నికల అధికారులు సమగ్ర అవగాహనను పెంపొందించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల వారీ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సున్నితమైన, సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లతో పాటు 1200 మంది ఓటర్లకు పైబడి ఉన్న పోలింగ్ స్టేషన్లకు తప్పనిసరిగా వెబ్ టెలీకాస్టింగ్‌కు సంబంధించి తాత్కాలిక నివేదికను వెంటనే తమకు పంపాలన్నారు. ప్రతి జిల్లాలోనూ కనీసం 50 శాతం పోలింగ్ స్టేషన్లు వెబ్ టెలీకాస్టింగ్‌లో కవర్ చేయాలన్నారు. వెబ్ టెలీకాస్టింగ్ చుట్టుపక్కల పరిసరాలను కూడా కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు, కనీస మౌలిక వసతుల కల్పన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. వికలాంగులు, వయో వృద్ధులైన ఓటర్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వీరికి అవసరమైన ర్యాంపుల నిర్వహణ పనులు ఈ నెల 5కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ప్రభుత్వ ఉద్యోగులనే నియమించాలని, మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతిజిల్లాకు సంబంధించిన జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక ముసాయిదా ప్రతిని వచ్చే సోమవారానికల్లా తమ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల సమన్వయంతో అక్రమ నగదు, లిక్కరు, ఇతర సామగ్రి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేవలం రాష్ట్ర సరిహద్దుల్లోనే కాకుండా జిల్లాల్లో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలపై కూడా నిఘా పెంచాలని అన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను కూడా పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతోపాటు అదనపు ఇసిఒ పి కోటేశ్వరరావు, ఎమ్ఎన్ హరీంధర ప్రసాద్, డిప్యూటీ సిఇఒలు ఎస్ మల్లిబాబు, కె విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

విజయ్ కొత్త పార్టీ 'తమిళ వెట్రి కజగం'

చెన్నై : ప్రముఖ తమిళ నటుడు విజయ్ తన రాజకీయ పార్టీని ప్రకటించారు. పార్టీకి 'తమిళ వెట్రి కజగం' అని పేరు పెట్టారు. అభిమానుల సంఘం విజయ్ మక్కల్ ఇయకం రాష్ట్రీయ పార్టీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన తర్వాత ఈ ప్రకటన వచ్చింది. "ఈరోజు మేము మా పార్టీ 'తమిళక వెట్రి కజగం' రిజిస్టర్ చేయమని ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేస్తున్నాము" అని నటుడు ఒక ప్రకటనలో తెలిపారు. "రాజకీయం నాకు మరొక వృత్తి కాదు. ఇది పవిత్రమైన ప్రజల పని. నేను చాలా కాలంగా దాని కోసం నన్ను సిద్ధం చేసుకుంటున్నాను. రాజకీయాలు నాకు అభిరుచి కాదు. ఇది నా ప్రగాఢ కోరిక. నేను పూర్తిగా పాల్గొనాలనుకుంటున్నాను. అది," నటుడు చెప్పాడు.

" అధికార దుర్వినియోగం, అవినీతి రాజకీయ సంస్కృతి ఒక వైపు, కులం మతాల మిగతా 2లో

అలైన్‌మెంట్ రద్దు చేయాలి

- 2013 భూసేకరణ చట్టం ప్రకారమే పరిహారం
- ల్యాండ్ ఫ్రీజింగ్ ఎత్తి వేయాలి
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి నిర్వాసితుల సదస్సు డిమాండ్
- ప్రత్యామ్నాయం చూపే వరకూ పోరాడాలని తీర్మానం

సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలువ అలైన్‌మెంట్ రద్దు చేసి, ప్రత్యామ్నాయమార్గం చూపే వరకూ పోరాడాలని సుజల స్రవంతి భూ నిర్వాసితుల సదస్సు తీర్మానించింది. కాలువతో నష్టపోనున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని, కాలువ నిర్మాణం పేరిట నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రాంతాల్లో భూముల కొనుగోలు, అమ్మకాలపై విధించిన ఫ్రీజింగ్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఇందుకోసం పార్టీలకు అతీతంగా పోరాడాలని నిర్ణయించింది. ప్రస్తుతం తలపెట్టిన కాలువ అలైన్‌మెంట్ ప్రకారం భూ నిర్వాసితులకు నష్టం జరగడంతోపాటు ప్రభుత్వానికి కూడా ఆర్థిక భారం పెరిగే నేపథ్యంలో ప్రత్యామ్నాయం అన్వేషించాలని డిమాండ్ చేసింది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి భూ నిర్వాసిత పోరాట కమిటీ ఆధ్వర్యాన తాటిపూడి జలాశయం వద్ద శుక్రవారం జరిగిన ఈ సదస్సుకు పోరాట కమిటీ కన్వీనర్ చల్లా జగన్ అధ్యక్షత వహించారు.

ప్రజాధనం దోచుకునేందుకే ఇష్టారాజ్యంగా అలైన్‌మెంట్ : వి శ్రీనివాసరావు

ఈ సదస్సులో ముఖ్యవక్తగా పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను పక్కనబెట్టి, ప్రజాధనం దోచుకునేందుకే ఇష్టారాజ్యంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలువ అలైన్‌మెంట్‌ను రూపొందించారని విమర్శించారు. కోట్ల రూపాయల దోపిడీ చేసేందుకు వీలుగా ప్రభుత్వం కాంట్రాక్టర్లతోనే ప్రాజెక్టులు డిజైన్ చేయించి నిర్మాణాలు చేపడుతోందన్నారు. మల్లవరం, అన్నమయ్య సహా పలు సాగునీటి ప్రాజెక్టులను భౌతిక పరిస్థితులకు భిన్నంగా నిర్మించారని, దీంతో, అధిక వర్షాలు కురినప్పుడల్లా గండ్లు పడుతున్నాయని వివరించారు. సుజల స్రవంతికి మూలాధారమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చేపడుతోందని మిగతా 2లో

ప్రైవేటు సౌర విద్యుత్ వద్దు

- ప్రభుత్వ విధానాలతో కార్పొరేట్లకే లాభం
- సిఎంకు ఇఎఎస్ శర్మ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రైవేట్ కంపెనీల చేతుల్లో పెట్టవద్దని కేంద్ర ఇంధన శాఖ మాజీకార్యదర్శి ఇఎఎస్ శర్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి శుక్రవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కలిగిస్తూ, వినియోగదారులకు భారంగా మారుతున్నాయని ఆయన ఈ లేఖలో పేర్కొన్నారు. గతంలోనే ఈ మేరకు రాసిన లేఖ విషయాన్ని ప్రస్తావించారు. రెండు, మూడు రోజుల క్రితం జరిగిన రాష్ట్రపెట్టుబడుల ప్రమోషన్ బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రస్తావించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఆ సమావేశంలో జిందాల్ కంపెనీకి రాష్ట్రంలో 3,350 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను, రాయితీలతో సహా నిర్మించడానికి అనుమతులు ఇవ్వడమే ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. ఒకే చోట కేంద్రీకృతమైన పెద్ద సోలార్ పవర్ ప్లాంట్ వల్ల ఒక మెగావాట్‌కు 1-2 ఎకరాల భూమి అవసరమవుతుందని తెలిపారు. తద్వారా వందలాది మంది ప్రజలు నిర్వాశితులు అవుతారని వివరించారు. అటువంటి ప్లాంట్లు 15-20శాతం కెపాసిటీని మాత్రమే ఉపయోగించుకోగలవని పేర్కొన్నారు. పూర్తిపెట్టుబడి, రాయితీల భారం మాత్రం పరోక్షంగా వినియోగదారులు, ప్రజలపై పడుతుందని పేర్కొన్నారు. ప్లాంట్ల నుంచి వినియోగదారుల వద్దకు వచ్చేసరికి 15శాతం విద్యుత్, డిస్ట్రిబ్యూషన్ నష్టాలు కారణంగా వ్యర్థమవుతాయని తెలిపారు. ప్రతి వినియోగదారుడు మీటర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల కారణంగా వినియోగదారులే ఈ ఖర్చు భరించాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మీటర్లను బిగించే పనిని అదానీ కంపెనీకి ఇచ్చిందని, తద్వారా ఆ కంపెనీ లాభాలు గడిస్తుందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సోలార్ విధానం వల్ల లాభాలు ప్రైవేట్ కంపెనీలకు, భారం వినియోగదారులపై పడుతుందని వివరించారు. ప్రైవేట్ కంపెనీలతో దీర్ఘకాలిక ఒప్పందాల వల్ల డిస్కంలు ఒక యూనిట్‌ను సుమారు రూ.5లకు కొనాల్సి వస్తోందని పేర్కొన్నారు. సరఫరా నష్టాలు ఇతరాలు కలుపుకుంటే ఇది రూ.7-8లకు వరకు ఉండొచ్చని తెలిపారు. ఎలక్ట్రిసిటీ ఉత్పత్తిని రూఫ్‌టాప్, సాగునీటి పంపుల ద్వారా వినియోగదారుల అధీనంలో పెట్టడం వల్ల యూనిట్ రూ.2-3లు మాత్రమే ఉంటుందని తెలిపారు. మిగులు విద్యుత్‌ను డిస్కంలకు అమ్మడంతో అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. ప్రైవేటు కంపెనీల మీద వ్యామోహమో,వినియోగదారుల విషయంలో ఉదాశీనతోగాని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రత్యామ్నాయాలు ఆలోచించడం లేదని పేర్కొన్నారు. ఇంతవరకు రాష్ట్రంలో 4,564 మెగావాట్ల సోలార్ సామర్థ్యంలో రూఫ్‌టాఫ్ వాటా263 మెగావాట్లు మాత్రమే అని తెలిపారు. 35వేల సోలార్ సాగునీటి పంపు సెట్లు ఉన్నాయని తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని సహకార విధానం ద్వారా వినియోగదారులకు సోలార్ విద్యుత్‌ను అందించాలని సూచించారు.



విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం మళ్లీ కపట నాటకం

- రెండు స్థలాలు సిద్ధంగా ఉన్నా భూ వివాద నెపం

3

ఫాస్టాగ్ కెవైసి గడువు 29 వరకు పొడిగింపు

న్యూఢిల్లీ : ఫాస్టాగ్‌ల ఇ-కెవైసి పూర్తి చేసేందుకు గడువును మరో నెల రోజులు పొడిగిస్తున్నట్లు ఎన్‌హెచ్ఎఐ వెల్లడించింది. ఫిబ్రవరి 29 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు అనుమతిస్తున్నట్లు శుక్రవారం తెలిపింది. అంతకుముందు జనవరి 31 వరకు గడువు విధించిన సంగతి తెలిసిందే. గడువు తేదీ తర్వాత కెవైసి చేయని వాటిని డీయాక్టివేట్ చేస్తామని తెలిపింది. ఫాస్టాగ్ వెబ్‌సైట్‌తో పాటు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వెబ్‌సైట్ ద్వారా కెవైసి పూర్తి చేసుకోవచ్చని వెల్లడించింది.

జార్ఖండ్ సిఎంగా చంపాయి సోరేన్

- రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం
- 5న బల నిరూపణ

రాంచీ : జార్ఖండ్ నూతన ముఖ్యమంత్రిగా చంపాయి సోరేన్ (67)శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడి రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయనతోపాటు క్యాబినెట్ మంత్రులుగా సత్యానంద్ భోక్త, అలంగీర్ అలంలతో గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు. అనంతరం క్యాబినెట్ సమావేశం నిర్వహించి, ఈ నెల 5న బలనిరూపణ చేయాలని నిర్ణయించారు. మంత్రి అలంగీర్ అలం మిలేకరులతో మాట్లాడుతూ ఈ సంగతి తెలియజేశారు. చంపాయి సోరెన్‌కు జార్ఖండ్ టైగర్ అని పిలుస్తారు. బీహార్ దక్షిణ ప్రాంతాన్ని ప్రత్యేక జార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని 1990 వ దశకంలో సాగిన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 2000లో జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడింది. జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపకుడు శిబు సోరెన్‌కు ఆయన అత్యంత సన్నిహితుడు. జార్ఖండ్ ఏడవ ముఖ్యమంత్రిగా ఆయన ఇప్పుడు నిలిచారు. శిబు సోరెన్, ఆయన కుమారుడు హేమంత్ సోరెన్ తరువాత ఈ పదవిని చేపట్టిన మూడవ వ్యక్తి ఆయనే. మనీ లాండరింగ్ కేసులో ఇడి అరెస్టు చేయడానికి ముందే అంటే జనవరి 31న హేమంత్ సోరేన్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతో ఆయన స్థానే చంపాయి సోరెన్‌ను తమ కొత్త నాయకుడిగా జెఎంఎం శాసన సభా పక్షం ఎన్నుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు ఆయనను ఆహ్వానించే విషయంలో గవర్నర్ రెండు రోజుల పాటు తాత్సారం చేయడం పలు విమర్శలకు దారి తీసింది. పార్లమెంటులో దీనిపై మిగతా 7లో

జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తున్న చంపాయి సోరేన్

హైదరాబాద్‌కు 43 మంది జార్ఖండ్ ఎమ్మెల్యేలు

- షామీర్‌పేటలోని లియోనా రిసార్ట్‌లో క్యాంపు

7

నేడు ఎన్‌ఎఫ్‌సిఐ సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ కమిషన్ ఇన్ ఇండియా (ఎన్‌ఎఫ్‌సిఐ) సమావేశం శనివారం భువనేశ్వర్‌లో జరగనుంది. ఈ సమావేశానికి ఎపి రాష్ట్ర చీఫ్ సమాచార కమిషనరు ఆర్ మహబూబ్ బాషా హాజరవుతున్నట్లు సమాచార కమిషన్ సహాయ కార్యదర్శి ఎమ్‌డి రియాజ్ సుల్తానా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

జాతీయ సమాఖ్యలో రాష్ట్ర సమాచార కమిషన్‌కు తొలి నుంచి సాధారణ సభ్యత్వం ఉన్నప్పటికీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో స్థానం లేదని, ఉమ్మడి ఎపిలో సమాచార కమిషన్‌కు చీఫ్ కమిషనర్లుగా గతంలో పనిచేసిన మాజీ ఐఎఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో దక్షిణాది రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం వహించేవారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయా రాష్ట్రాల్లో వివిధ సమాచార కమిషన్‌లు సమాచార హక్కును అమలు చేయడంలో ఎదుర్కొంటున్న అనుభవాలను, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అనేక అంశాలను చర్చిస్తారని తెలిపారు.

టిడిపి లోకి వసంతకృష్ణప్రసాద్ ?

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నుండి మరో ఎమ్మెల్యే ఫిరాయింపుకు సిద్ధం అయినట్లు తెలిసింది. ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. వసంత కృష్ణ ప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్న మైలవరం నుండి వైసిపి మైలవరం జడ్‌పిటిసి సర్నాల తిరుపతిరావు యాదవ్‌ను ఇంచార్జీగా ప్రకటించారు.

వసంత కృష్ణప్రసాద్ ఈ ప్రభుత్వంలో నిధులులేక ఏ పనులు చేయలేక పోతున్నానని, కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు ఇప్పించలేక పోయానని ఇటీవల కాలంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఏలూరు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన సిద్ధం సభకు తాను హాజరుకాలేనంటూ సిఎంఓలోని పెద్దలకు సమాచారం ఇచ్చి హైదరాబాద్‌కు వెళ్లిపోవడం చర్చనీయాంశం అయ్యింది. మైలవరం నుండి వసంత కృష్ణ ప్రసాద్‌కు తెలుగుదేశం పార్టీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

వేతనం పెంపు హామీని సిఎం నిలబెట్టుకోవాలి

- విఆర్‌ఎల సంఘం
- అడహాక్ డిఎ రూ.500లకు పెంపు
- జిఓ 40 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ ధర్నా చౌక్‌లో విఆర్‌ఎల ఆందోళనకు మద్దతిచ్చిన సందర్భంలో రూ.15 వేలకు వేతనం పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, 2018 నుంచి కోత విధించిన డిఎ నగదును కూడా వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి అంజి, ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు.

ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే విఆర్‌ఎలకు ఇప్పటి వరకు ఇస్తున్న డిఎ రూ.300లను అడహాక్ డిఎ పేరుతో రూ.500లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్‌జైన్ జిఓ 40ను విడుదల చేశారు. విఆర్‌ఎల పోరాట ఫలితంగా సిఎం జగన్ హామీ మేరకు రూ.500లకు సంబంధించిన జిఓ జారీ చేయడం పట్ల ఎపి విఆర్‌ఎల సంఘం హర్షం వ్యక్తం చేసింది.

కేశినేని నాని రిట్ ఉపసంహరణ

ప్రజాశక్తి-అమరావతి

కృష్ణా జిల్లా కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఉత్తర్వులివ్వాలని కోరుతూ విజవాయడ ఎంపి కేశినేని నాని (శ్రీనివాస్) 2021లో దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం ఉపసంహరించుకున్నారు. ఎంపి పదవికి రాజీనామా చేసినట్లు, దీనిని ఆమోదించాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరనున్నట్లు, ఈ నేపథ్యంలో పిటిషన్‌ను విత్‌డ్రా చేసేందుకు అనుమతినివ్వాలని కోరారు.

న్యాయవాది అశ్వనీకుమార్ వాదనల తర్వాత పిటిషన్‌పై విచారణను మూసేస్తున్నట్లు జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి శుక్రవారం ఆదేశాలిచ్చారు. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఓటు వేయాలని, అయితే ఫలితాన్ని వెల్లడించరాదని కొండపల్లి మున్సిపల్ కమిషన్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే.

తాగునీటి ఎద్దడి నివారణకు

ప్రణాళికలు సిద్ధం చేయండి

- సిఎస్ ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా వెంటనే కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడంతో పాటు, అమలుకు సిద్ధంగా ఉండాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అదికారులను . ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం కరువు, విపత్తుల నిర్వహణ, తదనంతర చర్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ వివిధ రక్షిత మంచినీటి పథకాలు, ఇతర తాగునీటికి సంబంధించి అన్ని అవకాశాలను పూర్తిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తీర ప్రాంత మండలాల్లోని గ్రామాలు, గిరిజన మారుమూల ప్రాంతాల్లోని ఆవాసాల్లో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది క లుగకుండా తగిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో మిచౌంగ్ తుఫాన్‌కు దెబ్బతిన్న పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి రహదారుల మరమ్మతు పనులను వేగవంతంగా చేపట్టేందుకు కేంద్రం నుంచి రావాల్సిన కరువు స హాయ నిధులు మంజూరు అయ్యేలా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ తర్వాత ఎక్కడైనా పశువులకు దాణా కొరత ఉందా? అని సిఎస్ ఆరా తీశారు. ప్రస్తుతం దాణా కొరత లేదని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది వివరించారు. మిచౌంగ్ తుఫాన్‌లో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇతర పరిహారానికి సంబంధించి కేంద్రం నుంచి ఈనెలలో నిధులు వచ్చే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు. కరువు ప్రభావిత మండలాలు, ఇతర ప్రాంతాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పిఆర్ అండ్ ఆర్‌డి అధికారులను ఆదేశించారు. వీటితో పాటు విపత్తుల నిర్వహణ, కరువు చర్యలకు సంబంధించి వివిధ అంశాలపై సిఎస్ సమీక్షించారు.

పరీక్ష వాయిదా తగదు

- సిఎం సభపై ఎస్‌ఎఫ్‌ఐ ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ విద్యార్థులకు శనివారం జరగాల్సిన పర్యావరణ విద్య సబ్జెక్టు పరీక్షను ఎటువంటి కారణాలు చెప్పకుండా వాయిదా వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఏలూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభ కోసమే వాయిదా వేయడం సిగ్గుమాలిన చర్య అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. సిఎం సభ ఎక్కడ జరిగినా ఆ ప్రాంతంలో షాపులు మూయించడం, విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వడం ఆనవాయితీగా మారిందని అన్నారు. ఎన్నికల సభ నేపథ్యంలో ప్రజలను తరలించేందుకు బస్సుల వినియోగానికి పరీక్షను వాయిదా వేయడం ఏమిటని ప్రశ్నించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఇంటర్మీడియట్ బోర్డును వైసిపి రాజకీయ కేంద్రంగా తయారు చేస్తోందని విమర్శించారు. ఇదే పద్ధతి కొనసాగితే కమిషనర్‌ను అనర్హుడుగా చూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. వెంటనే పరీక్షను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

జగన్‌వి కక్షసాధింపు చర్యలు

- టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజకీయ కక్ష సాధింపుల కోసం కొంతమంది పోలీసులను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యాలుగా సిఎం జగన్ వాడటంతో వారికి నేరాలు అలవాటయ్యాయని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాలకులు సిఐడిని కిడ్నాప్‌లు, బెదిరింపులకు వినియోగిస్తుండడంతో తాము ఏం చేసినా అడిగేవారు లేరని కొంతమంది పోలీసులు ముఠాలుగా ఏర్పడి స్మగ్లిం2 గ్, కిడ్నాపులకు పాల్పడుతున్నారన్నారు. కర్నూలు డిఐజి కార్యాలయంలో ఎస్‌ఐగా పనిచేస్తున్న సుజన్.. ఎపిసిఐడి బృందం పేరుతో ఐటి కంపెనీ యాజమానిని కిడ్నాప్ చేసి హైదరాబాద్ పోలీసులకు చిక్కిన ఘటన ఆందోళన కలిగిస్తోందన్నారు.

అధికారంలోకి రాగానే డిఎస్‌సి

టిడిపి-జనసేన ప్రభుత్వం రాగానే డిఎస్‌సి నోటిఫికేషన్ వేసి ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలన్నీ భర్తీ చేస్తామని నిరుద్యోగులకు లోకేష్ బహిరంగ లేఖ రాశారు. జగన్ మోసంతో నిండా మునిగిన నిరుద్యోగులు ఆందోళన పడొద్దని తెలిపారు. దిగిపోయే ముందు 6 వేల పోస్టుల భర్తీకి డిఎస్‌సి వేస్తున్నామంటూ మరోసారి సిఎం జగన్ చేస్తున్న మోసాన్ని గుర్తించాలని కోరారు. జార్ఖండ్ సిఎంను 8 ఎకరాల కబ్జాపై అరెస్టు చేశారని, రూ.43 వేలకోట్ల అవినీతిపై ఆధారాలున్న జగన్‌ను ఎందుకు అరెస్టు చేయలేదని ఇదిని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు.

శ్రీనును విడుదల చేయాలి

గవర్నరును కలిసిన శ్రీను తల్లి సావిత్రి, ప్రజా సంఘాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విశాఖ ఎయిర్‌పోర్టులో కత్తితో పొడిచిన కేసులో తన కొడుకు శ్రీను ఐదేళ్లుగా జైలులో మగ్గుతున్నాడని, విడుదల చేయించాలని గవర్నరు అబ్దుల్ నజీర్‌కు శ్రీను తల్లి సావిత్రి, సోదరుడు సుబ్బరాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నరును కలిసిన వారిలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, జనసేన నాయకులు పోతిన వెంకట మహేష్, అమరావతి బహుజన జెఎసి నాయకులు పోతుల బాలకోటయ్య, మాల మహానాడు నాయకులు గొల్ల అరుణ్‌కుమార్, సమతా సైనిక్ దళ్ నాయకులు పాలేటి మహేశ్వరరావు, పిల్లి సురేంద్రబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు ఫరూక్ శుబ్లీ ఉన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను తక్షణం కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద తలపెట్టిన రిలే దీక్షలు శుక్రవారానికి 1037వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సంఘం సీనియర్ నాయకులు వై రాజు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం వల్లే విశాఖ ఇంతలా అభివృద్ధి చెందిందన్నారు. సొంత గనులు కేటాయించి, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించాల్సిందిపోయి కేంద్రం ఈ ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేసేందుకు కుట్రలు పన్నడం దారుణమన్నారు. ఐక్య పోరాటాలతో స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. దీక్షల్లో సంఘం జిల్లా కార్యదర్శి ఎం సుబ్బారావు, జగదాంబ జోన్ కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కె సంతోష్‌కుమార్, ప్రజా సంఘాల నాయకులు కె చంద్రశేఖర్, సిహెచ్ రామారావు, ఎన్ ఎర్రిబాబు, వరలక్ష్మి పాల్గొన్నారు.

ముందస్తు బెయిల్ ఇవ్వండి

టిడిపి ఎమ్మెల్యే ఏలూరి పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

ప్రకాశం జిల్లా మార్టూరు పోలీసులు తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పర్చూరు టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హైకోర్టును ఆశ్రయించారు. గ్రానైట్ ఫ్యాక్టరీ తనిఖీ చేయకుండా విధులకు ఆటంకం కలిగించి దాడి చేశారంటూ గనులశాఖ నిఘా విభాగం (నెల్లూరు) అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీ నాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారని వివరించారు. రాజకీయ కారణాలతోనే తనపై కేసు పెట్టారన్నారు.

41ఎ నోటీసు ఇచ్చేలా పోలీసులకు ఆదేశాలివ్వాలని, ఇతర నిందితులను అరెస్టు చేశారని, తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. బోగస్ ఓట్ల వ్యవహారంపై న్యాయపోరాటం చేసిన కారణంగానే ఈ కేసులో ఇరికించారని చెప్పారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు ఈ నెల 5న విచారణ చేయనుంది.

6న చలో అసెంబ్లీ

- ఎపి పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని 12,918 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.8,269 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌తో ఈ నెల 6న చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇరు సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైవిబి రాజేంద్రప్రసాద్, బిరు ప్రతాప్‌రెడ్డి, వానపల్లి లక్ష్మి, ముత్యాలరావు, పగడాల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సచివాలయాలను, వలంటీర్లను గ్రామ పంచాయతీల సర్పంచుల ఆధీనంలోనే పనిచేయించాలని కోరారు. ఉపాధి హామీ నిధులను చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలకు ఇచ్చి సర్పంచులతో ఖర్చు చేయించాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరి ఉచిత విద్యుత్‌ను పంచాయతీలకు ఇవ్వాలని కోరారు. సర్పంచులకు, ఎంపిటిసిలకు రూ.15 వేలు వేతనం, ఎంపిపి, జెడ్‌పిటిసిలకు రూ.30 వేల గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు.

వ్యవసాయ అసిస్టెంట్ మృతి

- ఎరువుల డబ్బులు చెల్లించని వైసిపి నాయకులు

ప్రజాశక్తి-వేమూరు (బాపట్ల)

రైతు భరోసా కేంద్రాల్లో వైసిపి నాయకులు ఎరువులు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకపోవడంతో వ్యవసాయ అసిస్టెంట్ మృతి చెందారు. ఈ సంఘటన బాపట్ల జిల్లా వేమూరు మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. చావలి రైతు భరోసా కేంద్రంలో బెల్లంకొండ పూజిత (27) వ్యవసాయ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. స్థానిక వైసిపి నాయకులు రైతు భరోసా కేంద్రంలో ఎరువులు కొనుగోలు చేశారు. అయితే అందుకు సంబంధించిన డబ్బులు చెల్లించలేదు. ఎరువుల విక్రయ డబ్బులు చెల్లించాలని అధికారులు మరోవైపు ఒత్తిడి చేస్తున్నారు. వైసిపి నాయకులు డబ్బులు చెల్లించకపోవడం..అధికారుల ఒత్తిడి తాళలేక ఇంట్లోనే ఉరివేసుకుని పూజిత ఆత్మహత్య చేసుకున్నారు.

వర్ర రవీందర్ రెడ్డితో నాకు ప్రాణహాని

- పోలీసులకు వైఎస్ వివేకా కుమార్తె సునీత ఫిర్యాదు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తనకు ప్రాణహాని ఉందంటూ మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీత గచ్చిబౌలి సిసిఎస్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వర్ర రవీందర్ రెడ్డి అనే వ్యక్తి తనను, తమ బంధువులను ఫేస్‌బుక్, సోషల్ మీడియా వేదికగా దూషిస్తూ చంపుతానని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారని సైబరాబాద్ సైబర్ క్రైమ్ డిసిపి శిల్పవల్లి తెలిపారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని డిసిపి వెల్లడించారు.



సదస్సుకు హాజరైన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి నిర్వాసితులు

అలైన్‌మెంట్ రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. ప్రాజెక్టుకు అత్యంత కీలకమైన డయాఫ్రం వాల్ విషయంలోనూ శాస్త్రీయత లోపించిందన్నారు. సుజల స్రవంతి కాలువ లోతట్టు ప్రాంతం నుంచి కాకుండా ఎగువ ప్రాంతం నుంచి ఏర్పాటు చేయడం ద్వారా నాలుగు లిఫ్టుల ఏర్పాటు, ఆ మేరకు అవసరమయ్యే ఖర్చు తగ్గుతుందని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ సాగునీరు అందించే పేరుతో రైతులకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

రాజకీయాలకు అతీతంగా కలిసి వస్తా : ఎమ్మెల్సీ రఘురాజు

అధికార పార్టీ ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ అలైన్‌మెంట్ మార్పు చేయాలన్న డిమాండ్ న్యాయమైనదేనన్నారు. ఇందుకోసం రాజకీయాలకు అతీతంగా కలిసి వస్తానని హామీ ఇచ్చారు. సమస్యను త్వరలో జరగనున్న కౌన్సిల్ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి, ఈలోపు సాగునీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు, జిల్లాకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

రైతులతో కలిసి పోరాటం : మాజీ ఎమ్మెల్యేలు కెఎ నాయుడు, లలితకుమారి

గజపతినగరం మాజీ ఎమ్మెల్యే కెఎ నాయుడు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే కాలువ అలైన్‌మెంట్ మార్పు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ నెల 10న జిల్లాకు రానున్న టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్తానని తెలిపారు. ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ రైతుల సాదకబాధకాలను పట్టించుకోకుండా ప్రభుత్వం ఒంటెద్దు పోకడలో వెళ్తోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా రైతులతో కలిసి పోరాడతామన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని, భూములపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు రాంబాబు, విశాఖ జిల్లా సంఘం నాయకులు గండి నాయనబాబు తదితరులు పాల్గొన్నారు.

'అల్యూమినా' భూముల పరిశీలన

సదస్సు అనంతరం మూలబొడ్డవర ప్రాంతంలో అల్యూమినా బాక్సైట్ శుద్ధి కర్మాగారం నిర్మాణానికి 18 ఏళ్ల క్రితం ప్రభుత్వం సేకరించిన భూములను శ్రీనివాసరావుతోపాటు సిపిఎం నాయకులు పరిశీలించారు. నిర్వాసిత గ్రామాలు లక్ష్మీపురం, బొడ్డవరలో నిర్వాసితులతో మాట్లాడారు. ఘోరంగా మోసపోయామని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటానికి సిద్ధం కావాలని నాయకులు పిలుపునిచ్చారు.

పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్

ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వండి

వైసిపి ఎంపి భీశెట్టి సత్యవతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎపికి ప్రత్యేక హోదా కల్పించాలని, విభజన చట్టంలోని హామీలన్నీ నెరవేర్చాలని వైసిపి ఎంపి భీశెట్టి సత్యవతి డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో జరిగిన చర్చలో వైసిపి తరపున ఎంపి సత్యవతి మాట్లాడారు. నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు ఎపిలో జాతీయ ఆహార భద్రత రేషన్ కార్డుల కవరేజ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. తుపాన్లతో ఎపి తరచూ తీవ్రంగా నష్టపోతోందని, తుపానుల నుంచి ఎపిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం శాశ్వత నిధిని ఏర్పాటు చేయాలని కోరారు. విద్యా రంగంలో, సులభతర వాణిజ్యం, మత్స్య రంగంలో ఎపి ముందంజలో ఉందని పేర్కొన్నారు.

ఖుర్దా రోడ్-విజయనగరం మధ్య మూడో రైల్వే లైన్

- రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఒడిశాలోని ఖుర్దా రోడ్ నుంచి విజయనగరం మధ్య మూడో రైల్వేలైన్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రాజ్యసభలో శుక్రవారం వైసిపి ఎంపి వి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిచ్చారు. ఖుర్దా రోడ్ నుంచి విజయనగరం వరకు 363 కిలోమీటర్ల దూరం మూడవ రైల్వేలైన్ నిర్మాణంతోపాటు భద్రక్-విజయనగరం సెక్షన్‌లో నెర్గుడి-బరంగ్ మధ్య 22 కిలోమీటర్ల మేర మూడో రైల్వే లైన్‌ను రూ.4,962 కోట్ల వ్యయంతో నిర్మించే ప్రతిపాదనలకు గతేడాది ఆగస్టులోనే ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. అయితే ఈ నిర్మాణ ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తవుతుందో ఇప్పుడే చెప్పలేమని అన్నారు.

హస్తకళల అభివృద్ధికి గత ఐదేళ్లలో రూ.3,911 కోట్లు మంజూరు

జాతీయ హస్తకళల అభివృద్ధి కార్యక్రమం, సమగ్ర హస్తకళల క్లస్టర్ అభివృద్ధి పథకం కింద గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.3,911.25 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర టెక్స్ టైల్స్‌శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్ పేర్కొన్నారు. రాజ్యసభలో వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2018-19 నుండి 2023-24 వరకు నేషనల్ హాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎన్‌హెచ్‌డిపి), సిహెచ్‌డిసి పథకాల కింద విడుదల చేసిన మొత్తం నిధుల్లో రూ.2,439.8 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్‌హెచ్‌డిపి కింద ఐదేళ్లలో రూ.3,378.99 కోట్లు విడుదల చేయగా, రూ.1,907.54 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే కాంప్రహెన్సివ్ హ్యాండిక్రాఫ్ట్ క్లస్టర్ డెవలప్‌మెంట్ స్కీం కింద ఐదేళ్లలో రూ.532.26 కోట్లు నిధులు మంజూరు చేసి విడుదల చేయగా, మొత్తం నిధులు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మెగా క్లస్టర్ ప్రాజక్టును మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.

విదేశాల్లో చదువుతున్న 403 మంది భారతీయ విద్యార్థులు మరణించారు

గడిచిన ఐదేళ్లలో విదేశాల్లో చదువుతున్న 403 మంది భారతీయ విద్యార్థులు మరణించారని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. టిడిపి ఎంపి గల్లా జయదేవ్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. 'విదేశాల్లో చదువుతున్న 403 మంది భారతీయ విద్యార్థులు మరణించారు. సహజ కారణాలు, ప్రమాదాలు, వైద్య పరిస్థితులు ఉన్నాయి' అని తెలిపారు. ఇప్పటి వరకు వివిధ దేశాల్లో ఉన్న 2,396 మంది విద్యార్థులను స్వదేశానికి తిరిగి తీసుకొచ్చామని పేర్కొన్నారు.

విలీన సమస్యలు పరిష్కరించండి

- ఉద్యోగుల బకాయిలు చెల్లించండి
- ఎస్‌డబ్ల్యుఎఫ్ ధర్నాలో ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులకు విలీన సమస్యలు పరిష్కరించాలని ఎపిపిడిటి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. అలాగే చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలనూ తక్షణమే చెల్లించాలని కోరింది. విజయవాడలోని ధర్నా చౌక్‌లో ఆర్‌టిసి సమస్యలపై ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యాన ఆర్‌టిసి ఉద్యోగులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఆర్‌టిసి ఉద్యోగులకు 2017 పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు అన్ని బకాయిలు కలిపి ఒక్కో ఉద్యోగికి సగటున రూ.4 లక్షలకు పైగా బకాయి పడిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి సొమ్మును ప్రభుత్వ ఖజానాకు తరలిస్తోందని, తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి ఉద్యోగులకు గతంలో వున్న మెరుగైన ఉచిత వైద్య సౌకర్యాన్ని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, ప్రధాన కార్యదర్శి కె అయ్యపురెడ్డి మాట్లాడారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేశామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతూనే నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఈ ఐదేళ్ల కాలంలో కొత్త బస్సులను కొనుగోలు చేయకుండా హైర్ బస్సులను పెంచిందన్నారు. అలాగే రిటైర్డు ఉద్యోగుల స్థానంలో కొత్తగా రిక్రూట్‌మెంట్లు చేపట్టకుండా సర్వీసులో వున్న వారిపై పనిభారాన్ని పెంచిందని విమర్శించారు. ఖాళీగా వున్న డ్రైవర్, కండక్టర్, మెకానిక్, క్లర్క్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల పాలిట శాపంలా మారిన భారత న్యాయ సంహిత చట్టంలోని 106 (1), 106 (2) సెక్షన్‌లను రద్దు చేయాలని, ఉద్యోగ భద్రతకు తోడ్పడే 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ఆర్‌టిసి పరిరక్షణను తమ మేనిఫెస్టోలో పెట్టాలని కోరారు.

ఈ ధర్నాకు ఎపిపిటిడి ఎన్‌ఎంయుఎ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసరాజు, ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎస్‌ఎస్ నారాయణ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆర్‌టిసిలో ఉద్యోగులు, కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, నాయకులు శ్రీనివాస్, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కోశాధికారి జె దివాకర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న చేపట్టనున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు కట్టా సుబ్రమణ్యం, రాజశేఖర్, హరిప్రసాద్, సీతామాలక్ష్మి, దొర, భాస్కర్, రాములు, శివకుమార్ తదితరులు మాట్లాడారు. అనంతరం 20 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు అందజేశారు.

విజయ్ కొత్త పార్టీ

'తమిళ వెట్రి కజగం'

(మొదటిపేజీ తరువాయి)

ఆధారంగా సమాజాన్ని చీల్చేందుకు ప్రయత్నిస్తున్న విభజన రాజకీయ సంస్కృతి ఇంకొకవైపు దాడి చేస్తున్న తరుణంలో తమిళనాడు ప్రజలు మౌలికమైన రాజకీయ మార్పును కోరుకుంటున్నారు, పారదర్శకమైన, కులరహిత, అవినీతి రహిత, దార్శనికత, సమర్థవంతమైన పరిపాలన" అందించడమే మా పార్టీ ధ్యేయం" అని అన్నారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయదని, 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతామని ప్రకటించారు. పార్టీ జెండా, ఎజెండాను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. గత గురువారం చెన్నైలో జరిగిన అభిమాన సంఘం విజయ్ మక్కల్ ఇయకం సాధారణ సమావేశం కొత్తగా పార్టీని నమోదు చేయాలని, అధ్యక్షుడిగా విజయ్ పార్టీ నియమావళిని సిద్ధం చేయాలని నిర్ణయించింది. 2018లో తూత్తుకుడి పోలీసు కాల్పుల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులను విజయ్ పరామర్శించారు.

నేడు ఏలూరులో 'సిద్ధం'

- మూడు జిల్లాల నుంచి రానున్న వైసిపి నేతలు, కార్యకర్తలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో భాగంగా శనివారం ఏలూరు శివారులో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న సహారా గ్రౌండ్స్‌లో జరగనున్న 'సిద్ధం' సభకు సిఎం జగన్ హాజరుకానున్నారు. ఈ సభకు ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొననున్నారు. తాడేపల్లి నుంచి మధ్యాహ్నం 3.25కు హెలికాప్టర్‌లో సిఎం బయలుదేరి దెందులూరు సమీపంలో హైవే పక్కన ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 3.30 నుంచి 4.45 గంటల వరకూ బహిరంగసభలో పాల్గొంటారు. 4.55 గంటలకు తిరుగుప్రయాణం అవుతారు.

తిరుమలలో మంత్రి రోజాకు నిరసన సెగ

తిరుమల: మంత్రి రోజాకు తిరుమల కొండపై నిరసన సెగ తగిలింది. శుక్రవారం ఆమె తిరుమల వేంకటేశ్వరస్వామిని సందర్శించారు. అనంతర ఆలయం నుంచి బయటకు వస్తుండగా అమరావతి ప్రాంతం నుంచి వచ్చిన శ్రీవారి సేవకులు ఆమెను చుట్టుముట్టారు. ఆమెతో సెల్ఫీలు దిగుతూనే జై అమరావతి, ఎపికి ఒకటే రాజధాని, వందేమాతరం అని నినాదాలు చేశారు. జై అమరావతి అని మీరూ చెప్పండి అని రోజాను అడిగారు. అయితే రోజా చిరునవ్వులు చిందిస్తూనే 'శ్రీవారి సేవకు వచ్చి ఇదేంది?' అంటూ అక్కడి నుంచి ముందుకు సాగారు. సేవకులను వెంటనే తిరుమల నుండి పంపేయాలని ఇఒ ఆదేశించారు.

భార్యకు శిరోముండనం

- తూర్పుగోదావరిలో ఘటన
- కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం(తూర్పుగోదావరి)

భార్యకు శిరోముండనం చేయించిన ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పెదకొండేపూడిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. పెదకొండేపూడికి చెందిన కర్రి అభిరామ్ ఆరేళ్ల క్రితం సినిమాల్లో అవకాశాల కోసం హైదరాబాద్ వెళ్లాడు. ఆ సమయంలో సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించే వివాహిత షేక్ ఆశతో పరిచయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆశ తన మొదటి భర్తకు విడాకులు ఇచ్చి అభిరామ్‌ను వివాహం చేసుకుంది. కొద్ది కాలం తర్వాత వీరి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. 2020లో అభిరామ్‌పై ఆశ కేసు పెట్టారు. అప్పటి నుంచి అభిరామ్ పెదకొండేపూడికి వచ్చేశాడు. కోర్టు కేసుకు సంబంధించి కొన్ని పత్రాల కోసం ఆశ తన కుమారునితో రెండు నెలల క్రితం అత్తగారి ఊరైన పెదకొండేపూడి వచ్చారు. కాపురం సరిచేస్తానని, అభిరామ్‌పై కేసును ఉపసంహరించుకోవాలని గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, గ్రామ పెద్ద కోరాడు. రెండు నెలలైనా ఈ గొడవ ఒక కొలిక్కిరాకపోవడంతో మూడు రోజుల క్రితం పెదకొండేపూడిలో భర్త ఇంటికి కుమారునితో సహా ఆశ వెళ్లారు. భార్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆమెను తీవ్రంగా కొట్టి శిరోముండనం చేయించి ఇంటి నుంచి బయటకు గెంటేశాడు. బాధితురాలు ఆశ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేశారు.

అంచనాలకు ఆమడ దూరంలో కేంద్ర బడ్జెట్

- అపోలో గ్రూప్ హాస్పిటల్స్ అధ్యక్షుడు వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ అంచనాలను అందుకోలేకపోయిందని అపోలో గ్రూప్ హాస్పిటల్స్ అధ్యక్షుడు డాక్టర్ కె హరి ప్రసాద్ తెలిపారు. ఏది ఏమైనప్పటికీ, దేశం స్థిరమైన వృద్ధికి సిద్ధంగా ఉందని స్పష్టమైందన్నారు. ఆరోగ్య రంగంలో బాలికలకు గర్భాశయ టీకాలు వేయడం స్వాగతించదగిన విషయమన్నారు. గర్భాశయ క్యాన్సర్ అనేది మహిళల్లో ముఖ్యంగా దిగువ మధ్య తరగతి కుటుంబాలలో అత్యంత సాధారణ రకం క్యాన్సర్‌గా మారిందన్నారు. వ్యాక్సిన్ దీనిని నివారిస్తుందన్నారు. ఇది ఆరోగ్య సంరక్షణ రంగంలోనే కాకుండా సామాజిక, ఆర్థిక రంగంపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. కాగా.. బడ్జెట్ ఎందుకు అంచనాలను అందుకోలేకపోయిందో ఆయన స్పష్టం చేయలేదు.

ఇఎల్‌జిఐ నుంచి కొత్త పోర్టబుల్ స్క్రూ కంప్రెసర్

న్యూఢిల్లీ : ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఇఎల్‌జిఐ ఎక్విప్‌మెంట్స్ కొత్తగా పిజి550-215 అనే సరికొత్త ట్రాలీ మౌంటెడ్ పోర్టబుల్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. రాజస్థాన్‌లోని జైపూర్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్ (జెఇసిపి)లో జరుగుతున్న ఇండియా స్టోన్ మార్ట్ 2024 12వ ఎడిషన్‌లో దీన్ని పరిచయం చేసినట్లు పేర్కొంది. కొత్తగా ప్రవేశపెట్టిన పిజి550-215 నిర్మాణ, మైనింగ్ రంగాల్లో వినియోగదారులకు మెరుగైన పనితీరు, విశ్వసనీయత, లాభదాయకతకు మద్దతును అందించనుందని తెలిపింది.

విశాఖ రైల్వే జోన్‌పై

కేంద్రం మళ్లీ కపట నాటకం

- రెండు స్థలాలు సిద్ధంగా ఉన్నా భూ వివాద నెపం
- పెదవి విప్పని ఎంపిలు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కపట నాటకాలతో పబ్బం గడుపుకుంటోంది. లేని భూ వివాదాన్ని పదేపదే తెరపైకి తెస్తూ ఎడతెగని జాప్యం చేస్తోంది. లోక్‌సభలో గురువారం 2024-25 మధ్యంతర బడ్జెట్ సందర్భంగా రైల్వే శాఖ మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ 'దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు రాష్ట్ర ప్రభుత్వమే స్థలం చూపకుండా మోకాలడ్డుతోంది. వివాదం లేని భూమి ఇస్తే జోన్ పనులు ప్రారంభిస్తాం' అంటూ చెప్పడం చర్చనీయాంశంగామారింది. రైల్వే అధికారులు కూడా మంత్రి ప్రకటన పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఒకటి, రెండు స్థలాలు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో ఒకదానికి డిపిఆర్‌లో కూడా ఆమోదం లభించింది. దీంతో పాటు మడసర్లోవలో కూడా మరో స్థలం ఉంది. వీటిని మంత్రి విస్మరించారు. మరోవైపు పనులు కూడా ప్రారంభిస్తామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదు. నామమాత్రపు సిబ్బందినీ కేటాయించలేదు. సాధారణంగా ఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నా తాత్కాలిక ప్రాతిపదికన కొన్ని ఏర్పాట్లు , కొంత పనులు చేసుకునే విషయం తెలిసిందే! ఈ దిశలో ఒక్క అడుగుకూడా వేయని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా అసత్యాలు చెబుతున్నా రాష్ట్రానికి చెందిన ఒక్క ఎంపి కూడా పెదవి విప్పకపోవడం గమనార్హం. రైల్వే వైర్‌లెస్ కాలనీలో ప్రత్యామ్నాయ స్థలం 30 ఎకరాలకుపైనే ఉందని, దీనికి డిపిఆర్‌లో కూడా ఆమోదం లభించిందని రైల్వే అధికారులు చెబుతున్నారు . అదే సమయంలో విశాఖకు ప్రధాని నరేంద్ర మోడీ వచ్చినప్పుడు రైల్వే జోన్ పనుల ప్రారంభానికి చిహ్నంగా శిలాఫలకం సిద్ధం చేసి, ఆ క్రెడిట్ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్న బిజెపి నేతల అభ్యంతరాల నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని రద్దు చేసిన విషయాన్ని కొందరు గుర్తుచేస్తున్నారు. అప్పట్లో బిజెపి నేతలు కూడబలుక్కుని జోన్ పనులు నిలిపివేశారు.

ముడసర్లోవ రైల్వే స్థలంపై వివాదం ఎంత ?

విశాఖలో బిఆర్‌టిఎస్ కోసం రైల్వే నుంచి గతంలో 26 ఎకరాలను జివిఎంసి తీసుకుంది. అందుకు బదులుగా రైల్వేకు ముడసర్లోవ వద్ద సర్వే నెంబరు 57 నుంచి 59 పి, 61పి, 62 పి, 63, 64, 65లో 52 ఎకరాలు కేటాయించింది. 2018లో ఆ స్థలం వద్ద కంచె వేసేందుకు రైల్వే అధికారులు వెళ్లగా ఆ భూముల్లో ఉన్న రైతులు అభ్యంతరపెట్టారు. ఆ సమయంలో సర్వే కూడా రైల్వే చేయగా 27 ఎకరాలు క్లియర్‌గా ఉందని తేలింది. మిగిలిన స్థలం ఆక్రమణలో ఉన్నట్లు గుర్తించారు. దీనికోసం రైల్వే అధికారులు, జివిఎంసి కలిసి జాయింట్ సర్వే చేసేందుకు 2022 నవంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నుంచి రైల్వే డిఆర్‌ఎం కార్యాలయానికి లేఖ రాశారు. రైల్వేకు అవసరమైన భూమిని తీసుకునేందుకు సర్వేలో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దఫదఫాలుగా పిలిచినా రైల్వే అధికారులు హాజరు కాలేదు. మరలా జివిఎంసి కమిషనర్ నుంచి 2023 డిసెంబరు 23న కూడా రిమైండర్ పంపారు. కానీ, రైల్వే స్పందించలేదు. నిజానికి వైర్‌లెస్ కాలనీలో ఐదు ఎకరాల్లో జోన్ కార్యాలయ భవనాల నిర్మాణానికి సరిపోతుంది. అయినా, ఇటువైపు రైల్వే శాఖ చూడడం లేదు. జాయింట్ సర్వేకు రాకుండా కాలయాపన చేస్తోంది. ఇప్పుడు భూ వివాదం అంటూ నెపం వేయడానికి కేంద్ర మంత్రి ప్రయత్నిస్తున్నారు.

ప్రభుత్వాల దొంగాట

కేంద్రం పితలాటకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకునే పరిస్థితి కనిపించడం లేదు. రెండూ కలిసే దొంగాట ఆడుతున్నాయంటూ విశాఖ వాసులు పేర్కొంటున్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇస్తున్నట్లు ప్రకటించి ఉన్న వాల్తేరు రైల్వే డివిజన్‌ను ఎత్తేసింది. 200 కిలోమీటర్లలోపు విజయవాడ డివిజన్ ఉండగా, వాల్తేరు రైల్వే ఎందుకు? అంటూ బిజెపి పెద్దలు వాదించి విజయవాడ డివిజన్లో వాల్తేరు డివిజన్లోని సగభాగాన్ని కలిపించేశారు. మరి విజయవాడకు 40 కిలోమీటర్ల దూరాన్నే గుంటూరు డివిజన్ లేదా? రాష్ట్ర ప్రభుత్వం ఈ వాదన కేంద్రం వద్ద చేయడంలేదెందుకు?

విశాఖ ముడసర్లోవలో రైల్వేకు కేటాయించిన స్థలం

జోనల్ హెడ్‌క్వార్టర్స్ వచ్చినంత మాత్రాన డివిజన్ ప్రధాన కార్యాలయాన్ని మూసెయ్యాలా?కొల్‌కతాలో రెండు జోనల్ హెడ్‌క్వార్టర్లు లేవా? ఒక జోన్, ఒక డివిజన్ ప్రధాన కార్యాలయం ఒకేచోట ఉంటే తప్పేమిటి? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

రైల్వే జోన్ స్థలంపై ఎలాంటి వివాదమూ లేదు : విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

విశాఖపట్నం రైల్వే జోన్ స్థలానికి సంబంధించి ముడసర్లోవలో ఎలాంటి వివాదమూ లేదని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. రైల్వే మంత్రి గురువారం చెప్పిన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం తన ఛాంబర్‌లో మీడియాతో కలెక్టర్ మాట్లాడారు. 'ముడసర్లోవ సర్వే నెంబర్ 26లో సుమారు 52 ఎకరాలను గతంలో రైల్వేతో జివిఎంసి చేసుకున్న ఒప్పందం ప్రకారం సిద్ధం చేశాం. రైల్వే వారిని రావాలని, భూమి తీసుకోవాలని పలుమార్లు కోరినా స్పందన లేదు. వారెప్పుడు వచ్చినా స్థలం ఇస్తాం. ఈ విషయంపై 2023 డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ సమావేశం నిర్వహించి డైరెక్షన్ ఇచ్చారు. ల్యాండ్ హ్యాండ్ ఓవర్ చేయాలని జివిఎంసి కమిషనర్‌కి స్వయంగా నేను చెప్పాను. ఆయన కూడా ఈ ఏడాది జనవరి 2న రైల్వేకు లేఖ రాశారు. ట్రెంచింగ్ కూడా ఆ భూమిలో క్లియర్ చేశాం. భూ వివాదం లేదు' అని వివరించారు.

అనుమానాస్పదంగా అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య

- అనంతపురంలో తీవ్ర విషాదం

ప్రజాశక్తి - కళ్యాణదుర్గం

అనంతపురం జిల్లా శెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో శుక్రవారం ఉదయం తీవ్ర విషాధ ఘటన చోటు చేసుకుంది. డిగ్రీ చదువుతున్న ఇద్దరు అక్కా చెల్లెళ్లు అనుమానాస్పద స్థితిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చాకలి సరస్వతి, నారాయణస్వామి దంపతులకు కుమారుడు మనోజ్, కుమార్తెలు రూప (20.) జ్యోతి (18) ఉన్నారు. గతంలో నారాయణస్వామి బెలుగుప్ప మండలం నరసాపురం గ్రామంలో నివసించేవారు. 20 ఏళ్ల క్రితం మొదటి భార్య మృతి చెందడంతో సరస్వతిని రెండో వివాహం చేసుకుని యాటకల్లు గ్రామంలో స్థిరపడ్డారు. కుమారుడు మనోజ్ మొదటి భార్య సంతానం కాగా, రూప, జ్యోతి రెండవ భార్య కుమార్తెలు. వీరిద్దరూ అనంతపురంలోని ప్రయివేటు హాస్టల్‌లో ఉంటూ శ్రీసాయి డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. గ్రామంలో జరిగే జాతర నిమిత్తం అక్కాచెల్లెళ్లు ఇద్దరూ 15 రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చారు. నారాయణస్వామి బంధువు గురువారం మృతి చెందడంతో భార్యతో కలిసి కళ్యాణదుర్గం మండలం కుర్లపల్లి గ్రామానికి వెళ్లారు. గురువారం రాత్రి అక్కడే ఉండి శుక్రవారం ఉదయం తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. ఇంటికి వస్తున్న విషయాన్ని కుమార్తెలకు చెప్పేందుకు నారాయణస్వామి ఫోన్ చేశారు. వారు ఎంతసేపటికీ ఫోన్ తీయకపోవడంతో పక్కింటి వారికి ఫోన్ చేసి తమ కూతుళ్లకు ఫోన్ ఇవ్వాలని చెప్పారు. ఇంటి వద్దకు వెళ్లి పక్కంటి వారు చూడగా తలుపులు వేసి ఉండడాన్ని గమనించారు. అనుమానం వచ్చి తలుపులు తెరిచి చూశారు. అక్కచెల్లెళ్లు ఇద్దరూ వేర్వేరు గదుల్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. జ్యోతికి మూర్ఛవ్యాధి ఉన్నట్లు మృతిరాలి తల్లి చెబుతున్నారు. అనారోగ్య సమస్య వల్లనే వీరు ఆత్మహత్య చేసుకున్నారా? లేక మరే ఇతర కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రూప (ఫైల్)

జ్యోతి (ఫైల్)

అసెంబ్లీ నిర్వహణకు రేపు ఉన్నతాధికారులతో సమీక్ష

- సభలో సమన్వయానికి నోడల్ అధికారులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఈ నెల ఐదో తేదీ నుంచి ప్రారంభం కానున్న శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో ఉన్నత స్థాయి అధికారులతో కసరత్తు సమావేశం ఆదివారం జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో శాసనసభ స్పీకరు ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు. సమావేశాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడం, చర్చల సమయంలో మంత్రులకు కావాల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. అలాగే సమావేశాల సమయంలో శాఖల తరపున సమన్వయం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం విభాగాధిపతులతో ఆరు గ్రూపులను ఏర్పాటు చేసింది. ఒక్కో గ్రూపులో కొన్ని శాఖలతో సెక్షన్ ఆఫీసర్లను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సభా సమావేశాలు జరిగినంత కాలం వారంతా సమన్వయ విధుల్లో కీలకంగా వ్యవహరించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

రూ.5 వేలకే విశాఖ నుంచి కౌలాలంపూర్

- ఎయిర్ ఆసియా సేవలు

హైదరాబాద్ : విశాఖపట్నం నుంచి కౌలాలంపూర్ మధ్య డైరెక్ట్ విమాన సేవలను తిరిగి అందుబాటులోకి తెస్తున్నట్లు ఎయిర్ ఆసియా వెల్లడించింది. 2024 ఏప్రిల్ 26 నుంచి విశాఖపట్నం నుండి మలేషియా రాజధాని కౌలాలంపూర్‌కు వారానికి మూడు సార్లు విమానాలను నడపనున్నట్లు తెలిపింది. భిన్న సంస్కృతులు కలిగిన మలేషియా ఆహార ప్రియులకు స్వర్గధామమని పేర్కొంది. హిందూ శిల్పాలు, పుణ్యక్షేత్రాలతో అలంకరించబడిన గుహలు, విస్మయాన్ని కలిగించే సున్నపురాయి కొండ, ఐకానిక్ 'బటు గుహల'ను సందర్శించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతారని పేర్కొంది. విశాఖపట్నం నుండి కౌలాలంపూర్‌కి విమాన బుకింగ్ 14 ఫిబ్రవరి 2024 వరకు కేవలం రూ4,999కే ప్రారంభ ధరతో బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఇది 26 ఏప్రిల్ 2024 నుంచి 19 మార్చి 2025 మధ్య ప్రయాణం కోసం మాత్రమే వర్తిసుందని ఎయిర్ ఆసియా ఏవియేషన్ గ్రూప్ సిఇఒ బో లింగం పేర్కొన్నారు. "మాకు అతిపెద్ద అంతర్జాతీయ మార్కెట్‌లలో ఒకటి భారతదేశం. మేము అందరి ప్రయాణాన్ని సరసమైనదిగా, అందరికీ అందుబాటులో ఉండేలా చేయడం వల్ల వినియోగదారుల నుంచి రోజురోజుకి మద్దతు పెరుగుతుంది.

మా ఉనికిని మరింత విస్తరించడానికి, మా రెండు దేశాల మధ్య వెలుపల మరింత సరసమైన కనెక్టివిటీని అనుమతించాలని నిర్దేశించుకున్నాం." అని బో లింగం పేర్కొన్నారు. విశాఖపట్నం నుంచి థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌కు ఏప్రిల్ 9 నుంచి వారానికి మూడు సార్లు విమాన సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఎయిర్ ఆసియా పేర్కొంది.

ఎయిరిండియా 'నమస్తే వరల్డ్' ఆఫర్

టాటా గ్రూపునకు చెందిన ఎయిరిండియా శుక్రవారం 'నమస్తే వరల్డ్ సేల్' ఆఫర్‌ను ప్రకటించింది. దేశీయ రూట్లలో రూ.1799, అంతర్జాతీయ రూట్లలో రూ.3,899 టికెట్ ప్రారంభ ధరతో ప్రయాణించడానికి వీలుందని ఆ సంస్థ తెలిపింది. తక్కువ ధరకే విలాసవంతమైన ప్రయాణ అవకాశం కల్పిస్తున్నట్లు ఎయిరిండియా పేర్కొంది. ఈ ఆఫర్ సోమవారం (ఫిబ్రవరి 5) వరకూ అందుబాటులో ఉంటుందని తెలిపింది. ప్రయాణాన్ని శుక్రవారం నుంచి సెప్టెంబర్ 30 వరకు ఎంచుకోవడానికి వీలు కల్పించినట్లు పేర్కొంది. ఫస్ట్ కం, ఫస్ట్ సర్వ్‌డ్ బేసిస్ ప్రకారం పరిమిత ఆఫర్ అందుబాటులో ఉన్నట్లు ఎయిరిండియా పేర్కొంది. అమెరికా, కెనడా, బ్రిటన్, యూరోపియన్ యూనియన్, గల్ఫ్, మిడిల్ ఈస్ట్, ఆసియా పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లే విమాన ప్రయాణికులకు ఈ ఆఫర్ వర్తిస్తుంది. భారత్ నుంచి సింగపూర్‌కు రూ.6,772కే ప్రయాణించడానికి వీలుంది. రిటర్న్ జర్నీతో కలిపి రూ.13,552గా నిర్ణయించింది. భారత్-అమెరికా వన్ వే రూ.31,956, రిటర్న్‌తో కలిపి రూ.54,376గా ప్రకటించింది. యూరప్ దేశాలకు రూ.22,283గా, గల్ఫ్ అండ్ మధ్య ప్రాచ్యం దేశాలకు రూ.7,714, మెల్ బోర్న్‌కు రూ.29,441, ఖాట్మండుకు రూ.3,899తో ప్రయాణించవచ్చని పేర్కొంది.

మార్గదర్శి చిట్ ఫండ్ అభ్యర్థన తిరస్కరణ

- హైకోర్టుకు వెళ్లాలని 'సుప్రీం' సూచన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మార్గదర్శి చిట్ ఫండ్ కేసులు తెలంగాణకు బదిలీ చేయాలన్న అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. మార్గదర్శి వేసిన పిటిషన్ డిస్మిస్ చేసింది. ఎపిలో తమ సంస్థపై దాఖలైన కేసుల్ని తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని మార్గదర్శి చిట్ ఫండ్ వేసిన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. తొలుత మార్గదర్శి తరపున సీనియర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ... కంపెనీపై దాఖలైన అన్ని కేసుల్ని తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని బెంచ్‌కు నివేదించారు. అయితే విజ్ఞప్తులపై ఎపి ప్రభుత్వ తరపున న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎపిలో మార్గదర్శి కంపెనీ నేరాలకు పాల్పడిందని వాదనలు వినిపించారు. చిట్ ఫండ్స్ యాక్ట్ ప్రకారం... ఆ పరిధిలోనే న్యాయ విచారణ జరగాలన్నారు. ఎపి హైకోర్టు న్యాయపరిధి అంశంపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు గతంలో చెప్పిందన్నారు. ఈ కేసుల్ని తెలంగాణకు బదిలీ చేయడానికి సరైన కారణం లేదన్నారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం.. ఎపిలో నమోదైన కేసులను బదిలీ చేయడానికి తగిన కారణాలేవీ కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. కేసు విచారణపై స్టే కావాలనుకుంటే ఎపి హైకోర్టునే ఆశ్రయించాలని స్పష్టం చేసింది. కంపెనీపై దాఖలైన కేసును కొట్టేస్తే పిటిషన్లు అన్నీ నిరార్థకమే కదా? అని అభిప్రాయపడింది. ఎపి హైకోర్టులోనే తగిన పిటిషన్ వేసుకోవాలని పిటిషనరుకు ద్విసభ్య ధర్మాసనం సూచించింది.

బైజూస్ సిఇఒకు ఎసరు..!

- రవీంద్రన్‌ను మార్చాలని ఇన్వెస్టర్ల డిమాండ్

న్యూఢిల్లీ : ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ సహ వ్యవస్థాపకుడు, సిఇఒ అయినా బైజూ రవీంద్రన్‌పై ఇన్వెస్టర్లు తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. రవీంద్రన్‌ను సంస్థ సారథి నుంచి తొలగించాలని పట్టు బడుతున్నారని సమాచారం. ఇందుకోసం ఇన్వెస్టర్లు అందరూ ఏకమై తక్షణ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి గురువారం నోటీసును ఇచ్చారు. ఇప్పటికే తీవ్ర ఆర్థిక సమస్యల్లో ఉన్న ఆ సంస్థ, రవీంద్రన్‌కు తాజా పరిణామం మరిన్ని చిక్కుముడులకు కారణం కానుంది. బైజూస్‌కు నోటీసులు ఇచ్చిన వాటిలో జనరల్ అట్లాంటిక్, ప్రోసస్ వెంచర్స్, పీక్ ఎక్స్‌వి, చాన్ జుకర్ బర్గ్ ఇన్షియేటివ్ తదితర ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు ఉన్నాయి. నోటీసు జారీ చేసిన సంస్థలకు బైజూస్‌లో 30 శాతం వాటాలు ఉన్నాయి. కంపెనీ బోర్డును పునర్వ్యవస్థీకరించాలని, సంస్థ సిఇఒగా ఉన్న రవీంద్రన్‌ను తొలగించాలని భావిస్తున్నాయని సమాచారం. కాగా.. కంపెనీ సిఇఒగా రవీంద్రన్‌కు వ్యతిరేకంగా ఇన్వెస్టర్ సంస్థలు ఒక్కటి కావడం ఇదే తొలిసారి. దీనికి రవీంద్రన్‌కు, బోర్డు సభ్యులకు మధ్య విభేదాలు నెలకొనడమే కారణమని తెలుస్తోంది. గతేడాది జూన్ నెలలో ప్రోసస్, పీక్ ఎక్స్ వి పార్ట్‌నర్స్, చాన్ జుకర్‌బర్గ్ ఇన్షియేటివ్ కంపెనీల ప్రతినిధులు బైజూస్ బోర్డు నుంచి వైదొలిగారు. ఆ తర్వాత కాలంలో రవీంద్రన్, ఆయన భార్య దివ్య గోకుల్ నాథ్, సోదరుడు రిజు రవీంద్రన్ మినహా మిగతా బోర్డు సభ్యులంతా తప్పుకున్నారు. పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో చిక్కుకున్న బైజూస్ భవితవ్యంపై పెట్టుబడి సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సంస్థలో కార్పొరేట్ గవర్నెన్స్ లోపాలు, నిధుల దుర్వినియోగం వంటి అంశాలపై ఇన్వెస్టర్లు ఆగ్రహంగా ఉన్నారు.

నర్సీపట్నం టు బాచుపల్లి గంజాయి తరలిస్తున్న ఎపి పోలీసులు అరెస్ట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లోని నర్సీపట్నం నుంచి హైదరాబాద్‌లోని బాచుపల్లికి గంజాయి సరఫరా చేస్తున్న ఎపికి చెందిన ఇద్దరు పోలీసులను బాలానగర్ ఎస్‌ఒటి పోలీసులు గురువారం అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. నిందితులను ఎపి ఎస్‌పికి చెందిన కానిస్టేబుళ్లు సాగర్ పట్నాయక్, శ్రీనివాస్‌గా గుర్తించారు. కాకినాడ మూడో బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న వీరు.. సెలవు పెట్టి మరీ నర్సీపట్నం నుంచి బాచుపల్లికి గంజాయి తరలించినట్లు వెల్లడైంది. నిందితుల వాహనం నుంచి 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

'చెవిరెడ్డి' ఫ్లెక్సీలు చించివేత

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపి ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అధిష్టానం నియమించడంతో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్ర అసహనంతో హైదరాబాద్ వెళ్లిపోయిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి రెండు రోజుల్లో ఒంగోలు వైసిసి నేతలతో సమావేశమవుతారన్న సమాచారంతో పార్టీ జిల్లా కార్యాలయం వద్ద, మంత్రి మేరుగు నాగార్జున కార్యాలయం వద్ద ఫ్లెక్సీలు వేశారు. గురువారం రాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చెవిరెడ్డి ఫొటోతో ఉన్న ఫ్లెక్సీలను చించేశారు. ఈ విషయం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైంది. వైసిపిలో అంతర్గత విభేదాలే ఫ్లెక్సీలు చించేయడానికి కారణమనే ప్రచారం జరుగుతోంది.

ఎమ్మెల్యే వంశీకి అరెస్టు వారెంట్

ప్రజాశక్తి - గన్నవరం (కృష్ణా జిల్లా)

గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టు శుక్రవారం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో 2019 ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్ద జరిగిన ఘర్షణ వ్యవహారంలో ఎమ్మెల్యే వంశీతో సహా మరో 29మందిపై పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు. కేసు విచారణకు వంశీ హాజరు కాకపోవడంతో కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా, వాయిదాలకు రాకపోవడంపై ఎమ్మెల్యే వంశీ తన న్యాయవాది ద్వారా కోర్టుకు వివరణ ఇవ్వనున్నట్లు ఆయన అనుయాయులు చెబుతున్నారు.

విజిలెన్స్ కమిషనరుగా వీణా ఈష్ కొనసాగింపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్‌గా ఉన్న మాజీ ఐఎఎస్ అధికారి వీణా ఈష్ పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2020లోనే ఈ పదివిలో నియమితులైన ఆమె పదవీకాలం ముగిసిపోయింది. దీంతో మరో ఆరు నెలలపాటు ఆమెను కొనసాగిస్తూ సాధారణ పరిపాలనశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

9న విశాఖలో జాతీయ నైపుణ్య సదస్సు

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోనూ, దేశంలోనూ పారిశ్రామిక, ఇతర అవసరాల కోసం అవసరమైన నైపుణ్యం కలిగిన యువతను ప్రోత్సహించడం, వారికి ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంలో భాగంగా ఈనెల9న విశాఖలో జాతీయస్థాయిలో నైపుణ్య సదస్సు (స్కిల్ కాంక్లేవ్) నిర్వహిస్తున్నామని నైపుణ్యాభివృద్ధిశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. దీనికోసం రూపొందించిన పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో ఏపిఎస్-ఎస్‌డిసి ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్, ఏపిఎస్ఎస్‌డిసి ఎమ్‌డి వినోద్‌కుమార్ కూడా పోస్టర్‌ను ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మంత్రి రాజేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా హైటెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్, ఇండస్ట్రీ 4.0, వర్చువల్ రియాలిటీ వంటి కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీనికి అనుగుణంగా అంతర్జాతీయ పరిశ్రమలను అనుసంధానం చేయడం కోసం నేషనల్ స్కిల్ కాంక్లేవ్‌ని విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపిఎస్ఎస్‌డిసి ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఈ కాంక్లేవ్‌లో నిపుణులు, స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూషన్లతోపాటు ఇప్పటికే శిక్షణ తీసుకుని మెరుగైన ఉపాధి పొందిన అనేకమంది పాల్గొంటారని తెలిపారు. దీనిద్వారా రాబోయేకాలంలో రాష్ట్రానికి ఏమేమీ అవసరం అనేది చర్చించి ఒక సమగ్ర నివేదిక తయారు చేస్తారని తెలిపారు.

VIZIANAGARAM MUNICIPAL CORPORATION

e-Proc.Short NIT No.456/21/E/TO/2023-24, Dt.31-01-2024 (2nd call)

Improvements to Vizianagaram - Palakonda Road from Km.2/172 to 2/510 in Vizianagaram town limits, Est.Rs.93.50 Lakhs.,

Contact Nos.9849906481, 9849908296. Further details can be seen at **www.apeprocurement.gov.in.**

COMMISSIONER

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ- ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 1398/2023/ఇ1 తేది : 02-02-2024

నిట్. నెం. 52/జి.టి.ఓ./2023-24

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - 15వ ఆర్థిక సంఘ నిధుల క్రింద మొత్తము 03 పనులకు ఈ దిగువ ఉదహరించిన తేదీల యందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 03 నెం.లు అంచనా వ్యయము : రూ.61.91 లక్షలు

పని నెం : 01 నుండి 03 లకు :

1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది : ది.03-02-2024 ఉదయం గం.11-00 ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : 06-02-2024 ఉదయం గం.11-00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరచు తేది : ది.06-02-2024 మధ్యాహ్నం గం. 02-00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు.

మొబైల్ నెం. 98499 07303

ఇట్లు
సం/- నిర్మల్‌కుమార్ వి, కమీషనరు,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

సంపాదకీయం

అసమానతల వికాసం!

దేశానికి స్వాతంత్య్రం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యమంటూ గురువారంనాడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2024-25 మధ్యంతర బడ్జెట్ సంపన్నులకు వికాసాన్ని సామాన్యులకు విఘాతాన్ని కలిగించేదిగా ఉంది. గత బడ్జెట్ అంచనాతో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవిన్యూ రాబడి 13.3 శాతం పెరిగినప్పటికీ ద్రవ్యలోటు తగ్గించే పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలపై భారీగా కోత పెట్టింది. అందువల్ల సాధారణ ప్రజల ఆదాయాలు కుదించుకుపోయి వారి కొనుగోలు శక్తి క్షీణించడంతో ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమవుతుంది. మూలధన వ్యయం కూడా తగ్గడంవల్ల భవిష్య వృద్ధి, ఆర్థిక మూల సూత్రాలపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. కొద్ది మంది లాభాలను గరిష్టంగా పెంచడానికి వీలుగా అసంఖ్యాక శ్రామికుల జీవనోపాధులను పీల్చి పిప్పి చేస్తున్న దుర్మార్గపు అభివృద్ధి నమూనాకు ప్రతిరూపం ఈ బడ్జెట్. ఇది ఇంగ్లీషు అక్షరం కె మాదిరి అభివృద్ధి అంటే సంపన్నులు మరింత పైకెగబాకితే సామాన్యుల బతుకులు మరింత కిందికి దిగజారుతాయి. కాబట్టి ఈ బడ్జెట్‌తో జరిగేది మరింతగా అసమానతల వికాసమే!

వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, నీటిపారుదల, షెడ్యూల్డ్ కులాలు, తెగల అభివద్ధికి గత బడ్జెట్‌లో ప్రతిపాదించినదాని కంటే తక్కువ ఖర్చు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు గత కేటాయింపుల కంటే తక్కువగా ఉండటమే కాకుండా 2022-23 ఆర్థిక సంవత్సరంలో వాస్తవ వ్యయం కన్నా కూడా తక్కువగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆహార సబ్సిడీ రూ.60,470 కోట్ల రూపాయలు తగ్గింది. అదే సమయంలో ఎరువులపై సబ్సిడీ రూ.62,445 కోట్లు, ఉపాధి హామీ పనులకు కేటాయింపు రూ.4806 కోట్ల మేర కోత పడింది. రాష్ట్రాలకు నిధుల బదలాయింపులో స్తబ్ధత నెలకొంది. మహిళా, శిశు సంక్షేమ పథకాల కేటాయింపుల్లో కూడా భారీగా కోత విధించడం అమానుషం. 2023-24లో వాస్తవ వద్ధి రేటు 7.3 శాతంగా ఉందని కేంద్రం చెప్పడం పూర్తిగా కల్పితం. ధరలు మండిపోయి ప్రజలు అల్లాడతుంటే 2023-24లో ద్రవ్యోల్బణం 1.6 శాతం మేర తగ్గిందనేది మరో కొండంత అబద్ధం. కార్పొరేట్ పన్ను, ఆదాయపు పన్ను ద్వారా ఆదాయం పెరిగిన మాట నిజమే! అయితే అందుకు కారణం పన్ను రేట్లు పెరగడం గాక సంపన్నుల ఆదాయంలో మరింత పెరుగుదల ఫలితంగా జరిగిందన్న విషయం గమనించాలి.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మళ్లీ మొండి చెయ్యి చూపారు. ప్రత్యేక హోదా, అమరావతి రాజధానికి నిధులు, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో కొనసాగించే విషయం, పోలవరం నిర్వాసితులకు పునరావాసం, కడప ఉక్కు ఫ్యాక్టరీ వంటి ముఖ్యాంశాలు లేకపోవడం మరొకసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలను వంచించడమే! రాష్ట్రం నుండి జిఎస్‌టి వసూళ్లు పెరిగినా రాష్ట్రం వాటా మాత్రం పెరగలేదు. అయినప్పటికీ రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్ర బడ్జెట్‌ను శ్లాఘించడం దారుణం. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి కేంద్ర పాలకులకు వారెందుకింత లొంగుబాటుగా వ్యవహరిస్తున్నారో ప్రజలకు వివరించాలి. కేంద్రం చేస్తున్న అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలి. వైసిపి, టిడిపి, జనసేన సహా రాష్ట్రంలోని అన్ని పార్టీలూ ఆ ఉద్యమాల్లో భాగస్వాములు కావాలి. అయితే, దేశ ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి అధికారంలోని పరివార్ శక్తులు మత విద్వేషాలను రాజేస్తున్నాయి. దేశాన్ని మత రాజ్యంగా మార్చడం కోసం రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్నాయి. ఒకవైపు ఆర్థిక భారాలు ప్రజలపై వేసి కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతూ మరోవైపు మతోన్మాద భావోద్వేగాలను రెచ్చగొట్టి దేశాన్ని బలహీనపరిచే పాలకుల కుట్రలను మేధావులు, లౌకికవాదులు ఎండగట్టాలి. ఈ ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను దేశ ప్రజలు వ్యతిరేకించాలి. ప్రజలపై పెను భారాలు మోపే బడ్జెట్ మరోసారి పెట్టకుండా బిజెపిని ఇంటికి సాగనంపాలి. అందుకు ప్రజలంతా సన్నద్ధం కావాలి.

మహనీయుల మాట

వివేక శూన్యుడైన మిత్రుడు వివేకవంతుడైన శత్రువు కంటే ప్రమాదం.

- షేక్స్పియర్

హత్రాస్ : మనువాద ఘోరాల మచ్చుతునక

విశ్లేషణ

బృందా కరత్

"మా చెల్లెలిపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, హత్య చేసినవారు స్వేచ్ఛగా ఉన్నారు. వారు ఊళ్ళో విజేతల్లాగా తిరుగుతున్నారు. కానీ మేమే, నేరస్తులం. మేం మా ఇంటి బయటికి అడుగు వెయ్యలేకపోతున్నాం" అని హత్రాస్ బాధితురాలి 33 ఏళ్ల సోదరుడు సతీందర్ కుమార్ మాతో అన్నాడు. వారి క్షేమ సమాచారం తెలుసుకుందామని జనవరి 17న సుభాషిణి అలీ, నేను వారి గ్రామం బుల్ గర్హీ వెళ్లాం. న్యాయాన్ని అణచివేయడాన్ని, కుల నియమాలను పాటించడాన్ని గమనించాం. ఉత్తరప్రదేశ్‌లో నేడు ఒక దళితుడికి న్యాయం జరగాలని పోరాడటం చాలా కష్టమనే వాస్తవం మాకు అర్థమైంది. మనువాద కుల నియమావళి అమలులో నాలుగు దశలున్నాయని తెలిసింది.

మొదటి దశ - నేరం

మొదటిది, సెప్టెంబర్ 2020లో జరిగిన నేరం-ఒక పేద దళిత కుటుంబానికి చెందిన 19 ఏళ్ళ అమ్మాయిపై అగ్ర వర్ణానికి చెందిన నలుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారం, ఆ పైన హత్య చేశారు. ఈ ఉదంతం మొత్తంలో కుల, వర్గ, పితృస్వామిక దోపిడీ, అణచివేత కనిపిస్తాయి. ఇదొక కుల నేరం. పేద మహిళపై బలమైన గ్రామీణ ఉన్నత శ్రేణులు జరిపిన వర్గ నేరం. వారు మాత్రం దీనిని నేరంగా పరిగణించరు.

రెండవ దశ - ప్రభుత్వ పక్షపాతం

రెండో దశలో పాలనా విభాగం, యు.పి ప్రభుత్వం ద్వారా నేరాన్ని కులంతో కప్పివేశారు. సెప్టెంబర్ 2020లో నేరం జరిగింది. పాలనా విభాగం, ప్రభుత్వం, విచారణను సాధ్యమైనంతగా బలహీన పర్చడానికి ప్రయత్నించాయి. మొదటి నుండి కూడా అత్యాచారం అసలు జరగలేదనీ, ఏది జరిగినా అంగీకారంతోనే జరిగిందనే అబద్ధాన్ని చెప్పుకొచ్చారు. ఐదు రోజులపాటు అసలు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. వైద్య పరీక్షలు ఆలస్యంగా చేసి, ముఖ్యమైన రుజువు లేకుండా చేసేశారు. అత్యవసర వైద్యాన్ని అందించక పోవడంతో ఆ అమ్మాయి ఆరోగ్యం మరింతగా క్షీణించింది. ఆలస్యంగా ఆమెను ఢిల్లీ ఆసుపత్రికి తరలించారు. ఆమె మరణం తరువాత పోలీసులే మృతదేహాన్ని బలవంతంగా తీసుకెళ్ళి, కుటుంబ సభ్యుల అనుమతి లేకుండానే రాత్రికి రాత్రే అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా రెండో పోస్ట్ మార్టం చెయ్యాలనే డిమాండ్ లేకుండా పోలీసులు అడ్డుకున్నారు. దేశవ్యాప్తంగా నిరసనలు, ఆగ్రహజ్వాలలతో కేసును సిబిఐకి అప్పగించారు.

మూడవ దశ - న్యాయ పోరాటం

న్యాయ ప్రక్రియలో, ప్రభుత్వ పక్షపాత ధోరణి కొనసాగింపులో మనువాద కుల నియమావళి మూడవ దశగా ఉంటూ వచ్చింది. ఆ యువతిపై జరిగిన అఘాయిత్యాల వివరాలన్నీ సిబిఐ చార్జిషీట్‌లో ఉన్నాయి. గ్యాంగ్ రేప్, హత్య, కుట్ర సంబంధిత నిబంధనల కింద అభియోగాలు మోపారు. బాధితురాలి మరణ వాంగ్మూలం పైన చార్జిషీట్ ఆధారపడింది. తీవ్రంగా బాధపడుతున్న కూతుర్ని దగ్గరగా గమనించిన తల్లి కూడా ఈ విషయాలను తెలిపింది. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఎస్సీ, ఎస్టీలపై జరిగిన దుర్మార్గాలపై విచారించేందుకు నియమించబడిన ప్రత్యేక కోర్టు ఈ కేసును చేపట్టింది. ఎలాంటి కారణాల్లేకుండా కోర్టు, బాధితురాలి మరణ వాంగ్మూలాన్ని కొట్టివేసి, తల్లి చెప్పిన విషయాల్ని పక్కన పెట్టింది. ఆ అమ్మాయి పేర్కొన్న నలుగురిలో ముగ్గుర్ని నిర్దోషులుగా విడుదల చేసి, సెక్షన్ 304 కింద తక్కువ నేరం చేశాడని నాల్గవ వ్యక్తికి శిక్ష వేశారు. వాస్తవానికిది నేరపూరిత హత్య.

యు.పి లో ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ కులానికి చెందిన సోదర సభ్యులు శిక్ష మినహాయింపులు అనుభవిస్తున్నారు. కుల సమీకరణలు తారుమారై, ఒకవేళ బాధితురాలు అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి అయి, నేరం చేసిన వారు దళితులు లేదా ఇతర మైనార్టీలు అయి ఉంటే, ఒకవేళ ఆ అమ్మాయి హత్రాస్ బాధితురాలి లాగా మరణ వాంగ్మూలం ఇచ్చినట్లయితే, ఎలాంటి వాదనల్లేకుండా దాన్ని అంగీకరించి వుండేవారు. నేరస్థులకు జీవిత ఖైదు విధించి ఉండేవారు. మరణ వాంగ్మూలానికి కోర్టు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది. కానీ హత్రాస్‌లో బాధితురాలు వాల్మీకి కులానికి చెందిన బాలిక. రాజీ చేసి, తీర్పును అంగీకరించడానికి ఆ కుటుంబంపై ఒత్తిడి తెచ్చారు. ఇలాంటి అన్యాయమైన తీర్పుపై ప్రభుత్వం అప్పీలు చేస్తుందనుకున్న వారి ఆశలు అడియాసలయ్యాయి. యు.పి ప్రభుత్వం అప్పీల్ చేయడానికి నిరాకరించింది. ఇలాంటి ఉదాహరణలు గతంలో ఏమైనా ఉన్నాయా? అప్పీలు చేయకూడదనే నిర్ణయం వెనుక హోంశాఖ, మంత్రి అమిత్ షా అంగీకారం తప్పక ఉంటుంది. అప్పీల్ చేయడానికి ప్రభుత్వం, సిబిఐ నిరాకరించడంతో, దాన్ని సవాల్ చేస్తూ బాధిత కుటుంబం అలహాబాద్ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆ కేసు ఇప్పుడు పెండింగ్‌లో ఉంది.

రెండో కేసు లక్నో బెంచ్‌కి సంబంధించింది. సెప్టెంబర్ 2020లో ఘోరమైన నేరం జరిగిన తర్వాత లక్నో బెంచ్ ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. అక్టోబర్ 2020లో బాధిత కుటుంబాన్ని కోర్టుకు పిలిపించింది. ప్రభుత్వం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, ఆ కుటుంబానికి భద్రత కల్పించి, సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిందితుల్ని నిర్దోషులుగా విడుదల చేస్తూ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అప్పీలు చేయడానికి నిరాకరించి, లక్నో కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి, కుటుంబానికి ప్రత్యామ్నాయంగా గృహ వసతి ఏర్పాటుకు వ్యతిరేకంగా యు.పి ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. బాధిత కుటుంబం ఆ కేసును సుప్రీంకోర్టులో ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సి వచ్చింది. ఏప్రిల్ 2023లో ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ముగ్గురు సభ్యులతో కూడిన ధర్మాసనం, లక్నో కోర్టు తీర్పుపై స్టే కోరుతూ దాఖలైన ప్రభుత్వ అప్పీల్‌ను తిరస్కరించింది. అయితే ప్రభుత్వం ఆ తీర్పును అమలు చేయకుండా నిరాకరించింది. సుప్రీంకోర్టులో తదుపరి విచారణ జనవరి 2024 తరువాత జరుగుతుంది. ఈ రెండు కేసుల్లో కూడా భారం, ఆందోళన, న్యాయ ప్రక్రియకు అయ్యే ఖర్చును ఆ కుటుంబమే భరించాలి. రెండు కేసుల్లోనూ వారు ప్రభుత్వంతోనే పోరాడాల్సి వస్తుంది.

నాల్గవ దశ - బతుకు పోరాటం

ప్రస్తుతం నాల్గవ దశలో, గ్రామ స్థాయి నుంచి ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వరకూ ఉన్న అధికార శక్తులతో రోజువారీ బతుకు పోరాటం జరుగుతోంది. గత సంవత్సరం నిందితులు విడుదలైనప్పటి దృశ్యాల గురించి సోదరులు సతీందర్, సందీప్ మాకు చెప్పారు. బిల్కిస్ బానో కేసులో

> కుల సమీకరణలు తారుమారై, ఒకవేళ బాధితురాలు అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి అయి, నేరం చేసిన వారు దళితులు లేదా ఇతర మైనార్టీలు అయిఉంటే, ఒకవేళ ఆ అమ్మాయి హత్రాస్ బాధితురాలి లాగా మరణ వాంగ్మూలం ఇచ్చినట్లయితే, ఎలాంటి వాదనల్లేకుండా దాన్ని అంగీకరించి వుండేవారు. నేరస్థులకు జీవిత ఖైదు విధించి ఉండేవారు. మరణ వాంగ్మూలానికి కోర్టు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది. కానీ హత్రాస్‌లో బాధితురాలు వాల్మీకి కులానికి చెందిన బాలిక. రాజీ చేసి, తీర్పును అంగీకరించడానికి ఆ కుటుంబంపై ఒత్తిడి తెచ్చారు. ఇలాంటి అన్యాయమైన తీర్పుపై ప్రభుత్వం అప్పీలు చేస్తుందనుకున్న వారి ఆశలు అడియాసలయ్యాయి. యు.పి ప్రభుత్వం అప్పీల్ చేయడానికి నిరాకరించింది.

రేపిస్టులు, హంతకులు విడుదలైనప్పుడు విహెచ్‌పి ఉత్సవాలు చేసుకున్న తీరును ఇది, మనకు గుర్తుకు తెస్తుంది. 2023 మార్చి 3న తీర్పు వెలువడిన వెంటనే వారిని విడుదల చేశారు. హోళీ పండుగకు కొద్ది రోజుల ముందు ఇది జరిగింది. వారిని మేళతాళాలతో, పూలవర్షం కురిపిస్తూ, వారి సంఘ సభ్యులు పూలదండలు వేసి ప్రదర్శనగా స్వాగతం పలికారని వారన్నారు. బుల్‌గర్హీ గ్రామంలో ఆరు దళిత కుటుంబాలు మాత్రమే ఉన్నాయి. ఆ గ్రామంలో మెజారిటీ కుటుంబాలు ఠాకూర్లు. నిందితులంతా ఈ కులానికి చెందిన వారే. బ్రాహ్మణ కుటుంబాల సంఖ్య చాలా ఎక్కువ. తమను భయపెట్టి, ఒంటరిని చేస్తున్నారని బాధితులు తెలిపారు.

మొదట్లో ఆ కుటుంబానికి నష్టపరిహారంగా ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఇచ్చింది. కుటుంబానికి 24 గంటలు భద్రత ఏర్పాటు చేయాలన్న కోర్టు ఆజ్ఞల్ని అమలు చేసింది. మేం ఆ కుటుంబాన్ని కలవడానికి వెళ్ళేసరికి, వారి ఇంటి ఆవరణలోని ఒక భాగంలో కేంద్ర బలగాల క్యాంపు కనిపించింది. కుటుంబ రక్షణ కోసం, వారి భద్రత కోసం 15 మంది సిబ్బందిని కేటాయించారని చెప్పారు. తామక్కడ లేకుంటే, మొత్తం కుటుంబాన్ని చంపి ఉండేవారని ఓ కానిస్టేబుల్ మాతో అన్నాడు. ఈ కుటుంబం కోర్టులో పోరాటం చేస్తున్నదని, వీరిమీద గ్రామస్తులకు చాలా కోపం ఉందని పోలీసులు అన్నారు.

అయితే భద్రత కూడా రెండువైపులా పదునైన కత్తి లాంటిదని రుజువైంది. ఇద్దరు సోదరులూ వారి ఉద్యోగాలు కోల్పోయారు. సతీందర్ నోయిడా లోని ఒక మాన్యుఫాక్చరింగ్ ఫ్యాక్టరీలో, అతని తమ్ముడు సందీప్ ఘజియాబాద్‌లోని ఒక మొబైల్ కంపెనీలో పని చేసేవారు. వారి తల్లిదండ్రుల సంరక్షణ కోసం గ్రామంలో వున్న ఇంటికి రావాల్సి వచ్చేది. భద్రతా సిబ్బంది లేకుండా ఇప్పుడు వారు ఇల్లు విడిచి బయటికి వెళ్లలేరు. వారి వెంట సాయుధ పోలీసులుంటారు. కాబట్టి వారికెవరూ ఉద్యోగాలివ్వడానికి ఇష్టపడ్డం లేదు. కొన్ని దశాబ్దాల క్రితం దళితుల భూపంపిణీ కార్యక్రమంలో వారికి ఐదు భిగాల భూమినిచ్చారు. రెండు భిగాల భూమిని అగ్ర వర్ణాలవారు చట్టవ్యతిరేకంగా ఆక్రమించుకున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో కూడా పోలీసులు వెంట ఉంటున్నారనీ, ఆఖరికి కూరగాయలు కొనేందుకు కూడా వారు ఇంటి నుండి బయటకి అడుగుపెట్టలేకపోతున్నామనీ, మార్కెట్‌కు వెళ్ళేటప్పుడు ముందు ఇద్దరు, వెనుక ఇద్దరు పోలీసులు ఉండడం వల్ల అందరి దృష్టి మా పైనే వుండడంతో మమ్మల్ని "హత్రాస్ కేసు" కుటుంబంగా గుర్తిస్తున్నారు. ఆ కుటుంబంలో శాంతీదేవి అనే 80 ఏళ్ల నాయనమ్మ, బాధితురాలి తల్లిదండ్రులు ఓం ప్రకాష్, రమాదేవి ఉంటారు. ఓం ప్రకాష్ దశాబ్దాలుగా అసన్సోల్‌లో కార్మికునిగా పనిచేస్తున్నాడు. అతనికి ఎర్రజెండాతో అనుబంధం ఉంది. జ్యోతిబసు నాయకత్వం లోని బెంగాల్‌లో ఇలాంటి అన్యాయం ఎప్పుడూ జరగలేదని ఆయన అన్నాడు. ఇంకా సతీందర్ భార్య సంధ్య, వారి ముగ్గురు పిల్లలు, 23 ఏళ్ల వారి తమ్ముడు సందీప్ ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా వారి పిల్లలు స్కూల్‌కు వెళ్ళడం లేదు. పెద్ద పాపను సంధ్య తల్లిదండ్రుల దగ్గరకు పంపించారు. మిగిలిన ఇద్దరు పిల్లలకు చదువుకునే హక్కును ఈ పరిస్థితులు ఆటంకపరిచాయి. కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. ఈ మూడేళ్ల కాలంలో నష్టపరిహారంగా ఇచ్చిన డబ్బును కేసు కోసం ఖర్చు చేస్తున్నారు. వీరిపట్ల సానుభూతితో ఉన్న న్యాయవాదులు ఫీజు తీసుకోకపోయినప్పటికీ కోర్టుకు వెళ్లిన ప్రతిసారీ రూ.15 వేల నుండి రూ.20 వేలు ఖర్చవుతాయి. వారు కుటుంబ సభ్యుల కోసమే కాక భద్రతా సిబ్బందికి కూడా వాహనాన్ని అద్దెకు తీసుకోవాలి. కొన్ని సందర్భాల్లో, ముఖ్యంగా తొలి రోజుల్లో వారు వివిధ కోర్టులకు వెళ్ళాల్సి వచ్చేది. లక్నో, అలహాబాద్‌లకు నెలలో చాలాసార్లు వెళ్ళాల్సి వచ్చింది. ప్రతి సందర్భంలో కుటుంబం సామాజిక కార్యక్రమాలకు వెళ్ళాలి. అప్పుడు కూడా ఇలాంటి ఖర్చులే. ప్రయాణపు ఏర్పాట్లన్నింటినీ కుటుంబమే చూసుకోవాలి. ఫలితంగా అసలు కుటుంబం బయటకు వెళ్లడమే మానేసింది. గత సంవత్సరం సంధ్య తీవ్ర అనారోగ్యం పాలైంది. ఆమెను ఆగ్రాలోని ఆసుపత్రిలో చేర్చాల్సి వచ్చింది. ఆమె వైద్య ఖర్చులే కాక, భద్రతా సిబ్బందికి ఖర్చుతో కూడిన ప్రత్యేక గదిని కూడా కుటుంబం ఏర్పాటు చేయాల్సివచ్చింది. మాతో మాట్లాడుతున్నప్పుడు రమాదేవి చాలాసార్లు విరుచుకొని పడిపోయింది. తనకు తన కూతురిపై క్రూరమైన హింసకు పాల్పడిన వారిని విడుదల చేస్తూ, మాకు చేసిన అన్యాయాన్ని అంగీకరించడం కష్టంగా ఉందని చెప్పింది. ఇది కేవలం తన కూతుర్ని మాత్రమే కాక, మొత్తం కుటుంబాన్ని కూడా నాశనం చేసిందని విలపిస్తూ చెప్పింది. తన కొడుకుల వైపు చూపిస్తూ, వారేమి నేరం చేశారని, సాధారణ జీవితాలకు దూరమయ్యారు? వారికి ఏ ఉద్యోగం లేకుండా మేమెలా బతకాలని ఆమె అంటోంది. నష్ట పరిహారంగా ఇచ్చిన డబ్బు దాదాపు అయిపోయిందని సతీందర్ అన్నాడు. కొంత డబ్బును కేసు ఖర్చుల కోసం పక్కకు పెట్టి, ఇతర ఖర్చుల్ని తగ్గించు కోడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నాడు. మా తిండికి, కనీస ఖర్చులకు నెలకు కనీసం 15 వేల రూపాయలు అవసరమని, అయితే ఆదాయం లేకుండా పరిస్థితి దారుణంగా ఉంటుందని అతడన్నాడు. తాను ధరించిన దుస్తులను చూపిస్తూ, ఇవి తమ బంధువులు ఇచ్చారని, తమ కష్టాల గురించి మాట్లాడటం సిగ్గనిపిస్తుందని అన్నాడు.

ఇక్కడి లోక్‌సభ స్థానం ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది. ప్రస్తుత ఎంపీ, బిజెపి కి చెందిన రజ్వీర్ దిలర్. ఆయన ఒక్కసారి కూడా బాధిత కుటుంబాన్ని సందర్శించలేదు. వారి బాధల గురించి అడిగితే, ప్రభుత్వం రూ.25 లక్షలు ఇచ్చింది. ఇంకా ప్రభుత్వం ఏమిస్తుందని అన్నారు. తమ ఇళ్ళల్లో టీ తాగడానికి ఉపయోగించే గ్లాసుల్లో దళితులకు టీ ఇవ్వని అగ్రవర్ణాల వారి ఇళ్లకు ఆ ఎంపీ వెళితే, తనతోపాటు స్వంత టీ గ్లాసు తీసుకొని, ఆ గ్లాసు లోనే టీ తాగుతాననే కథనాన్ని మాకు చెప్పారు. ఇవే నియమాల్ని దళితులంతా అనుసరించాలని కోరుకుంటున్నారు.

ఈ దారుణమైన పరిస్థితి ఒక దళిత కుటుంబానికి పడిన శిక్ష. తమ చెల్లెలిపై అత్యాచారం చేసి, హత్య చేసిన వారితో రాజీకి నిరాకరించిన కారణంగానే వారికి ఈ శిక్ష పడింది. దళితులు, మహిళలకు వ్యతిరేకంగా బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వ క్రూరత్వానికి, మనువాద అన్యాయానికి హత్రాస్ ఒక మచ్చుతునక.

/ వ్యాసకర్త సిపి(ఐ)ఎం పొలిట్‌బ్యూరో సభ్యులు /

జనవాక్యం

అప్రెంటిస్ విధానం అన్యాయం

రాష్ట్రంలో 6,100 ఉపాధ్యాయ పోస్టులతో డి.ఎస్.సి వేయడానికి మంత్రివర్గం నిర్ణయం తీసుకొంది. అదేవిధంగా ఈ డి.ఎస్.సి ద్వారా నియమించబడే ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాలు గౌరవ వేతనం ఇస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎన్నో ఉద్యమాల ద్వారా రద్దయిన అప్రెంటిస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించడం తగదు. రాష్ట్రంలో అన్ని రకాల అర్హతలతో పాటు టెట్ పరీక్షలో కూడా ఉత్తీర్ణత సాధించిన తర్వాత డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపడుతూ అప్రెంటిస్ విధానం అమలులోకి తేవడం ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తున్నది. అప్రెంటిస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. ఈ డి.ఎస్.సి ద్వారా చేపట్టే నియామకాలన్నీ రెగ్యులర్ నియామకాలుగానే ఉండాలి. వారిని పూర్తి వేతనంతో నియమించాలి. అనేక ఉద్యమాలు, సమ్మెల ద్వారా సాధించుకున్న అప్రెంటిస్ విధానం రద్దును ఈ ప్రభుత్వం తిరిగి తీసుకురావడం అన్యాయం. ఉద్యమాల ఫలితంగా రద్దయిన అప్రెంటిస్ షిప్ విధానాన్ని మళ్లీ పునరుద్ధరించడం తగదు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. రాష్ట్రంలో దాదాపు 50 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటన్నింటిని తక్షణమే భర్తీ చేయాలి.

- వాసిలి సురేష్,
నెల్లూరు జిల్లా.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

వ్యాఖ్య

బీహార్‌లో ద్రోహం!

బీహార్ ముఖ్యమంత్రి, జెడి(యు) నేత నితీష్ కుమార్ మళ్ళీ పల్టీలు కొట్టారు. 2022 ఆగస్టులో బిజెపిని వీడి, ఆర్‌జెడితో కలిసి మహాఘటబంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నితీష్ ఇప్పుడు తిరిగి బిజెపి లోకి ఫిరాయించారు. ఐదుసార్లు పార్టీలు ఫిరాయించి, తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన నితీష్ కుమార్ భారతదేశ పార్లమెంటరీ చరిత్రలో ఒక అపఖ్యాతి రికార్డు సాధించారు. ఈసారి తీసుకున్న 'యు టర్న్' అత్యంత ఆసక్తికరమైన పరిస్థితుల్లో చోటు చేసుకుంది. గతేడాది జులై నుండి, నితీష్ బిజెపి వ్యతిరేక ప్రతిపక్షాలను ఒక్కతాటి పైకి తీసుకురావడంలో తలమునకలై పనిచేశారు. ఆయన తీసుకున్న చొరవ ఫలితంగానే 2023 జూన్‌లో పాట్నాలో మొట్టమొదటి ప్రతిపక్ష పార్టీల సదస్సు జరిగింది. కానీ, ప్రతిపక్షాల ఐక్యతను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తి కేవలం ఆరు మాసాల వ్యవధిలోనే బిజెపి ఆస్థానంలో చేరడం ఎలా జరిగింది?

ఇండియా బ్లాక్ కన్వీనర్‌గా తనను ఎన్నుకోవడంలో జనవరి 13న జరిగిన ప్రతిపక్షాల సమావేశం విఫలమవడంతో నితీష్ విసిగిపోయారని, దీని కోసం ఆయన గత కొన్ని మాసాలుగా వేచి చూస్తున్నారని ఆయన సన్నిహిత సహచరులు చెప్పారు. నితీష్ పార్టీ ఫిరాయింపునకు గల కారణాల్లో ఇదొకటిగా వుంది.

ఒక్కసారి వెనక్కి తిరిగి చూసినట్లైతే, ఆయనను కన్వీనర్‌గా చేయకపోవడం ఇండియా బ్లాక్ అదృష్టమనే చెప్పవచ్చు, ఒకవేళ ఇండియా బ్లాక్ ఏకైక కన్వీనర్‌గా ఆయనను చేసినట్లైతే, ఆయన తన భాగస్వాములను మోసం చేసి, బిజెపితో చేతులు కలిపితే ప్రభావం ఎలా వుండేదో ఒక్కసారి ఊహించుకోవచ్చు. కన్వీనర్‌గా కీలకమైన పదవిని చేపట్టి ప్రతిపక్షాలను వెన్నుపోటు పొడిచే అవకాశాన్ని నితీష్ కుమార్‌కు ఇవ్వకపోవడం అదృష్టం. ఎలాంటి తప్పు చేయనందుకు, అవకాశవాది అయిన నితీష్ కుమార్ ఈ కన్వీనర్ పదవిని ఉపయోగించుకుని బిజెపితో మరింత గట్టిగా బేరసారాలు ఆడేవారు.



> నితీష్ 'పల్టీ', అవకాశవాదానికి వ్యతిరేకంగా ఎవరైనా దాడి చేయవచ్చు. అయితే ఈ అవకాశవాద భాగస్వామ్యానికి మరో పార్శ్వం కూడా వుంది. ఫిరాయింపులను ప్రోత్సహించడంలో, అవినీతి, ఎలాంటి సూత్రబద్ధ వైఖరి లేనివారిగా విమర్శించే నేతలను తన పార్టీ లోకి ఆహ్వానించడంలో బిజెపికి నితీష్‌తో సమానంగా, లేదనుకుంటే అంతకంటే ఎక్కువ అవకాశవాద రికార్డు వుంది. గతేడాది జనవరిలో, నితీష్ మాట్లాడుతూ, వెనక్కి తిరిగి బిజెపిలోకి వెళ్లడం కంటే చావడం మంచిదని వ్యాఖ్యానించారు. దానిపై అమిత్ షా కూడా అంతే ఘాటుగా ప్రతిస్పందిస్తూ, నితీష్‌కు ద్వారాలు శాశ్వతంగా మూసుకుపోయాయని అన్నారు. ఈ వ్యక్తి వెనక్కి తిరిగి బిజెపిలోకి రావడానికై తలుపులు బార్లా తెరవడానికి అదే అమిత్ షాకు కొద్ది గంటలు కూడా పట్టలేదు.

నితీష్ 'పల్టీ', అవకాశవాదానికి వ్యతిరేకంగా ఎవరైనా దాడి చేయవచ్చు. అయితే ఈ అవకాశవాద భాగస్వామ్యానికి మరో పార్శ్వం కూడా వుంది. ఫిరాయింపులను ప్రోత్సహించడంలో, అవినీతి, ఎలాంటి సూత్రబద్ధ వైఖరి లేనివారిగా విమర్శించే నేతలను తన పార్టీ లోకి ఆహ్వానించడంలో బిజెపికి నితీష్‌తో సమానంగా, లేదనుకుంటే అంతకంటే ఎక్కువ అవకాశవాద రికార్డు వుంది.

గతేడాది జనవరిలో, నితీష్ మాట్లాడుతూ, వెనక్కి తిరిగి బిజెపిలోకి వెళ్లడం కంటే చావడం మంచిదని వ్యాఖ్యానించారు. దానిపై అమిత్ షా కూడా అంతే ఘాటుగా ప్రతిస్పందిస్తూ, నితీష్‌కు ద్వారాలు శాశ్వతంగా మూసుకుపోయాయని అన్నారు. ఈ వ్యక్తి వెనక్కి తిరిగి బిజెపిలోకి రావడానికై తలుపులు బార్లా తెరవడానికి అదే అమిత్ షాకు కొద్ది గంటలు కూడా పట్టలేదు.

బిజెపి, మోడీ ప్రభుత్వం రెండింట్లోనూ ఫిరాయింపు దారులే వున్నారు. ప్రతిపక్షంలో వున్నపుడు అవినీతి వ్యక్తులుగా ముద్ర వేయబడిన వారు బిజెపిలో చేరిన తర్వాత అవినీతి రహితులుగా మారతారు. వారిపై ప్రతిపక్షంలో వున్నపుడు ప్రారంభించిన ఇ.డి, సిబిఐ విచారణలు, దర్యాప్తులు నిలిచిపోతాయి. బిజెపి బుజ్జగింపులు, వాక్చాతుర్యానికి లొంగనివారు తర్వాత ఇ.డి, సిబిఐ విచారణలను ఎదుర్కొనాల్సి వుంటుంది. నితీష్-బిజెపి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం జరిగిన వెంటనే, లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్‌లకు వరుసగా ఇ.డి విచారణ కోసం పిలుపులు రావడం ఇదే విషయాన్ని సూచిస్తుంది.

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో విజయావకాశాల పట్ల బిజెపికి గల అభద్రత, భయాందోళనలు బీహార్ ఆపరేషన్‌తో మరింత స్పష్టమవుతోంది. ఉత్తర భారతంలో ప్రధాన రాష్ట్రాల్లో ఒకటైన బీహార్‌లో మహాఘటబంధన్‌కు వ్యతిరేకంగా బిజెపికి గల అవకాశాలు చాలా పేలవంగా వున్నాయి. జెడి(యు)ను గనక తమ వైపునకు తిప్పుకోగలిగితే, ఈ గడ్డు పరిస్థితులను అధిగమించవచ్చని బిజెపి ఆశిస్తోంది. అయితే, గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి-జెడి(యు)కు వ్యతిరేకంగా పోరాడిన ఆర్‌జెడి-వామపక్షాలు-కాంగ్రెస్ కూటమి బలీయమైన శక్తిగా వుంది. ఎన్నికల్లో చాలా తక్కువ తేడాతోనే ఓడిపోయినా 43 సీట్లతో మూడో స్థానంలో నిలిచింది. మరోపక్క జెడి(యు) ప్రాబల్యాన్ని కోల్పోయింది. అస్సాం గణ పరిషత్‌లా బిజెపితో పొత్తు పెట్టుకున్న ఇతర ప్రాంతీయ పార్టీల భవిష్యత్ మాదిరిగానే జెడి(యు) భవితవ్యం కూడా వుండనుంది. నామమాత్రపు భాగస్వామి స్థాయికి కుదించుకుపోతుంది. పైగా దాని బలాబలాలను హిందూత్వ పార్టీ సమీక్షిస్తుంది.

నితీష్ కుమార్ అనైతికంగా, అసంబద్ధంగా జరిపిన ఫిరాయింపుతో ఎలాగైనా ఈ సిగ్గుమాలిన కూటమిని ఓడించాలనే పట్టుదల, దీక్ష, కృతనిశ్చయం మహాఘటబంధన్‌కు మరింత బలోపేతమవుతాయి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

కులమే కాదు...ఆస్తుల గణన కూడా?

సర్వేలో ప్రజల ఆస్తుల వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కులగణన కార్యక్రమంలో కులమే కాదు, ఆస్తుల గణన కూడా చేయడంపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వేను చేపట్టిన విషయం విదితమే. కార్యక్రమ విధివిధానాల పేరుతో తాలూక రావాలంటూ ఉండాల్సినది. ఆదరాలో ప్రజాభిప్రాయాన్ని గౌరవించిన దాఖలాలే లేవు. కేవలం యాప్ ద్వారా కులగణన సర్వేను మొక్కుబడిగా ప్రారంభించింది. కులగణనలో ఆస్తులు, వ్యక్తిగత వివరాలూ కూడా సేకరించడంతో ప్రజల నుంచి అక్కడక్కడా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతి వ్యక్తి పేరు, వయసు, లింగం, భూమి (వ్యవసాయ-వ్యవసాయేతర), ఇంట్లోని పశువులు, వృత్తి, అన్ని రకాలుగా వచ్చే ఆదాయం, కులం, ఉపకులం, విద్యార్హత, నివాసం ఉండే ఇల్లు, మంచినీటి సదుపాయం, టాయిలెట్లు, గ్యాస్ ఉందా లేదా అనే వివరాలు సేకరించారు. అద్దెకు ఉన్నవారి నుంచి సైతం ఈ వివరాలన్నీ సేకరించడంపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామాల్లో కోళ్లు, పందులు, మేకలు, గొర్రెలు వంటి పశువు లెక్క కూడా నమోదు జరుగుతోంది. ఆస్తి వివరాలు చెప్పడానికి ప్రజలు జంకుతున్నారు. అక్కడక్కడా క్షేత్రస్థాయి సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురుస్తోంది. దీంతో. సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన యాప్‌లో ఆప్షన్స్ ప్రకారం నమోదు చేస్తున్నామంటూ సమాధానం ఇస్తున్నారు.

సిబ్బందికి సర్వర్ సమస్యలు

మరోవైపు సర్వర్ కూడా మొరాయిస్తోంది. అయినప్పటికీ సెలవు రోజుల్లో సైతం నిర్వహించడంతో జిల్లాలో సుమారు 92 శాతం పూర్తయింది. ఈ నెల 4 నాటికి సర్వే పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఒత్తిడికి గురవుతున్నారు. ఒక సచివాలయ పరిధిలో ఓ కుటుంబం మ్యాపింగ్ అయి ఉంటుంది. కానీ ప్రస్తుతం వారు మరో చోటికి మారిపోయి ఉంటారు. సర్వే సమయంలో సచివాలయ ఉద్యోగులు ఇంటికి వచ్చే వారు అందుబాటులో ఉండట్లేదు. దీంతో కుటుంబంలో ఒకరి వేలి ముద్రలు మాత్రమే తీసుకుంటున్నారు. ఫోన్ నెంబరుకు ఓటీపీ వెళ్తోంది. అయితే, ఉద్యోగులకు ఆ ఓటీపీ వివరాలు చెప్పేందుకు చాలామంది వెనుకంజ వేస్తున్నారు. సర్వర్ మొరాయించడంతో మూడు నాలుగుసార్లు ఓటీపీ వివరాలు అడగడంతో కొందరు కసురుకుంటున్నారు. దీంతో, చేసేదేమీలేక అలాంటి ఇళ్ల సర్వేను పెండింగ్‌లో ఉంచుతున్నారు. వలంటీర్ యాప్‌లోనే కుల గణన సర్వేకు సంబంధించిన విభాగం ఉంటుంది. సర్వర్ సమస్యతో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఇబ్బంది పడుతున్నారు. ఓ సర్వే పూర్తి చేయాలంటే తొలుత కుటుంబ సభ్యుడు, తర్వాత సచివాలయ ఉద్యోగి, చివర్లో వలంటీర్ వేలిముద్ర వేసి యాప్‌లోని ప్రశ్నల్ని నింపుతున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక చివర్లోనూ ముగ్గురు వేలిముద్రలు వేయాల్సి వస్తోంది. కార్యాలయ పనివేళల్లో కాకుండా ఉదయం, రాత్రి మాత్రమే సర్వర్ పనిచేయడంతో ఇబ్బంది తలెత్తుతోంది. దీంతో గత కొన్ని రోజులుగా రాత్రి 8 గంటల వరకూ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది కులగణన సర్వే నిర్వహించడం పరిపాటిగా మారింది.

రాత్రి వేళలోనూ సర్వే చేస్తున్న వలంటీర్లు

జిల్లాలో కుల గణన సర్వే వివరాలు

మొత్తం సచివాలయాలు : 512
కుటుంబాలు : 6,54,491
సర్వే పూర్తయిన కుటుంబాలు: 57,70,93
పెండింగులో ఉన్న కుటుంబాలు: 77,398

ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్‌లో నన్నయ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి- రాజానగరం (తూర్పుగోదావరి జిల్లా)

చండీగఢ్ యూనివర్సిటీలో జరిగిన ఆలిండియా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో ఇ.కోటేశ్వరరావు మూడో స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారని వీసీ కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో శుక్రవారం వీసీ పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు కోటేశ్వరరావును అభినందించారు. 55 కేజీల కేటగిరీలో విశ్వవిద్యాలయ విద్యార్థి కోటేశ్వరరావు బ్రాంజ్ మెడల్ సాధించారని చెప్పారు. ఇటీవల నన్నయ యూనివర్సిటీలో నిర్వహించిన సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అర్హత సాధించిన ముగ్గురు విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారని తెలిపారు. జె.మధుబాబు నాలుగవ స్థానంలో నిలిచారని చెప్పారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ పీఈ కళాశాలలో వీరు చదువుతున్నారని తెలిపారు. వీరు అరుణాచల్ ప్రదేశ్‌లో జరిగే ఖేలో ఇండియా గేమ్స్‌కు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ కె.శ్రీరమేష్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ బి.రామ్‌గోపాల్, కోచ్ టి.శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న వీసీ పద్మరాజు

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

R.P. No.532 of 2019 in OA No.649 of 2016
Canara Bank, Chandramouli Nagar Branch, Mayuri Homes, Guntur
Versus
M/s Vijaya Sai Cotton Corporation & Others

To:
(CD-1) M/s Vijaya Sai Cotton Corporation, Represented By Its Proprietor, Sri Penumalla Sai Suresh Kumar, Door No: 99, Mahalakshmipuram, Etukuru Road, Guntur-522003.
(CD-2) Sri Penumalla Sai Suresh Kumar, S/o P. Chandra Rao, Door No:4-13-7/2, 1st Line, Naidupet, Guntur-522003.
(CD-3) Sri Perumalla Purna Chandra Rao, S/o Venkata Ramaiah, Door No: 4-13-7/2, 1st Line, Naidupet, Guntur-522003.
(CD-4) Smt. Perumalla Baby Sirisha, W/o Sai Suresh Kumar, Door No:4-13-7/2, 1st Line, Naidupet, Guntur-522003.

Whereas in execution of Recovery Certificate dated 02.09.2020 in O.A. No.649 of 2016 for Rs.7,70,43,012/- minus Rs.1,60,20,000/- paid on by way of realizing sale of schedule-A property by applicant bank on different occasions viz. for Rs.40,50,000/- paid on 15.12.2017 and Rs.1,19,70,000/- paid on 29.12.2017 with further interest @ 16.65% p.a. compounded with monthly rests from 20.06.2016 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors / Defendants above named, are hereby informed after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the **proclamation of sale** and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES

SCHEDULE-B: Schedule of property belongs to Sri Perumalla Purna Chandra Rao (Defendant No.3) (Vide Document No.3937/2009):
Item No.1:- All that part and parcel of plot no.1 to an extent of 103 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East 16 feet wider Bazar, West Land belongs to Vavilala Venkateswarulu, South: Plot No.2, North: 24 feet wide road.
Item No.2:- All that part and parcel of plot no.2 to an extent of 147 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East 16 feet wider Bazar, West: Land belongs to Vavilala Venkateswarulu, South: Plot No.3, North: Plot No.1.
Item No.3:- All that part and parcel of plot no.3 to an extent of 182 square yards covered by Sy.No.78/BIB, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wider Bazar, West Land belongs to Vavilala Venkateswarulu, South: Plot No.4, North: Plot No.2.
Item No.4:- All that part and parcel of plot no.4 to an extent of 216 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wider Bazar, West Land belongs to Vavilala Venkateswarulu, South : Plot No.5, North: Plot No.3.
Item No.5:- All that part and parcel of plot no.5 to an extent of 256 square yards covered by Sy.No.78/BIB, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wider Bazar, West: Land belongs to Vavilala Venkateswarulu, South: Land belongs to Viratam Mahalakshmi, North: Plot No.4.
Item No.6:- All that part and parcel of plot no.6 to an extent of 208 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wider Bazar, West 16 feet wide road, South: Land belongs to Viratam Mahalakshmi, North:Plot No.7
Item no.7:- All that part and parcel of plot no.12 to an extent of 204 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: Plot No.17, West: 16 feet wide road, South: Land belongs to Viratam Mahalakshmi North: Plot No.13
Item No.8:- All that part and parcel of plot no.13 to an extent of 204 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: Plot No.18 belongs to G.Venkata Kumar West: 16 feet wide road, South : Plot No.12, North: Plot No.14
Item No.9:- All that part and parcel of plot no.14 to an extent of 204 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: Plot No.19 belongs to G. Naga Venkata Ranga Rao, South: Plot No.13, West: 16 feet wide road, North: Plot No.15
Item No.10:- All that part and parcel of plot no.15 to an extent of 204 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: Temple Site, West 16 feet wide road, South : Plot No.14, North: Plot No.16.
Item No.11:- All that part and parcel of plot no.16 to an extent of 242 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Aren, Guntur District, SRO, Narsaraopet, bounded by: East Plot No.21, West: 16 feet wide road, South : Plot No.15 North: 24 feet wide road
Item No.12:- All that part and parcel of plot no.20 to an extent of 145 square yards covered by Sy.No.78/BIB, Sattenapalli, Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wide road, West : Plot No.14, South: Plot No.19, North: Temple Site.
Item No.13:- All that part and parcel of plot no.21 to an extent of 325 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East : 16 feet wide road, West: Plot No.16, South: Temple Site, North: 24 feet wide road.
Item No.14:- All that part and parcel of plot no.27 to an extent of 194 square yards or 162.96 square meters, covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East :41 feet wide road, South Plot No.26 & Plot No.27 belongs to P.Padmavathi, West: Plot No.23 belongs to P.Koteswara Rao, North: Plot No.28.
Item No.15:- All that part and parcel of plot no.25 to an extent of 163 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East Plot No.29, West 16 feet wide road, South: 20 feet wide Bazar, North: 16 feet wide road.
Item No.16:- All that part and parcel of plot no.29 to an extent of 293 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 20 feet wide road, West : Plot No.25, South: 20 feet wide road, North: 24 feet wide road.
Item No.17:- All that part and parcel of plot no.30 to an extent of 283 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 12 feet wide road, West Land belongs to V.Venkateswarlu, South: 24 feet wide road North: Plot No.31.
Item No.18:- All that part and parcel of plot no.31 to an extent of 196 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: 16 feet wide road, West: Land belongs to V.Venkateswarlu, South Plot No.30, North: Land belongs to Sk.Bikari Saheb.
Item No.19:- All that part and parcel of plot no.38 to an extent of 196 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East: Plot No.41, West: 16 feet wide road, South: 24 feet wide road, North: Plot No.39.
Item No.20:- All that part and parcel of plot no.39 to an extent of 198 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East : Plot No.41, West: 16 feet wide road, South: Plot No.38, North: Plot No.40.
Item No.21:- All that part and parcel of plot no.40 to an extent of 85 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East : Plot No.42, West: 16 feet wide, road, South : Plot No.39, North: Land belongs to Sk.Bikari Saheb
Item No.22:- All that part and parcel of plot no.41 to an extent of 294 square yards covered by Sy.No.78/B1B, Sattenapalli Village, Sattenapalli Municipality Area, Guntur District, SRO, Narsaraopet, bounded by: East 20 feet wide Bazar, West: Plot Nos.38,39, South: 24 feet wide Bazar, North: Plot No.42 belongs to A.Koteswara Rao

SCHEDULE-C

Schedule of Property belongs to Smt. Perumalla Baby Sireesha (defendant no.4). (Vide document No.5074/2012) Item No.1:- All that part and parcel of plot nos.1,2,3,4 to an extent of 420 square yards out of a total extent of 840 square yards covered by D.No.256 of Reddipalem Village and Panchayat, Guntur Sivaru, Guntur District, SRO, Guntur, bounded by: East : 30 feet wide road, South: Challa Narayana Reddy, West: Land belongs to Gasireddy Venkata Siva Reddy, North: Boundary
(Vide document No.5075/2012) Item No.2:- All that part and parcel of plot nos.1,2,3,4 to an extent of 420 square yards out of a total extent of 840 square yards covered by D.No256 of Reddipalem Village and Panchayat, Guntur Sivaru, Guntur District, SRO, bounded by East: 30 feet wide road, South: Challa Narayana Reddy, West: Land belongs to Gasireddy Venkata Siva Reddy, North: Boundary.
(Vide document No.5076/2012) Item No.3:- All that part and parcel of plot nos. 5 & 6 to an extent of 634 square yards covered by D.No.256 Minjumale Plan of Reddipalem Village and Panchayat, Guntur Sivaru, Guntur District, SRO, Guntur, bounded by: East 30 feet wide road, South: Challa Narayana Reddy, West: Land belongs to Gasireddy Venkata Siva Reddy, North: Boundary.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 10th January, 2024)
(B.N.S.V.S.K.BANGARRAJU) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

పాడి రైతులకేది భరోసా

- ఆదుకోని వైఎస్ఆర్ నష్ట పరిహారం
- రెండేళ్లుగా పెండింగ్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పశుపోషకులను ఆదుకుంటామని ప్రభుత్వం చెబుతున్న మాటలకు చేతలకు పొంతన లేకుండా పోయింది. పాడి పశువులు చనిపోయి కష్టాల్లో ఉన్న పశు పోషకులను ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. తాజాగా ప్రభుత్వం తీసుకు వచ్చిన వైఎస్సార్ పశు బీమా పథకం ప్రీమియంలు చెల్లింపులు లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగడం లేదు. ఆచరణలో నామమాత్రంగా ముందుకు సాగుతోంది.

జిల్లాలో రైతులతోపాటు పశుపోషణే వృత్తిగా చేసుకుని వేలాది మంది జీవిస్తున్నారు. ఒక మేలు జాతి పాడి పశువును కొనడానికి రూ లక్ష, నెల రోజుల జీవానికి (మేక, గొర్రె) వేలు ఖర్చు చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఆనారోగ్య కారణాలతో పశువులు, జీవాలు చనిపోతే లక్షలు, వేలల్లో నష్టపోతున్నారు. అప్పులపాలై కోలుకోలేని విధంగా నష్టపోతున్న కుటుంబాలను వైఎస్సార్ పశు నష్టపరిహారం ద్వారా ఆదుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం భరోసా ఇవ్వడంతో పశుపోషకులు కంపెనీలకు బీమా ప్రీమియంలు నిలిపివేశారు. అయితే చనియిన పశువులకు పరిహారాన్ని ప్రభుత్వం రెండేళ్ళుగా పశుపోషకులకు అందించకుండా నిలిపివేసింది. జిల్లాలో 1502 మంది పశు పోషకులకు రూ. 4 కోట్ల , 53 లక్షల 23 వేలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రయివేటు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతోపాటు, ప్రభుత్వ సాయం అందక వేలాది మంది పశుపోషకులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని వాపోతున్నారు.

నత్తనడకన వైఎస్సార్ పశుబీమా పథకం

జిల్లాలో ఆవులు, ఎద్దులు 36వేలు, గేదెలు 2.83 లక్షలు, గొర్రెలు 2.19 లక్షలు, మేకలు 53 వేలు ఉన్నాయి. తాజాగా ప్రభుత్వం వైఎస్సార్ పశు నష్టపరిహారం పథకాన్ని నిలిపివేసింది. దీని స్థానంలో వైఎస్సార్ పశుబీమా పథకాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చింది. లబ్ధిదారులు ఈ బీమా ప్రీమియంలో అత్యధిక వాటాను ప్రభుత్వం మరికొంత వాటాను పశుపోషకులు చెల్లించాలి. దీనికి తోడు లక్షకుపైగా ఖరీదు చేసే పశువుకు అయినా అత్యల్పంగా రూ. 15 వేలు, అత్యధికంగా రూ. 30 వేలు మాత్రమే బీమా ప్రీమియం చేసేందుకు అవకాశం కల్పించారు. దీంతో ఈ బీమాకు పశుపోషకులు ఆసక్తి చూపడం లేదు.

ఆరు హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు

న్యూఢిల్లీ: దేశంలో ఆరు హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాజస్థాన్ హైకోర్టుకు జస్టిస్ మనీంద్ర మోహన్ శ్రీవాస్తవ, అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ అరుణ్ భన్సాలీ, గౌహతి హైకోర్టుకు జస్టిస్ విజయ్ బిష్ణోయ్, ఉత్తరాఖండ్ హైకోర్టుకు జస్టిస్ రితు బహ్రీ, ఒడిషా హైకోర్టుకు జస్టిస్ చక్రధారి శరణ్ సింగ్, మేఘాలయ హైకోర్టుకు జస్టిస్ ఎస్.వైద్యనాథన్‌లను ప్రధాన న్యాయమూర్తులుగా నియమించేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేశారు. దీనికి సంబంధించి కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

జస్టిస్ అరుణ్ భన్సాలీ, జస్టిస్ విజయ్ బిష్ణోయ్, జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ, జస్టిస్ ఎస్ వైద్యానాథన్, జస్టిస్ చక్రధారి శరణ్ సింగ్, జస్టిస్ రితు బహ్రీలను చీఫ్ జస్టిస్‌లుగా నియమించాలని గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. రాజస్థాన్ హైకోర్టుకు చీఫ్ జస్టిస్‌గా నియమితులైన జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ ప్రస్తుతం అదే హైకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. జస్టిస్ అరుణ్ భన్సాలీ, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లు ప్రస్తుతం రాజస్థాన్ హైకోర్టులో న్యాయమూర్తులుగా ఉన్నారు. జస్టిస్ రితు బహ్రీ ప్రస్తుతం పంజాబ్-హరియాణా హైకోర్టులో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. జస్టిస్ చక్రధారి శరణ్ సింగ్ ప్రస్తుతం పట్నా హైకోర్టులో, జస్టిస్ ఎస్ వైద్యనాథన్ ప్రస్తుతం మద్రాస్ హైకోర్టులో న్యాయమూర్తులుగా ఉన్నారు.

ఫ్లోరిడాలో కూలిన విమానం

తల్లాహస్సీ : ఫ్లోరిడాలోని ట్రైలర్ పార్క్‌లో గురువారం రాత్రి ఓ విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించినట్లు స్థానిక మీడియా తెలిపింది. సింగిల్ ఇంజిన్‌తో కూడిన బీచ్‌క్రాఫ్ట్ బొనాంజా వి35 క్లియర్ వాటర్ మాల్‌కు దక్షిణంగా ఉన్న బేసైడ్ వాటర్స్ మొబైల్ హోమ్ పార్క్‌లో కూలిపోయింది. విమానం అదృశ్యమయ్యే ముందు అత్యవసర పరిస్థితి తలెత్తిందని (మేడే) పైలెట్ పేర్కొన్నట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ రికార్డైనట్లు అధికారులు తెలిపారు. విమానంలో ఎంతమంది ఉన్నారనే దానిపై స్పష్టత లేదని క్లియర్ వాటర్ ఫైర్ అండ్ రెస్క్యూ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. క్లియర్ వాటర్ మాల్‌కి దక్షిణంగా ఉన్న మొబైల్ హోమ్ పార్క్‌లో చిన్న విమానం కూలిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. పలు మొబైల్ గృహాలు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు.

కెన్యాలో భారీ పేలుడు..

- ముగ్గురు మృతి
- మరో 200 మందికి గాయాలు

నైరోబి : కెన్యా రాజధాని నైరోబీలో భారీ పేలుడు జరిగింది. గురువారం రాత్రి జరిగిన ఈ పేలుడులో ముగ్గురు మరణించగా, సుమారు 200 మందికిపైగా గాయాలపాలయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికార ప్రతినిధి ఐజాక్ మున్వర్ తెలిపారు. నైరోబీలోని ఎంబాకాసిలోని స్కైలైన్ ఎస్టేట్ సమీపంలో కంటైనర్ కంపెనీలో పేలుడు జరిగింది. దీంతో చుట్టుపక్కల ప్రాంతమంతా మంటలు వ్యాపించాయి.

గ్యాస్ కంటెయినర్‌లతో లోడైన ట్రక్కు పేలడంతో దుస్తులకు సంబంధించిన గొడౌన్‌లో మంటలు చెలరేగాయి. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రమాదం తీవ్రతకు కంపెనీకి చెందిన రెండు భవనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అనేక అపార్ట్‌మెంట్ సముదాయాలకు మంటలు వ్యాపించాయి. పలు వాహనాలు, నివాసాలు దగ్ధమయ్యాయి. వందల సంఖ్యలో గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-380009.
శాఖా కార్యాలయం: #76-8-10/1, ఫ్లాట్ నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012.

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(13) తో చదువుతూ యు/ఎస్ 13(2) నోటీసు.

మీరు, కింద పేర్కొన్న రుణగ్రహీత/ తనఖాదారుకి, కంపెనీ మీకు వ్యతిరేకంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు రిజిస్టర్డ్ పోస్ట్ యాక్ ద్వారా మీకు చట్టంలోని 13(2) కింద నోటీసు పంపబడిందని మీకు తెలియజేస్తున్నాము. రుణగ్రహీతల బకాయిలు అందచేయబడలేదు. అందువవల్ల మీరు నోటీసు తీసుకుని, ఈ పబ్లికేషన్ తేదీ నుండి 60 రోజులలోపు వడ్డీతోపాటు పేర్కొన్న ఖాతాకు వ్యతిరేకంగా పేర్కొన్న బకాయి రుణ మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరుతున్నారు. లేని పక్షంలో చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) కింద కంపెనీ మీ పై చర్య తీసుకుంటుంది. పేర్కొన్న సెక్యూరిటీని వడ్డీలు మరియు ఖర్చులతో దాని బకాయిలను గ్రహించడం ద్వారా కంపెనీకి అందుబాటులో ఉన్న మరే ఇతర నివారణకు పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు అందించబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

క్ర.సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల పేర్లు	లోన్ ఎకౌంట్ నెం.	ఎన్‌పిఏ తేది మరియు డిమాండ్ నోటీసు తేదీ	రూ./ ప్రకారం బాకాయి మొత్తం
1	**1. శ్రీలక్ష్మి జనరల్ స్టోర్స్,** డో.నం.15-1-61, మార్కెట్ ఏరియా, వార్డు 20, మున్సిపల్ భవనం ఎదురు, తెనాలి-522201, ఆంధ్రప్రదేశ్. **ఇక్కడ కూడా :** వార్డు నం.3, బ్లాక్ నం.1, టి.ఎస్.నం.308, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, ఒకటవ అంతస్తు, తెనాలి ఇ- దిస్ మరియు గౌరీ శంకరరావు, ప్రొప్రైటర్. ఎన్-ఎమ్ రోడ్డు, ఎస్-టిహెచ్, తెనాలి-522201. **2. సుబ్బారావు అద్దేపల్లి,** డో.నం.15-6-9, కోటి రెడ్డి ఫ్యాక్టరీ రోడ్డు, మున్సిపాలిటీ భవనం, మార్కెట్ ఏరియా, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202. **3. రాజేశ్వరి అద్దేపల్లి,** డో.నం.15-6-9, కోటి రెడ్డి ఫ్యాక్టరీ, రోడ్డు మున్సిపాలిటీ భవనం, మార్కెట్ ఏరియా, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202. **4. శ్రీనివాసరావు అద్దేపల్లి,** డో.నం.15-6-9, కోటి రెడ్డి ఫ్యాక్టరీ రోడ్డు, మున్సిపాలిటీ భవనం, మార్కెట్ ఏరియా, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202. **5. మహేష్‌బాబు అద్దేపల్లి,** డో.నం.15-6-9, కోటి రెడ్డి ఫ్యాక్టరీ రోడ్డు, మున్సిపాలిటీ భవనం, మార్కెట్ ఏరియా, తెనాలి, ఆంధ్రప్రదేశ్-522202.	12084931	ఎన్‌పిఏ తేది : 02.01.2024 డిమాండ్ నోటీసు తేది : 15.01.2024	రూ.18,16,866.40/- 10-01-2024 నాటికి మరియు భవిష్యత్ మరియు ఒప్పంద వడ్డీ వాస్తవికత వరకు కలిసి యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు మరియు ఛార్జీలు మొదలైనవి.

సెక్యూరిటీల షెడ్యూల్ : తెనాలి మార్కెట్ ఏరియా వద్ద ఉన్న టి.ఎస్.నం.308, బ్లాక్ నం.1, వార్డు నం.3, డో.నం.15-1-61 మరియు అన్నీ సౌలభ్య హక్కులతో పాటు మరియు ఇతర హక్కులు మరియు పేర్కొన్న ఫ్లాట్లకు సంబంధించి ఆసక్తి, ఆ ఫ్లాట్ల క్రింది విధమైన హద్దులు : గ్రౌండ్ ఫ్లోర్ యొక్క కొలిచే బిల్డప్ జీఎఫ్ 236 చ.అ.లు. మరియు ఎఫ్ఎఫ్ 236 చ.అ.లు. + పై షెడ్యూల్ 1 లో వివరాలలో వివరించిన సదరు ఫ్లాట్ పై నిర్మించబడిన అప్పర్ ఫ్లోర్లతో కలిపి ఏరియాలు మరియు పేర్కొన్న భవనాలకు అందుబాటులో ఉన్న ప్రాంతాలు మరియు సౌకర్యాలు మరియు ఏ భవనాలు మరియు క్రింది విధమైన హద్దులు : తేది : 25.08.2004, గౌరవ విభజన డీడ్ 4677/2004 లో బి-షెడ్యూల్ 1వ అంశం క్రింద ఫ్లాట్ స్ట్రిప్ లో ఆసక్తితో కలిపి పేర్కొన్న ఫ్లాట్లకు అప్రోచ్ రోడ్డు మరియు ఉపయోగించే కొలత 27.7 చ.గ.లు. **ఉత్తరం :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం :** ఈ ఆస్తి గోడ వైపు ఎమ్.నాగరత్నం మొదలైనవారి ఆస్తి, **తూర్పు :** ఈ ఆస్తి మరియు గౌరీ శంకరరావు ఆస్తి మధ్య ఉమ్మడి గోడ, **పడమర :** ఈ ఆస్తి మరియు తవ్వా శ్యామ్ ప్రసాదరావు ఆస్తి మధ్య ఉమ్మడి గోడ.

తేది: 02.02.2024, ప్రదేశం: గుంటూరు జిల్లా సం/-అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

ICICI Bank **శాఖ కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం:	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేర్లు (లోన్ ఎకౌంట్ నెంబరు) మరియు చిరునామా	సెక్యూర్డ్ అసెట్స్/అమలు చేయబడిన అసెట్స్ ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	శాఖమూరి శ్రీనివాసరావు/లలిత కుమారి శాఖమూరి/ఫ్లాట్ నం.402 సుభం రెసిడెన్సీ కళ్యాణి రోడ్డు 2వ క్రాస్ రోడ్డు కొరిటేపాడు గుంటూరు-522007/ LBGTR00002425504/ LBGTR00002425507	గుంటూరు జిల్లా, కొరిటేపాడు ఉపజిల్లా, కొరిటేపాడు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ డో.నం.23, ఎసి. 7-66 సెంట్లు., టౌన్ సర్వేయర్, గుంటూరు ద్వారా జారీ చేయబడిన సర్టిఫికేట్ ప్రకారం కొరిటేపాడు గ్రామం యొక్క డో.నం.23/5 విస్తీర్ణం 405 చ.గ.లు. మరియు "శుభం రెసిడెన్సీ" ఉన్న హద్దులు : తూర్పు : ముప్పవరపు సీతారావమ్మకు చెందిన ఆస్తి 48-0, దక్షిణం : బిషప్ బంగ్లా కాంపౌండ్ గోడ 76-0", పడమర : 30' వెడల్పు మున్సిపల్ రోడ్డు 48-0", ఉత్తరం : పెనుమల్లి అన్నమ్మకు చెందిన ఆస్తి 76-0". ఈ సరిహద్దుల సైట్ విస్తీర్ణం 405 చ.గ.లు. లేదా 339.00 చ.మీ.లు. మరియు సౌలభ్యాలతో పాటు అనుబంధాలు మొదలైనవి. షెడ్యూల్-బి : అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కొలత 45 చ.గ.లు. లేదా 37.62 చ.మీ.లు. మొత్తం సైట్ విస్తీర్ణం 405 చ.గ.లు. లేదా 339.00 చ.మీ.లు.తో పాటు పైన పేర్కొన్న సైట్ వాటా కొరకు నిర్మించబడిన "శుభం రెసిడెన్సీ" యొక్క మూడవ అంతస్తులో ఉన్న ఒక సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ బేరింగ్ నం.402 తో ప్లింత్ ఏరియా 1150 చ.అ.లు. (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా), ఉన్న హద్దులు : తూర్పు : గ్రౌండ్ లో ఓపెన్ ఏరియా, దక్షిణం : గ్రౌండ్ లో ఓపెన్ ఏరియా, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : గ్రౌండ్ లో ఓపెన్ ఏరియా. ఈ సరిహద్దుల పేర్కొన్న "శుభం రెసిడెన్సీ" యొక్క పైన స్టిల్ట్, గ్రౌండ్, ఒకటవ మరియు రెండవ అంతస్తు అనగా.. మూడవ అంతస్తులో ఉన్న ఒక సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నం.402 మరియు అన్నీ కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు సౌలభ్య హక్కులు, ఉపకరణాలు మొదలైనవి మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ కేటాయింపుతో సహా.	18.12.2023 Rs. 17,67,245.00/-	03/10/ 2023
2.	లీలా కృష్ణ చెటూరి/మాధవి గార్లపాటి/ 2602 బ్లాక్ 5 మై హోమ్ అవతార్ అపార్టుమెంట్, పుప్పలగూడ నర్సింగి హైదరాబాద్-500090 / LBGTR00002118758/ LBGTR00005480013	గుంటూరు జిల్లా మరియు పెద్దకాకాని సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని పెద్దకాకాని మండలం పరిధిలో నంబూరు గ్రామ పంచాయతీ, నంబూరు గ్రామంలో ఉన్న రెసిడెన్షియల్ సైట్ లో ఏర్పడిన ఒక ముక్క మొత్తం విస్తీర్ణం ఎసి.21.11 సెంట్లు. లేదా 102172.4 చ.గ.లు., ఆర్.ఎస్.నం.213/బి1లో ఎసి. 1.02 సెంట్లు. మరియు ఆర్.ఎస్.నం.213/ఎ1 లో ఎసి. 0.77 సెంట్లు., ఆర్.ఎస్.నం.216/2 లో ఎసి. 9.34 సెంట్లు., ఆర్.ఎస్.నం.217 లో ఎసి. 2.68 సెంట్లు., ఆర్.ఎస్.నం.214/1లో విస్తీర్ణం ఎసి. 7.30 సెంట్లు. మరియు క్రింది విధమైన సరిహద్దులు : ఉత్తరం, దక్షిణం, తూర్పు, పడమర ఒకటవ భాగం పార్టీ నం.2 కి చెందిన ఆస్తి కొంత మేరకు. ఒకటవ భాగం పార్టీ నం.2 కు చెందిన ఆస్తి కొంత మేరకు. నేషనల్ హైవే కొంత మేరకు మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్‌కు చెందిన సైట్. ఇతరుల స్థలం కొంత మేరకు మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్‌కి చెందిన సైట్. కంతేరు రోడ్డు కొంత మేరకు మరియు ఇతరుల స్థలం కొంత మేరకు మరియు ఒకటి యొక్క పార్టీ నం.2 కు చెందిన ఆస్తి కొంత మేరకు. షెడ్యూల్-"బి" గుంటూరు జిల్లా, పెద్దకాకాని సబ్ రిజిస్ట్రార్స్ పరిధిలోని పెద్దకాకాని మండలం పరిధిలో నంబూరు గ్రామ పంచాయతీ, నంబూరు గ్రామంలో ఉన్న ఆర్.ఎస్.నం.213/ఎ1 మరియు 213/బి1, 214/1, 217, 216/2 లో వాల్నట్ బ్లాక్ యొక్క ఆ అపార్ట్‌మెంట్‌లోని 10వ అంతస్తులో యూనిట్ నం.1019 బిల్డప్ ఏరియా 1279 తో కలిపి స్థలం అవిభక్త వాటా 18.50 చ.గ.లు. బయట ఎసి. 21.11 సెంట్లు. పార్కింగ్ స్పేస్ నం.ఎమ్‌పిటిడబ్ల్యు సెల్లార్ ఫ్యామిలీ నం.988-989 పార్కింగ్ ఏరియా 268 చ.అ.లు. మరియు హద్దులు : ఉత్తరం : యూనిట్ నం.1018 ఆ తర్వాత ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై.	30.12.2023 Rs. 26,22,085.00/-	09/10/ 2023
3.	లంకోజి వెంకట రాఘవేంద్ర/లంకోజి కోటయ్య/లంకోజి నాంచారయ్య/ డో.నం.22-5/1 ఖాజి పేట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ కొలకలూరు పోస్ట్, ఖాజీపేట గుంటూరు-522001/ LBTEN00005205719/ LBTEN00005371846	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం గుంటూరు జిల్లా, తెనాలి సబ్ రిజిస్ట్రీ, కొలకలూరు లో కవర్ చేయబడిన ఆర్‌సిసి భవనం విస్తీర్ణం 384 చ.గ.లు. బయట 321.07 చ.మీ.లు. ఉన్న హద్దులు : ఉత్తరం : తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు ఆస్తి, దక్షిణం : పసుపులేటి అంజమ్మ ఆస్తి 52 అ.లు., తూర్పు : నడక రోడ్డు 72 అ.లు., పడమర : కాలువ.	22.12.2023 Rs. 18,74,769.00/-	03/09/ 2023
4.	షేక్. హుమాయున్ బాష/షేక్.ఫరీదా బేగం/డో.నం.16-4-218 జంగా వారి వీధి గాంధీ విగ్రహం వద్ద కుమ్మరి బజార్ పాత గుంటూరు గుంటూరు-522001/ LBGTR00001730667	(లోను డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన కవర్ చేయబడిన డో.నం.16-4-149, బ్లాక్ నం.5, పాత వార్డు నం.6, సర్వే నం.225, టి.ఎస్.నం.225, మూల్యాంకనం నం.21317, జండావారి వీధి, పాత గుంటూరు, జండాచెట్టు వీధి, గుంటూరు-522001 (కొలిచే ఏరియా యొక్క కొలిచే ఏరియా 150 చ.గ.లు. లేదా 125.42 చ.మీ.లు. ఉత్తరం : వడ్డె చలపతిరావు ఆస్తి గోడ-42 అ.లు., దక్షిణం : బంతు బుచ్చి రెడ్డి ఆస్తి వైపు ద్వారా ఈ ఆస్తి దాబా గోడ-22 అ.లు., మరలా తూర్పు : అదే ఆస్తి-14 అ.లు. తూర్పు : జమ్ముల చిన్నమ్మ ఆస్తి మరియు ఈ ఆస్తి గోడ-19 అ.లు., పడమర : కొండ శశిరెడ్డి ఆస్తి మరియు ఈ ఆస్తి గోడ-5'6" మరియు అక్కడ నేరుగా ఉన్న రోడ్డు కొంత మేరకు మరియు వంగి ఉన్నది కొంత మేరకు మరియు మొత్తం సరిహద్దు-32 అ.లు.	15.09.2023 Rs. 20,53,331.00/-	29/02/ 2016

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 03 ఫిబ్రవరి, 2024 **అధీకృత అధికారి**
ప్రదేశం: విజయవాడ **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్**

GRIHUM HOUSING FINANCE
గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)
నమోదిత కార్యాలయం : 602, 6వ అంతస్తు, జీరో ఒన్ ఐటి పార్క్, ఎస్ఆర్.నం.79/1, ఘోర్పాడి, ముంధ్వా రోడ్డు, పూణె-411036. యూనిట్ యొక్క శాఖ : 2వ అంతస్తు, ఫ్లాట్ నం.16, డో.నం.40-6/2-16, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ఎదురు, మొగల్‌రాజపురం, విజయవాడ-520010.
ఇ-వేలం - విక్రయ నోటీసు
సర్ఫేసీ యాక్ట్ క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయం

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ది "యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ వేలం విక్రయ నోటీసు.
దిగువ వివరించిన స్థిరాస్తులు గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడిన పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 17 నవంబర్, 2023 నుండి గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది మరియు వాస్తవంలో జి ఇ మనీ హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ అన్‌లిమిటెడ్ కంపెనీ తో విలీనం చేయబడింది) (ఇకపై యాక్ట్ ప్రకారం "సెక్యూర్ క్రెడిటార్" గా సూచించబడుతుంది) కి తనఖా పెట్టబడ్డాయని రుణగ్రహీత/సహ రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ యాక్ట్ యొక్క 13(12) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను 05.03.2024న "ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది" ప్రాతిపదికన ఇ వేలం ద్వారా విక్రయించబడుతుంది. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నియమాల కొరకు ఇ-వేలం ప్లాట్‌ఫారం అందించిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com వద్ద సంప్రదించగలరని సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. దయచేసి జిహెచ్‌ఎఫ్‌ఎల్‌లు/సెక్యూర్డ్ క్రెడిటార్స్ అందించిన లింక్ వెబ్‌సైట్ అనగా. www.grihumhousing.com లో చూడగలరు.

క్ర. సం.	ప్రతిపాదన నం. ఖాతాదారు పేరు (ఎ)	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం (బి)	స్వాధీనత స్వభావం (సి)	ఆస్తి వివరణ (డి)	రిజర్వు ధర (ఇ)	ఇఎమ్‌డి (ఆర్‌పి 10 శాతం) (ఎఫ్)	ఇఎమ్‌డి సమర్పణ తేది (జి)	బిడ్ పెంపుదల (హెచ్)	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం (ఐ)	వేలం తేది మరియు సమయం (జె)	తెలిసిన భారాలు/ ఏదైనా కోర్టు కేసులు (కె)
1	లోన్ నం.: HL/0053/H/19/100039 & HL/0053/H/19/100040 కీర్తి భద్రయ్య (రుణగ్రహీత), కీర్తి మోహిని (సహ రుణగ్రహీత)	నోటీసు తేది : 07/10/2023, మొత్తం బకాయి : రూ.16,20,217.92/- (పదహారు లక్షల ఇరవై వేల రెండు వందల పదిహేడు రూపాయల తొంభై రెండు పైసలు మాత్రమే) 07/10/2023 నాటికి చెల్లింపుతో పాటు రియలైజేషన్ వరకు @ 15.80 శాతం వడ్డీ. మరియు రూ.2,27,936.79/- (రెండు లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల ముప్పై ఆరు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) 07/10/2023 నాటికి చెల్లింపుతో పాటు రియలైజేషన్ వరకు @ 15.80 శాతం వడ్డీ.	భౌతికం	శ్రీ పూజిత రెసిడెన్సీ గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నం.జిఎఫ్-1 కొలత 550 చ.అ.లు. మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఎస్‌వై.నం.66/7, సాయిబాబ గుడి వద్ద, కస్తూరి స్కూల్ రోడ్డు, ప్రసాదంపాడు పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం, విజయవాడ సిటీ కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521108.	రూ.16,84,375/- (పదహారు లక్షల ఎనభై నాలుగు వేల మూడు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)	రూ.1,68,437.5/- (ఒక లక్షా అరవై ఎనిమిది వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయల ఐదు పైసలు మాత్రమే)	04.03.2024, సా.5 గం. కి ముందు	10,000/-	27/02/2024 (11AM – 4PM)	05/03/2024 (11 AM- 2PM)	లేదు

ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు సెక్యూర్డ్ క్రెడిటార్ శాఖ మరియు వేలం ప్రాపర్టీలను సందర్శించి, తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏదైనా థర్డ్ పార్టీ ఆసక్తులను నిర్ధారించుకోవాలని మరియు బిడ్‌లను సమర్పించే ముందు అన్ని అంశాలలో తనను తాను/ఆమెను/తానే సంతృప్తి చెందాలని సూచించారు. ఆస్తి పన్నులు, విద్యుత్/నీటి బకాయిలు మరియు ఏవైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఏదైనా ఉంటే విజయవంతమైన బిడ్డర్ నిర్ధారించి చెల్లించాల్సిన ఆస్తికి జతచేయబడుతుంది.
ఆసక్తిగల బిడ్డర్లు తమను తాము పోర్టల్‌తో నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ముందుగానే పొందవలసి ఉంటుంది, ఇది వేలం సేవా ప్రదాత సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చిరునామా : ప్లాట్ నం.68, 3వ అంతస్తు, గుర్గావ్, హర్యాణా-122003 నుండి ఇ-బిడ్డింగ్‌కు తప్పనిసరి. హెల్ప్ లైన్ నం.:7291981124,25,26 సపోర్ట్ ఇ మెయిల్ ఐడి : Support@bankeauctions.com సంప్రదించాల్సిన వ్యక్తి : వినోద్ చౌహాన్, ఇ మెయిల్ ఐడి : delhi@c1india.com సంప్రదించాల్సిన నం.: 9813887931 కాబోయే బిడ్డర్లు వారి నుండి మాత్రమే ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చని దయచేసి గమనించండి. ఉద్దేశించిన కొనుగోలుదారు/బిడ్‌దారు "పూనావల్ల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్", బ్యాంక్-ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ఖాతాలో ఎన్‌ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా బయానా (ఇఎమ్‌డి) మొత్తాన్ని సమర్పించాలి. ఖాతా సంఖ్య-000651000460 మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్- ICIC0000006, 20, ఆర్.ఎన్. ముఖర్జీ రోడ్- కోల్‌కతా-700001 ఏదైనా జాతీయం చేయబడిన లేదా షెడ్యూల్ చేయబడిన బ్యాంకులో 04/03/2024న లేదా అంతకు ముందు డ్రా చేయబడింది మరియు https://www.bankeauctions.com వద్ద తమ పేరు నమోదు చేయించుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు సర్వీస్ సర్వీస్ ప్రొవైడర్ నుండి ఇ వేలం శిక్షణ పొందండి. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న తర్వాత, కొనుగోలుదారు/బిడ్‌దారు కింది పత్రాల కాపీలను అప్‌లోడ్ చేసి, ఇ మెయిల్ పంపి స్వీయ-ధృవీకరించిన హార్డ్ కాపీని పొందవలసి ఉంటుంది చిరునామా- 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.16, డో.నం.40-6 /2-16 ఎదురు, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ మొగల్రాజపురం, విజయవాడ 520010 మొబైల్ నెం. +91 8588802671 మరియు +91 9567626050 ఇ-మెయిల్ rahul.r1 @poonawallahousing.com
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద రుణగ్రహీత/సహ రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు)కు 30 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి.

తేది : 03.02.2024, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది)

వెయిట్ లిఫ్టింగ్‌లో నీరజకు కాంస్య పతకం

ప్రజాశక్తి- విజయనగరం టౌన్
స్థానిక తోటపాలెంలోగల సత్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న కొండవెలగాడ గ్రామానికి చెందిన నీరజ ఇటీవల అరుణాచలప్రదేశ్ లో జరిగిన యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 40 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించింది. చెన్నై, తమిళనాడులో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో 40 కేజీల విభాగంలో కూడా కాంస్య పతకం కైవసం చేసుకుంది.

గవర్నర్‌ను కలిసిన జెఎన్‌టియు, ఎస్‌కెయు విసిలు

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్ శ్రీనివాసరావు, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీ విసి కె.హుస్సేన్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో వేర్వేరుగా గవర్నర్ జస్టిస్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో రిజిస్ట్రార్ సి.శశిధర్ ఉన్నారు.

16న రథసప్తమి ఉత్సవాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్
ఈ నెల 16న అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇఒ) వి.హరి సూర్యప్రకాష్ తెలిపారు. రథసప్తమి ఏర్పాట్లపై ఆలయంలోని సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.

ఈ నెల 15న అర్ధరాత్రి నుంచి వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో క్యూలైన్లు, వచ్చే యాత్రికులకు తాగునీరు, ఆహారం, పిల్లలకు పాలు, వైద్య సేవలు, విద్యుద్దీపాలంకరణ, ఇంద్ర పుష్కరిణి వద్ద స్నానఘట్టాలు, దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన తాత్కాలిక షెడ్ల ఏర్పాటు, పార్కింగ్, వివిఐపిల తాకిడి, దాతల ప్రవేశ ఏర్పాట్లు, ప్రసాదం విక్రయ కౌంటర్ల నిర్వహణ, క్షీరాభిషేకం, పలు అలంకరణ సేవల నిర్వహణ తదితర అంశాలపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ ఏటా రథసప్తమి వేడుకలకు యాత్రికుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

అనంతలో శింగనమల సెగ

- వైసిపి అసమ్మతి నేతల సమావేశం
- అభ్యర్థిపై నిరసనాగ్రహం
- మార్చకుంటే ఓడిస్తామంటూ ప్రకటన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి
శింగనమల వైసిపిలో అసమ్మతి సెగలు రాజుకున్నాయి. తాజాగా ప్రకటించిన అభ్యర్థి వీరాంజినేయులును మార్చాలంటూ వ్యతిరేక వర్గం అనంతపురం నగరంలో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల నుంచి నాయకులు పాల్గొనడం చర్చనీయాంశమవుతోంది. ఎన్నికల నేపథ్యంలో వైసిపి కొత్త సమన్వయకర్తలను నియమిస్తూ వస్తోంది. ఇందులో భాగంగా శింగనమల సిట్టింగు ఎమ్మెల్యేగానున్న జొన్నలగడ్డ పద్మావతిని కాదని కొత్త సమన్వయకర్తను నియమించారు. అయితే ఈ సమన్వయకర్త ఏనాడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వాపోతున్నారు. ఆయన సిట్టింగు ఎమ్మెల్యే పద్మావతికి సంబంధించిన కళాశాలలో ఒక ఉద్యోగి అని చెబుతున్నారు. సీటు మార్పు చేసే క్రమంలో కొత్త అభ్యర్థిని సూచించాలని అధిష్టానం సూచన మేరకు పద్మావతి, ఆమె భర్త ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి తమ కళాశాలలో పనిచేసే ఉద్యోగిని సమన్వయకర్తగా నియమించారని ఆరోపిస్తున్నారు. ఆయనను మార్చకపోతే పార్టీకి ఓటమి తప్పదని బాహాటంగానే చెబుతున్నారు. ఈ వ్యతిరేక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యామిని బాల, ఎస్‌సి సెల్ నాయకులు చామలూరు రాజగోపాల్, మిద్దె కుళ్లాయప్పలతోపాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డిపై అనేక ఆరోపణలు చేశారు. అధికారంలో ఉండగా ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ ఓటమి చెందిందని వ్యతిరేక సమావేశంలో అన్నారు. ఆయనపై వ్యతిరేకత ఉండటంతోనే అధిష్టానం సీటు మార్చాలని చూసిందన్నారు. పార్టీ కోసం అనేక ఏళ్లుగా పనిచేసిన వారిని కాదని కొత్త వారికివ్వడం సరైంది కాదని అన్నారు. తప్పకుండా మార్చాలని పట్టుబట్టారు. మార్చకపోతే పార్టీ ఓటమి తప్పదని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా ఇక్కడ విజయం సాధించే పార్టీనే రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తుందంటున్నారు. అందుకే మంచి అభ్యర్థిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థిని ప్రకటించినప్పటి నుంచి నెలకొన్న అసమ్మతి శుక్రవారం నాడు ఒక్కసారిగా బహిర్గతం కావడం ఆ పార్టీలోనే కాకుండా జిల్లాలోనే చర్చనీయాంశమవుతోంది. ఇది వరకే అభ్యర్థిత్వం సరిగాలేదని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి కూడా ఇటీవల జిల్లాకు వచ్చిన సందర్భంలో ఒక ఎమ్మెల్యే తీసుకెళ్లినట్టు సమాచారం. ఇప్పుడు అసమ్మతి బాహాటంగా రావడంతో ఏమి జరుగుతుందోనన్న అసక్తి వైసిపిలో నెలకొంది. కొత్త సమన్వయకర్త వీరాంజినేయులు, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, సలహదారు సాంబశివారెడ్డి మాత్రం ఇవేవీ పట్టించుకుంటున్న దాఖలాల్లేవు. ఒకవైపు అసమ్మతి రాగం వినపడుతున్నా మరోవైపు వారు మాత్రం బుక్కరాయసముద్రం మండలంలో పర్యటన జరిపారు. కొత్త అభ్యర్థిని గెలిపించాలని, అందుకు నాయకులు కలసిరావాలని వారు తమ పర్యటనలో పిలుపునిచ్చారు. అసమ్మతి నేతలను బుజ్జగించే చర్యలేవి ప్రభుత్వ సలహదారు సాంబశివారెడ్డి చేపడుతున్న దాఖలాలు కనిపించడం లేదు. అసమ్మతిని పార్టీ అధిష్టానం ఏ మేరకు చల్లారుస్తుందన్నది చూడాల్సుంది.

ఒకేరోజు రెండు పాఠశాలలకు తాళాలు

శ్రీకాకుళం జిల్లాలో ఒక పాఠశాలకు విద్యార్థులతో సర్పంచ్ తాళాలు వేయించగా, శ్రీసత్యసాయి జిల్లాలో మరో పాఠశాలకు సర్పంచ్ భర్త తాళాలు వేశారు. అధికారులతో జోక్యం చేసుకొని సర్ది చెప్పడంతో పాఠశాలలు తెరుచుకున్నాయి. ఈ రెండు ఘటనలూ శుక్రవారం చోటు చేసుకున్నాయి.

అక్కడ అలా...

- పోలీసులకు ఫిర్యాదు చేసిన హెచ్ఎం

ప్రజాశక్తి- ఆమదాలవలస (శ్రీకాకుళం జిల్లా)
శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం వెదుళ్లవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం పాఠశాల ఆవరణలో ఉపాధి హామీ కింద కూలీలు జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నారు. ఈ సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుడుమూరు ఈశ్వరరావు, సర్పంచ్ చిలకలపల్లి సుదర్శనరావు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో, పాఠశాల ప్రధాన గేటుకు, తరగతి గదులకు సర్పంచ్ సుదర్శనరావు విద్యార్థులతో తాళాలు వేయించారు.

దీనిపై వెంటనే ప్రధానోపాధ్యాయుడు సెల్‌ఫోన్లో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసు సిబ్బంది గ్రామానికి చేరుకొని పాఠశాలలో జరిగిన వివాదాన్ని తెలుసుకొని సర్పంచ్, ప్రధానోపాధ్యాయుడుకు సర్దిచెప్పి సమస్యను పరిష్కరించారు. తాళాలను తీయించారు. అనంతరం విద్యార్థులు ఈ హెచ్ఎం తమకు వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సంఘనపై హెచ్ఎం

సర్పంచ్ సుదర్శనరావుకు సర్దిచెప్పున్న పోలీసులు

మాట్లాడుతూ నాడు-నేడు ఫేజ్-2 కింద పాఠశాల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని, నిర్మాణాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేకపోవడంతో తాను అభ్యంతరం తెలిపానని అన్నారు. అధికార పార్టీ నాయకులు చేసిన పనులకు చెక్కులపై సంతకాలు చేయాలని పలుమార్లు ఒత్తిడి తెచ్చినా... తాను లొంగలేదని, ఈ విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. దీంతో, పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, అప్పటి సంఘటనలను మనసులో పెట్టుకొని తనని వేధిస్తున్నారని అన్నారు. పాఠశాలలో నిబంధనలను అనుసరించి కచ్చితత్వంతో తాను పనిచేయడంతో తనపై కక్ష పెట్టుకున్నారని అన్నారు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు ఫిర్యాదును స్వీకరించలేదని, అందుకనే రిజిస్టర్డ్ పోస్టులో ఫిర్యాదును పంపిస్తున్నానని తెలిపారు.

ఇక్కడ ఇలా...

- మధ్యాహ్న భోజన ఏజెన్సీ మార్పుపై ఆగ్రహం

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్
కొత్తచెరువు మండల పరిధిలోని వంగంపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ వివాదం నెలకొంది. ఈ వివాదంతో ఏకంగా సర్పంచి భర్త శుక్రవారం నాడు ఉపాధ్యాయులు, విద్యార్థులను బయటకు పంపి పాఠశాలకు తాళం వేశారు. దీంతో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామస్తులు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... వంగంపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహించే వారు వారికి గిట్టుబాటు కాలేదని దానిని ఇటీవల వదిలేశారు. విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో ఉపాధ్యాయులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అదే గ్రామానికి చెందిన మరకొరికి ఏజెన్సీ బాధ్యతలను అప్పగించారు. తనకు తెలియకుండా ఏజెన్సీని ఎలా మారుస్తారంటూ ఈ విషయంపై గ్రామ సర్పంచి భర్త, వైసిపి నాయకుడు శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై శుక్రవారం ఉదయం పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులతో మాట్లాడారు. తనకు తెలియకుండా ఏజెన్సీని మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థులను బయటకు పంపి పాఠశాలకు తాళం వేశారు. ఎంఇఒ జయచంద్ర పాఠశాల వద్దకెళ్లి ఉపాధ్యాయులు, గ్రామస్తులతో మాట్లాడి సర్పంచికి సర్దిచెప్పి పాఠశాలను యథావిధిగా తెరిపించారు. కాగా సర్పంచి భర్త సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించకోకుండా ఇలా పాఠశాలకు తాళం వేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

జంట ఏనుగుల స్వైర విహారం

- పేగలవారిపల్లె అటవీ ప్రాంతంలో సంచారం
- భయాందోళనలో పరివాహ ప్రాంత రైతులు

ప్రజాశక్తి-సోమల: చిత్తూరు జిల్లా సోమల మండలంలోని తమ్మినాయునిపల్లి పంచాయతీ పేయగలవారిపల్లె అటవీ ప్రాంతంలో జంట ఏనుగులు శుక్రవారం సాయంత్రం సంచరించాయి. అటుగా వెలుతున్న గొర్రెల కాపరులు, రైతులు గుర్తించి అటవీ సిబ్బందికి తెలియజేశారు. ఇరికిపెంట చెన్నపట్నం చెరువు మొరవ వద్ద పలువురు రైతులకు చెందిన పంటలపై దాడి చేశాయి. వారు టపాసులు పేలుస్తూ వాటిని అడవిలోకి తరిమెందుకు ప్రయత్నించగా అవి బంగ్ల(పార్వతినగర్) గ్రామ సమీపం నుండి మేటిమంద అటవీ ప్రాంతానికి వెళ్లిన సంగతి తెలిసిందే. అవే జంట ఏనుగులు శుక్రవారం ఎలాంటి పంట నష్టము కలుగజేయకున్నా పేగలవారిపల్లి అటవీ సమీప రైతుల భూముల వద్ద సంచరిస్తూ కనిపించాయి. వాటిని అడవిలోనికి తరిమేందుకు ప్రయత్నించగా అవి కందూరు-మదనపల్లె ప్రధాన రహదారిని దాటి నిమ్మనపల్లె మార్గం గుండా వెళ్లినట్లు సమాచారం. ఇదివరకు ఎప్పుడూ ఈ ప్రాంతంలో ఏనుగులు సంచరించిన ఆనవాళ్లు లేవని, ఏది ఏమైనా ఈ ప్రాంత ప్రజలు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

వైద్యారోగ్యశాఖలో ఇద్దరు సూపరింటెండెంట్లు సస్పెన్షన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్
శ్రీకాకుళం జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి కార్యాలయ సూపరింటెండెంట్లు భాస్కర్ కుమార్, శ్రీనివాసాచార్యులను సస్పెండ్ చేస్తూ వైద్యారోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ నియామకాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, వైద్యారోగ్యశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ భాస్కర్ కుమార్, అప్పుడు సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసాచార్యులు ప్రమేయంపై ఆరోపణలు వచ్చాయి. దీంతో, అప్పటి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ వీరిని సస్పెండ్ చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బొడ్డేపల్లి మీనాక్షికి సిఫార్సు చేశారు. ఆ మేరకు రీజనల్ డైరెక్టర్‌కు లేఖ రాయడంతో వీరిద్దరినీ సస్పెండ్ చేస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. వైద్యారోగ్యశాఖ పరిధిలో 32 మంది హెల్త్ అసిస్టెంట్లను గతేడాది ఆగస్టు నుంచి సెప్టెంబరులోపు నియమించారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు వీరి నియామ కాలు చేపట్టారు. వీరికి పోస్టింగ్‌లు ఇవ్వడానికి సూపరింటెం డెంట్ భాస్కర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి ప్రస్తుతం ఉద్యోగో న్నతిపై ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసాచార్యులు అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.

రూ.4.59 కోట్ల నగదు స్వాధీనం

ప్రజాశక్తి వెల్దుర్తి, కృష్ణగిరి
అక్రమంగా ప్రయివేటు ట్రావెల్ బస్సులో తరలిస్తున్న బంగారు, వెండి, రూ.4.59 కోట్ల నగదును వెల్దురి పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. వెల్దుర్తి సర్కిల్ పోలీసుల తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్‌పి కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి కృష్ణగిరి మండలం అమకుతాడు టోల్ ప్లాజా దగ్గర వెల్దుర్తి కృష్ణగిరి సర్కిల్ పోలీసుల తనిఖీలు నిర్వహిం చారు. హైదరాబాద్ నుంచి కోయంబత్తూర్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులో నలుగురు వ్యక్తుల దగ్గర నుండి సుమారు రూ.నాలుగు కోట్ల 59 లక్షల నగదుతో పాటు భారీగా బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
నెం.34(22)/టి.ఓ/2023-24, **ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు** తేది : 29.01.2024
2023-24, సంగనకు ఇన్‌స్పెక్షన్ భవనాలు మరియు కోర్టు టాయిలెట్స్ మరమ్మత్తులు నిమిత్తం మొత్తం 2 పనులకు గాను అంచనా విలువ : రూ.53.65 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు తేది : 03.02.2024, సా.3గం. నుండి ఇతర వివరాలను ఇ మార్కెట్ ప్లేస్ **www.apeprocurement.gov.in** లో పొందవచ్చును. ఫోన్ నం.08672-252500.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) శాఖ, మచిలీపట్నం
DIPRNo.12747/CL/ADVT/1/1/2021-22

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం.399 నుండి 403/టిఓ/2023-24, తేది : 31.01.2024
కృష్ణాజిల్లాలో వివిధ గ్రాంట్ల క్రింద రూ.50.00 లక్షల అంచనా విలువతో రహదారులు మరియు భవనముల 5 పనుల కొరకు ఇ ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించడమైనది. బిడ్ డౌన్లోడ్ ప్రారంభ తేది : 06.02.2024 నుండి. తదుపరి వివరాలకు **www.tender.apeprocurement.gov.in** సందర్శించండి. ఫోన్ నం.9866062101.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పిఆర్ఐ డివిజన్, మచిలీపట్నం.
DIPRNo.12756/CL/ADVT/1/1/2021-22

జ్ఞానవాపి మసీదు కమిటీ పిటిషన్‌పై విచారణ వాయిదా

న్యూఢిల్లీ : జ్ఞానవాపి మసీదుపై వారణాసి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ అంజుమాన్ ఇంతేజామియా మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై అలహాబాద్ హైకోర్టు శుక్రవారం విచారణ వాయిదా వేసింది. ఫిబ్రవరి 6న విచారణ చేపట్టనున్నట్లు జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ ఈ ఆదేశాలు జారీ చేశారు. వారణాసి జిల్లా కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా మసీదు కమిటీ పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన సంగతి తెలిసిందే. హైకోర్టుకు వెళ్లాలని సూచించడంతో మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించింది.
వారణాసిలో బంద్ : జిల్లా కోర్టు ఆదేశాల తర్వాత వచ్చిన మొదటి శుక్రవారం నమాజ్ సందర్భంగా వారణాసి జిల్లాలో హై అలర్ట్ ప్రకటించారు. జిల్లావ్యాప్తంగా భారీగా పోలీసులను మోహరించారు. దుకాణాలతోపాటు ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతాలను మూసివేశారు. పొరుగు జిల్లాల నుండి అదనపు బలగాలను రప్పించినట్లు పోలీస్ కమిషనర్ అశోక్ జైన్ తెలిపారు. కాశీవిశ్వనాథ్ ధామ్, సమీప ప్రాంతాల్లో ర్యాపిడ్ పోలీస్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) దళాలను మోహరించామని చెప్పారు. వారణాసి కోర్టు ఆదేశాలను వ్యతిరేకిస్తూ జ్ఞానవాపి మసీదు కమిటీ శుక్రవారం బంద్‌కు పిలుపునిచ్చింది. దాల్మండి, నాయి సడక్, నాడేసర్, అర్దాల్ బజార్ ప్రాంతాలతోపాటు ముస్లిములు అధికంగా ఉండే మార్కెట్ ప్రాంతాల్లో బంద్ ప్రభావం కనిపించింది.

యుసిసి అమలుకు సిద్ధమైన ఉత్తరాఖండ్

డెహ్రాడూన్: వివాదాస్పద ఏకరూప పౌరస్మృతి (యుసిసి)ని అమలు చేసేందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం సిద్ధమైంది. యుసిసి ముసాయిదానుసిద్ధం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీ శుక్రవారం పత్రాన్ని సమర్పించినట్లు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. సుప్రీంకోర్టు మాజీ జడ్జి రంజన్ ప్రకాష్ దేశాయ్ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో 2022 మేలో ఓ కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఫిబ్రవరి 5 నుండి 8 వరకు నిర్వహించనున్న ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో ఈ తీర్మానాన్ని ఆమోదించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగినట్లు సమాచారం. ఈ ముసాయిదాను అసెంబ్లీలో ప్రవేశపెట్టే ముందు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది.

గోవులను వధించి ముస్లిం వ్యక్తి పైకి నెట్టే యత్నం

- యుపిలో బజరంగ్‌దళ్ నాయకుడి అరెస్టు

న్యూఢిల్లీ : గోవులను వధించి.. ముస్లిం వ్యక్తి పైకి ఆ నెపాన్ని నెట్టి.. తప్పుడు కేసులను బనా యించే యత్నం చేసిన బజరంగ్‌దళ్ నేతను ఉత్తర ప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. మొరాదాబాద్ జిల్లాలో మొత్తం నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అరెస్టయిన వారిలో ఒక వ్యక్తి షాహబుద్దీన్ ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ తతంగాన్ని అమలు పర్చటానికి బజరంగ్‌దళ్ నాయకుడు మోను బిష్ణోయ్, ఆయన అనుచరులు రమన్ చౌదరి, రాజీవ్ చౌదరిల సహాయాన్ని షాహబుద్దీన్ తీసుకున్నాడు. బిష్ణోయ్ బజరంగ్‌దళ్ మొరాదాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నాడు. ఈ విధంగా గోహత్యకు సంబంధించిన మొదటి ఘటన గతనెల 16న కన్వార్ పాత్‌లో జరిగింది. ఇది హిందూ యాత్రికులు అధికంగా ఉండే ప్రదేశం. గోవధ చట్టం కింద పోలీసులు ఆ సమయంలో కేసును సైతం నమోదు చేశారు. రెండో ఘటన గతనెల 29న జరిగింది. చెట్రామ్‌పూర్ గ్రామంలో గోవధ జరుగుతోందని పోలీసులకు సమాచారం అందింది. అక్కడకు వెళ్లిన పోలీసులకు ఒక ట్రాక్ ప్యాంట్‌లో ఒక ముస్లిం వ్యక్తి ఫోన్ నెంబర్, అతని ఫోటో ఉన్నది. దీన్ని బట్టి సదరు వ్యక్తిని విచారించిన పోలీసులకు అసలు విషయం స్పష్టమైంది. దీంతో నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అమెరికాలో జనవరిలోనే పదినెలల గరిష్టానికి "లే ఆఫ్స్"

వాషింగ్టన్ : అమెరికాలో జనవరి నెలలో ఉద్యోగుల తొలగింపులు రెండింతల కన్నా అధికమయ్యాయి. ఉద్యోగాల్లో కోతలు జనవరిలోనే పదినెలల గరిష్టానికి చేరాయి. 2024 జనవరిలో 82,307 మంది ఉద్యోగులను తొలగించారు. డిసెంబర్‌లోని 34,817 మందితో పోలిస్తే 136 శాతం పెరిగాయని ఛాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్ అవుట్ ప్లేస్‌మెంట్ సంస్థ గురువారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. వార్షిక ప్రాతిపదికన చూసినట్లైతే, ఉద్యోగ కోతలు గతేడాది జనవరి నుండి 20శాతం తగ్గాయి. ఆర్థికరంగంలో 23,238 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించగా, ఇది అంతకుముందు సంవత్సరం కంటే రెండింతలు అధికంగా వుంది. నిర్వహణ ఖర్చుల తగ్గింపులు, యాంత్రికీకరణ, కృత్రిమ మేథస్సు (ఎఐ) వంటి చర్యలతో ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఛాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రూ చాలెంజర్ తెలిపారు. జనవరి నెలలో ఆర్థిక, సాంకేతిక రంగాల్లో అధికంగా ఉద్యోగుల తొలగింపుల ప్రకటనలు వెలువడ్డాయని తెలిపారు. ప్లాంట్లు, యూనిట్ల మూసివేత, పునర్‌నిర్మాణ చర్యలతో ఈ ఉద్యోగాలపై కోత పడిందని పేర్కొన్నారు. అమెజాన్, అల్ఫాబెట్, మైక్రోసాఫ్ట్ వంటి అతిపెద్ద టెక్ సంస్థలు కూడా ఉద్యోగుల కోతలను ప్రకటించాయి.

నిధుల విడుదలలో కేంద్రం వివక్షను నిరసిస్తూ మమత ధర్నా

కోల్‌కతా : కేంద్ర పథకాలకు నిధులు మంజూరును నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం రెండు రోజుల ధర్నాను ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకంతో సహ అనేక పథకాలకు కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల నుంచి నిధులను నిలిపివేసిందని ఆమె విమర్శించారు. రెండేళ్ల నుంచి వేతనాలు నిలిపివేస్తే 21 లక్షల మంది ఉపాధి కార్మికులు ఎలా జీవిస్తారని ఆమె ప్రశ్నించారు. ఈ ధర్నాలో రాష్ట్ర మంత్రులు, టిఎంసి నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 13 వరకూ యువజన, కార్మిక, ఎస్‌సి, ఎస్‌టి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కొనసాగుతోందని టిఎంసి నాయకులు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచ్ (06830), డి.నెం.3-28-1914, 3వ అంతస్తు, 3వ లైన్, బృందావన్ గార్డెన్స్, క్రోమా షో రూమ్ పైన, గుంటూరు-522006.
ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం
ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు.బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని **"ఎక్కడ ఏలా ఉన్నదో అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమి ఉన్నదో అదే"** అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన వాహనముల లోన్ తాలూకు అసలు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఆన్‌లైన్ వేలమును ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత పేరు	వాహనము మోడల్	వాహనము నెం.	రిజర్వు ధర & ధరావత్తు
శ్రీ మేడిద అవినాష్, తండ్రి: బాబు రావు, డి.నెం.8-15-11, 2వ లైన్, మంగళదాస్ నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా-522001.	ASHOK LEYLAND, U-4019 TT BS IV, Gas Filling Truck, Colour White, Mfg : 2018	AP 07 TM 6962	రూ.17,50,000/- రూ.1,75,000/-
	ASHOK LEYLAND, U-4019 TT BS IV, Gas Filling Truck, Colour White, Mfg : 2018	AP 07 TM 6964	రూ.17,50,000/- రూ.1,75,000/-

ఇ-వేలం తేది మరియు సమయం:20-02-2024, సమయం ఉ॥ 12.00 గం.ల నుండి మధ్యాహ్నం గం.01.00 వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం : 19-02-2024, సా॥ 04.00 గం.ల వరకు
బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను **రూ.10,000/-లతో** గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.
నియమ నిబంధనలు : 1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర రెండు రోజులలోపు చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) **తేది.03.02.2024 నుండి 19.02.2024 న ఉ.10 గం.ల నుండి సా.4 గం.ల వరకు (బ్యాంకు పనిదినములలో)** వాహనములను తనిఖీ చేసుకోగలరు. వాహన తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. **డిప్యూటీ మేనేజర్: 76618 99995, 91003 48020 & రికవరీ ఏజెంట్: 8099041788/9912697993.** 5) ఇతర వివరములకు **అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, SME బ్రాంచ్ (06830), గుంటూరు** నందు మరియు ఇ-వేలం కొరకు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ మొబైల్ నెం.9948182222** నందు సంప్రదించవచ్చును. ధరావత్తును చెల్లించు బ్రాంచి పార్కింగ్ ఖాతా నెం. **39910190408, (IFSC: SBIN0006830).**
తేది : 02.02.2024 సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్
ప్రదేశం: గుంటూరు SBI,SME బ్రాంచి, గుంటూరు

బీహార్ 182ఆలౌట్

ఆంధ్రతో రంజీట్రోఫీ

పాట్నా: బీహార్‌తో జరుగుతున్న రంజీట్రోఫీ ఎలైట్ గ్రూప్-బిలో ఆంధ్రప్రదేశ్ జట్టు బౌలర్లు సత్తా చాటారు. శుక్రవారం నుంచి బీహార్‌తో ప్రారంభమైన రంజీ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆంధ్ర బౌలర్లు రాణించారు. గిరినాథ్ రెడ్డి(5/23)కి తోడు నితీశ్ కుమార్(2/50) బౌలింగ్‌లో మెరిసారు. దీంతో బీహార్‌ను తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 182పరుగులకే ఆలౌట్ చేశారు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ రాఘవేంద్ర(92), బిపేష్ సౌరభ్(19) మాత్రమే రాణించారు. పియూష్, సాకిబుల్, బాబుల్ డకౌట్ కాగా.. ఓపెనర్ బల్జీత్(2), వికెట్ కీపర్ నిగ్రోత్(16) రెండంకెల స్కోర్ చేశారు.
మిజోరాంను నిలువరించిన హైదరాబాద్..
ప్లేట్ గ్రూప్‌లో భాగంగా మిజోరాంతో జరుగుతున్న రంజీట్రోఫీ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు బౌలర్లు రాణించారు. రోహిత్ రాయుడు నాలుగు, కార్తికేయ రెండేసి వికెట్లతో రాణించడంతో మిజోరాం జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 199పరుగులకే ఆలౌట్ చేశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోయి 120 పరుగులు చేసింది.

సహారన్, సచిన్ సెంచరీలు

- సెమీస్‌కు భారత యువజట్టు
- ఐసిసి అండర్-19 వన్డే ప్రపంచకప్

జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతున్న అండర్-19 ప్రపంచకప్‌లో భారత యువ జట్టు మరోసారి భారీస్కోర్‌ను నమోదు చేసింది. బ్లూంఫోంటీన్‌లో నేపాల్ అండర్-19 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 297 పరుగులు చేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో ఇద్దరు బ్యాటర్లు సెంచరీలు చేయడం విశేషం. సచిన్ దాస్‌కి తోడు కెప్టెన్ ఉదయ్ సహారన్ సెంచరీలతో అదరగొట్టారు. సచిన్ దాస్ 101 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 116 పరుగులు చేయగా... ఉదయ్ సహారన్ 107బంతుల్లో 9ఫోర్లతో 100 పరుగులు చేసి అవుటయ్యాడు. ఆదర్శ్ సింగ్ 21, అర్షిన్ కులకర్ణి 18, ప్రియాన్షు మోలియా 19 పరుగులు చేశారు. నేపాల్ బౌలర్లలో గుల్షన్ ఝాకు మూడు, ఆకాశ్ చంద్‌కు ఒక వికెట్ దక్కాయి.

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్ అండర్-19 జట్టుకు శుభారంభం లభించింది. దీపక్-అర్జున్ కలిసి తొలి వికెట్‌కు 48పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరు ఔటయ్యాక కెప్టెన్ ఖనాల్(33) చివరి వరకు క్రీజ్‌లో ఉండేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో నేపాల్ జట్టు వరుసగా వికెట్లను కోల్పోయింది. 9వ వికెట్‌ను నేపాల్ జట్టు 38.5 ఓవర్‌లో 120పరుగుల వద్ద కోల్పోయింది. ఆ తర్వాత చివరి వికెట్‌కు ఆకాశ్(19), దుర్గేశ్(29) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా మాత్రమే ఆడారు. సౌమీ పాండేకు నాలుగు, అర్షిన్‌కు రెండు, లింబని, ఆరాధ్య శుక్లా, మురుగన్ అశ్విన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సచిన్ ధాస్‌కు లభించింది. ఈ గెలుపుతో భారత అండర్-19 జట్టు లీగ్, సూపర్-6 పోటీల్లో వరుసగా విజయాలతో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది.

ఇక దక్షిణాఫ్రికా జట్టు 119పరుగుల తేడాతో శ్రీలంకపై, ఆస్ట్రేలియా జట్టు 203పరుగుల తేడాతో వెస్టిండీస్‌పై గెలుపొందాయి.

స్కోర్‌బోర్డు..

ఇండియా(అండర్-19) ఇన్నింగ్స్: ఆదర్శ్ సింగ్ (సి)ఉత్తమ్ (బి)గుల్షన్ 21, అర్షిన్ కులకర్ణి (సి)ఉత్తమ్ (బి)ఆకాశ్ 18, ప్రియాన్షు మోలియా (రనౌట్) దీపక్/ఆకాశ్ 19, ఉదయ్ సహారన్ (సి)శుభాష్ (బి)గుల్షన్ 100, సచిన్ ధాస్ (సి)దీపక్ (బి)గుల్షన్ 116, ముషీర్ ఖాన్ (నాటౌట్) 9, అవనీశ్ (నాటౌట్) 0, అదనం 14. (50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 297పరుగులు. **వికెట్ల పతనం:** 1/26, 2/61, 3/62, 4/277, 5/295 **బౌలింగ్:** గుల్షన్ 10-0-56-3, దుర్గేశ్ గుప్తా 9-2-55-0, దీపేశ్ 10-0-46-0, ఆకాశ్ చంద్ 9-0-65-1, శుభాష్ భండారి 10-0-55-0, దేశ్ ఖనల్ 2-0-14-0

నేపాల్(అండర్-19) ఇన్నింగ్స్: దీపక్ (సి అండ్ బి)లింబని 22, అర్జున్ (బి)సౌమీ పాండే 26, ఉత్తమ్ (సి)ఆదర్శ్ (బి)సౌమీ పాండే 8, దేవ్ ఖనాల్ (బి)సౌమీ పాండే 33, బిషాల్ (సి)ఆదర్శ్ (బి)సౌమీ పాండే 1, దీపక్ డుమ్రీ (సి)ప్రియాన్షు (బి)ఆదర్శ్ 0, గుల్షన్ (బి)అర్షిన్ 1, దీపేశ్ (బి)మురుగన్ 0, సుభాష్ (సి)ఇన్నేష్ మహాజన్ 5, ఆకాశ్ (నాటౌట్) 19, దుర్గేశ్ (నాటౌట్) 29, అదనం 21. (50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 165పరుగులు. **వికెట్ల పతనం:** 1/48, 2/65, 3/71, 4/73, 5/74, 6/76, 7/77, 8/105, 9/120, 10/ **బౌలింగ్:** రాజ్ లింబని 8-1-26-1, ఆరాధ్య 10-0-32-1, సౌమీ పాండే 10-1-29-4, ముషీర్ ఖాన్ 9-2-30-0, అర్షిన్ 4-1-18-2, మురుగన్ అభిషేక్ 6-0-17-1, ఉదయ్ సహారన్ 1-1-0-0, ప్రియాన్షు 2-0-8-0

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम एक परिवार एक बैंक
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జోనల్ ఆఫీసు, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డోర్ నం.59ఎ-21-7/3, హై స్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఏపి-520007, టెలి: 0866-2431225.
డిమాండ్ నోటీసు
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సార్ఫసీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద) దిగువ రుణగ్రహీత యొక్క ఖాతాలు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గుంటూరు శాఖతో** ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి, దిగువ పేర్కొన్న తేదీలలో షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును బ్యాంకు జారీచేసింది. సంబంధితులందరికీ సమాచారం కొరకు ఈ బహిరంగ ప్రకటన ప్రచురించబడుచున్నది. దిగువ పేర్కొన్న రుణగ్రహీత/ హామీదారులు సంబంధిత వ్యక్తులచేత నిర్వహించిన పత్రాలు మరియు ఇతర ఒప్పందాలు క్రింద చెల్లించు తేదీ వరకు కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు సదరు తేదీ నాటికి బాకీగా దిగువ పేర్కొన్న మొత్తాలను డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గుంటూరు** బ్రాంచికి చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు ఒప్పందాలు మరియు పత్రాల క్రింద హామీగా రుణగ్రహీతల కొరకు, వారి పేర్లకు ఎదురుగా పేర్కొనబడిన సదరు ఆస్తులు **బ్యాంక్ మహారాష్ట్ర, గుంటూరు శాఖకు** చార్జ్‌చేయబడినవి.

క్ర.సం.	బ్రాంచి పేరు/ రుణగ్రహీత&సహ-రుణగ్రహీత పేరు & చిరునామా	బకాయి మొత్తాలు
1	బ్రాంచి పేరు: బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గుంటూరు శాఖ., రుణగ్రహీత& సహ-రుణగ్రహీత పేరు & చిరునామా: 1. శ్రీ అన్నా రామచంద్ర రావు (రుణగ్రహీత, మరణించారు) చిరునామా: ఇ.నం.22-5-167, మేదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ దగ్గర, గుంటూరు-522003. 2. శ్రీమతి అన్నా అనురాధ (రుణగ్రహీత & చట్టబద్ధ వారసులు) చిరునామా: ఇ.నం.22-5-167, మేదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ దగ్గర, గుంటూరు-522003. 3. శ్రీ అన్నా నితీష్ కుమార్ (చట్టబద్ధ వారసుడు) చిరునామా: ఇ.నం.22-5-167, మేదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ దగ్గర, గుంటూరు-522003. 4. శ్రీ అన్నా గిరి వెంకట దేవేశ్ (చట్టబద్ధ వారసుడు) చిరునామా: ఇ.నం.22-5-167, మేదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ దగ్గర, గుంటూరు-522003.	రూ.39,27,281/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ఇరువై ఏడు వేల రెండు వందల ఎనభై ఒకటి మాత్రమే) ప్లస్ 30.09.2023 నుండి వర్తించబడు రేటున 30.09.2023 నుండి వర్తించు లెక్కించని వడ్డీ/తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు& ఇతర చార్జీలు మొ॥నవి.
రుణం విధానం: ఇంటి రుణం కొరకు రూ.33,50,000/- (రూపాయలు ముప్పై మూడు లక్షల యాభై వేలు మాత్రమే) ఖాతా నం.60332703566.	డిమాండ్ నోటీసు: 20.01.2024	ఎన్‌పిఏ తేది: 30.09.2023

సెక్యూరిటీ వివరాలు: ప్రైమరీ: నివాస ఇంటి ఈక్విటేబుల్ తాకట్టు.
తాకట్టు పెట్టిన ఆస్తి వివరాలు: కొత్త అసెస్మెంట్ నం.44334, పాత అసెస్మెంట్ నం.11840/డి.ఎస్.తో ఉత్తరం వైపు 65.5/9చ.గ.ల విస్తీర్ణనకుగాను డోర్ నం.6-1-45తో మున్సిపల్ అసెస్మెంట్ నం.11840తో ఆస్తి యొక్క 165.5/9చ.గ.ల విస్తీర్ణంతో టి.ఎస్.నం.491, బ్లాక్ నం.9, మున్సిపల్ పాత వార్డు నం.3తో లొకాలిటీ లైన్ అరుండెల్‌పేట్-1,2/3కు చెందిన సూర్వేయెడ్ టౌన్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు జిల్లా, గుంటూరు, అరుండల్‌పేట్, 1వ లైన్ 2/3 లైన్లు, టి.ఎస్.నం.491, బ్లాక్ నం.9, మున్సిపల్ పాత వార్డు నం.3, డోర్ నం.6-1-45 వద్ద నివాసిత ఇంటి యొక్క ఈక్విటేబుల్ తాకట్టు. సరిహద్దులు: ఉత్తరం వైపు: 2వ లైన్ అరుండెల్‌పేట్: 10'-0", తూర్పు వైపు: వున్నవ మహాలక్ష్మికు చెందిన ఆస్తి: 29'0", పడమర వైపు: మజేటి గురువయ్య హై స్కూల్ గోడ: 43'0", దక్షిణం వైపు: ప్రేమ్‌చంద్ గౌతం జైన్‌కు చెందిన ఆస్తి: 15'-0", తిరిగి తూర్పు: శ్రీసాయిబాబా మందిరకు చెందిన ఆస్తి: 14'-0", తిరిగి ఉత్తరం: శ్రీసాయిబాబా మందిరకు చెందిన ఆస్తి: 6'-9"
ఈ సరిహద్దుల్లో దానిపై అప్పుర్టెనెన్స్‌తో డిపాజిట్స్‌తో సంబంధించిన డిపాజిట్స్, మున్సిపల్ నల్లాతో ఎలక్ట్రిక్ ఎస్.సి.నం.2140, ఆర్‌సిసి గ్రౌండ్ & మొదటి అంతస్తు దాబాతోపాటు 65.5/9చ.గ.లు లేదా 54.76చ.మీ.ల విస్తీర్ణపు నివాసిత సైటు.

సంబంధిత రుణగ్రహీతలు/హామీదారులు పై చెప్పినట్లుగా **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, రాజమండ్రి శాఖకు** చెల్లింపులుచేయుటలో విఫలం చెందినట్లైతే, **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, రాజమండ్రి శాఖ** వారు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించదు రూల్స్ పై సెక్యూర్డ్ అసెట్స్ పై చర్యలుతీసుకొనుట ప్రారంభించింది, సంబంధిత రు ణగ్రహీతలు/ హామీదారులు పూర్తి బాధ్యత పైననే షార్ఫసీ యాక్ట్ యొక్క నియమాలలో, సంబంధిత రుణగ్రహీతలు/ హామీదారులు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, రాజమండ్రి శాఖ** వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలలో బదిలీచేయలేరు. ఏవేని ఉలంఘనలు జరిగిన షార్ఫసీ యాక్ట్‌తో అనుసరించి, సంబంధిత వ్యక్తులకు శిక్ష లేదా జరిమానా మరియు రెండూను విధించబడు ఆస్కారం ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించు కొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలకు రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది. బట్వాడా కాకుండా వెనుదిరిగిన నోటీసులను క్రింది సంతకందారు నుండి సేకరించవచ్చును. ఈ నోటీసు ప్రచురించబడుచున్నది.
తేది: 03.02.2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
ప్రదేశం: గుంటూరు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గుంటూరు శాఖ.

ఓట్ల వేటలో అంకెల గారడీ...

- బడ్జెట్‌లో నిర్మలమ్మ మాయాజాలం
- తొమ్మిది నెలలు నత్తనడక... ఆపై కుందేలు పరుగు
- చివరి త్రైమాసికంలోనే అధిక ఖర్చు
- ఎన్నికల ప్రయత్నాల్లో తలమునకలు

సిపి చంద్రశేఖర్

మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లేచి నిలబడగానే అందరిలోనూ ఒకటే ఉత్కంఠ. బడ్జెట్ దేనిపై దృష్టి సారిస్తుందనే విషయంపై ఆతృత. ఇది ఓట్-ఆన్-అకౌంట్ మినహా మరేమీ కాబోదని కొందరు పెదవి విరిచారు కూడా. ఎందుకంటే ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఓ ప్రకటన చేస్తూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌నే ప్రవేశపెడుతుందని చెప్పారు. అంతేకాదు...ఎన్నికల్లో విజయంపై ధీమా కూడా వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమర్పిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత బడ్జెట్‌ను ఒకసారి పరిశీలిద్దాం....

న్యూఢిల్లీ : గడచిన పది సంవత్సరాల కాలంలో దేశాన్ని రెండు దఫాలు ఏలిన మోడీపై ప్రశంసల వర్షం కురిపించేలా బడ్జెట్ ప్రసంగం ఉంటుందని అందరూ భావించారు. బడ్జెట్ ప్రసంగం కొన్ని సంవత్సరాలుగా రెండు భాగాలుగా కొనసాగుతోంది. మొదటి భాగం ప్రభుత్వం ఇప్పటికే అవలంబించిన లేదా అవలంబించాల్సిన విధానాలను గురించి ఏకరువు పెడుతూ విసుగు పుట్టిస్తోంది. అయితే ఈ భాగంలో వనరుల సమీకరణ, కేటాయింపులు, అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాల ప్రస్తావనే ఉండదు. ఇది ఆందోళన కలిగించే విషయం. రాబోయే సంవత్సరానికి సంబంధించి ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా ఇదే తరహాలో ఉంది. ఈ బడ్జెట్ ప్రధానంగా సంక్షేమ పథకాలపై దృష్టి కేంద్రీకరించింది. గృహ వసతి నుండి ఆహారం వరకూ... ఈ పథకాలన్నీ ప్రధానమంత్రి రూపొందించినవే. ఇలాంటి పథకాలనే బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసినప్పుడు వాటిని 'తీపి బహుమతి' సంస్కృతికి ప్రతినిధులు అంటూ ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. అలాంటప్పుడు అవి కూడా బిజెపి ప్రభుత్వాలకు సంబంధించి తీపి బహుమతులే అవుతాయి కదా!



ప్రభుత్వ పనితీరును అంచనా వేయాలంటే...

బడ్జెట్‌లోని రెండో భాగం ద్రవ్యలోటు, జిడిపి నిష్పత్తులు వంటి అంశాలతో కూడి ఉంటుంది. మౌలిక సదుపాయాలు, సంక్షేమంపై పెట్టే ఖర్చును ఇందులో తెలియజేస్తారు. ద్రవ్యలోటును తగ్గిస్తామని, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమానికి అధిక నిధులు కేటాయిస్తామని హామీలు గుప్పిస్తారు. ప్రభుత్వ పనితీరును అంచనా వేయాలంటే రాబోయే సంవత్సరానికి చేయబోయే కేటాయింపులను కాకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జరిపిన కేటాయింపులు, చేసిన వాస్తవ వ్యయం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

ఇటీవలి కాలంలో ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెడుతున్న బడ్జెట్లను పరిశీలిస్తే ఆర్థిక సంవత్సరపు సవరించిన అంచనాలలో మార్చి 31 వరకూ పొడిగించిన ఆర్థిక సంవత్సరపు చివరి త్రైమాసికానికి సంబంధించిన అంచనాలను చేరుస్తున్నారు. కాబట్టి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి మూడు త్రైమాసికాలలో వివిధ పద్దుల కింద పెట్టిన వాస్తవ వ్యయపు అంచనాలనే పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉపాధి హామీకి కేటాయింపులు

కాగ్ అందించిన వివరాలను బడ్జెట్‌లో పూర్తి సంవత్సరానికి వేసిన అంచనాలతో పోల్చవచ్చు. ఉదాహరణకు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన అంచనాలనే తీసుకుందాం. వీటిలోనే ముఖ్యమైన గ్రామీణ ఉపాధి హామీ పథకం చేరి ఉంది. 2023-24 సంవత్సరపు బడ్జెట్ వ్యయం రూ.1,57,545 కోట్లతో పోలిస్తే సవరించిన అంచనాలను అధికంగా... అంటే రూ.1,71,069 కోట్లుగా చూపారు. పథకానికి సరిపడా నిధులు లేవని, వేతన బకాయిలు పేరుకుపోయాయని, వేతన చెల్లింపులను ఆధార్‌తో అనుసంధానం చేయకపోవడంతో జాబ్‌కార్డు ఉన్న వారిని పనుల నుండి మినహాయించారని... ఇలా ప్రభుత్వ రకరకాల కారణాలు చెబుతోంది. కానీ బడ్జెటరీ వ్యయంతో పోలిస్తే సవరించిన అంచనాలు అధికంగా ఉండడం గమనార్హం.

సవరించిన, బడ్జెట్‌లో కేటాయించిన వ్యయాలను పోలిస్తే వాస్తవంగా ఏం జరుగుతోందో అర్థమవుతుంది. 2021-22లో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు అయిన ఖర్చు రూ.198,468 కోట్లు. 2022-23లో ఈ వ్యయం రూ.190,806 కోట్లకు తగ్గిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమంపై సవరించిన అంచనా వ్యయం మరింత తగ్గింది (రూ.186,000 కోట్లు). తనది పేదల అనుకూల ప్రభుత్వమంటూ డాంబికాలు పలుకుతున్న ప్రభుత్వానికి ఈ గణాంకాలు చెంపపెట్టు వంటివి.

ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమంటే 2023 డిసెంబర్ వరకూ గ్రామీణాభివృద్ధి శాఖ రూ.1,07,912 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని కాగ్ నివేదిక తెలిపింది. సవరించిన అంచనాలలో చూపిన వ్యయంలో ఇది 63% మాత్రమే. దీనిని బట్టి అవగతమవుతున్నది ఏమంటే ఆర్థిక సంవత్సరపు అంచనా వ్యయంలో మూడో వంతు కంటే ఎక్కువ మొత్తం చివరి త్రైమాసికంలోనే జరుగుతోంది. అంటే మొదటి తొమ్మిది నెలలు నత్తనడక నడుస్తూ, చివర్లో కుందేలు మాదిరిగా పరిగెత్తడమన్న మాట.

వ్యవసాయ రంగానికి కేటాయింపులు

వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖకు సంబంధించి ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాలకు, 2023 డిసెంబర్ వరకూ జరిగిన వాస్తవ వ్యయానికి మధ్య తేడా మరింత ఎక్కువగా ఉంది. ఈ శాఖ కిందే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం-కిసాన్) పథకం ఉంది. 2023-24లో ఈ శాఖకు బడ్జెట్‌లో చూపిన వ్యయం రూ.21,15,532 కోట్లు. సవరించిన అంచనా రూ.21,16,789 కోట్లు. డిసెంబర్ వరకూ అయిన వాస్తవ ఖర్చు సవరించిన అంచనాలో 61% అని కాగ్ తెలిపింది. ఒక్క పీఎం-కిసాన్ పథకానికే 2021-22లో రూ.166,825 కోట్లు ఖర్చు చేయగా 2022-23లో అది రూ.58,254 కోట్లకు తగ్గిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.60,000 కోట్లు ఖర్చు చేయాలని బడ్జెట్‌లో లక్ష్యంగా నిర్దేశించారు. డిసెంబర్ వరకూ అయిన వాస్తవ ఖర్చుకు, బడ్జెట్‌లో సవరించిన అంచనాలకు మధ్య తేడాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఓట్లు రాల్చే రంగాల పైనే శ్రద్ధ

రైతులు, గ్రామీణ కార్మికులకు ప్రభుత్వం పెద్ద ఎత్తున మద్దతు ఇస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెబుతున్నారు. తన వాదనకు మద్దతుగా ఆమె సవరించిన వ్యయ అంచనాలను చూపారు. డిసెంబర్ వరకూ తక్కువ మొత్తంలో ఖర్చు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు దానిని వేగవంతం చేస్తోంది. దీని వెనుక ఎన్నికల ఎత్తుగడ ఉంది. ఏయే రంగాలపై డబ్బు ఎక్కువ ఖర్చు చేస్తే బిజెపికి ఓట్లు పడతాయో ఆ రంగాలపై ఇప్పుడు దృష్టి సారిస్తోంది. అయితే గ్రామీణ ఉపాధి హామీ పథకంపై చేసిన వ్యయాన్ని పరిశీలిస్తే వాక్చాతుర్యంతో వాస్తవ కేటాయింపులను మరుగు పరచవచ్చునని బిజెపి భావిస్తున్నట్లు కన్పిస్తోంది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద 80 కోట్ల మందికి ఆహార మద్దతు అందించేందుకు ఉచితంగా రేషన్ అందిస్తానని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ వాస్తవం ఏమిటి? ఆహార సబ్సిడీ రానురానూ తగ్గిపోతోంది. 2021-22లో రూ.12,88,60 కోట్లుగా ఉన్న ఆహార సబ్సిడీ 2023-24లో రూ.12,87,194 (సవరించిన అంచనా) కోట్లకు తగ్గుతోంది.

బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగానే వ్యయం చేస్తున్నామని చెబుతూనే ద్రవ్యలోటును జిడిపిలో 5.8%గా ఉంచుతామని ఆర్థిక మంత్రి చెప్పారు. ఇది బడ్జెట్ స్థాయి కంటే కొంచెం తక్కువ. తద్వారా ద్రవ్య మార్కెట్లను సంతోషపెట్టేందుకు నిర్మలమ్మ శతవిధాలా ప్రయత్నించారు. ఈ ఎత్తుగడలు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి ఓట్లు కురిపించి, కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించడానికి దోహదపడతాయా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

(రచయిత ప్రముఖ ఆర్థికవేత్త, కాలమిస్ట్)

సీతారాం ఏచూరికి వినతిని అందిస్తున్న షర్మిలారెడ్డి

ఏపికి బిజెపి ద్రోహం

- ఎపి కాంగ్రెస్ నేతలతో ఏచూరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు బిజెపి ద్రోహం చేసిందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. శుక్రవారం నాడిక్కడ సిపిఎం కేంద్ర కార్యాలయంలో సీతారాం ఏచూరిని ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు కెవిపి రామచంద్రరావు, రఘువీరారెడ్డి, జెడి శీలం, గిడుగు రుద్రరాజు, తులసి రెడ్డి, మస్తాన్ వలి, సుంకర పద్మశ్రీలతో కూడిన బృందం కలిసింది. ఈ సందర్భంగా ఎపి ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని సీతారాం ఏచూరిని కోరారు. దీనికి స్పందించిన ఏచూరి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకు కాంగ్రెస్ పోరాటానికి సిపిఎం మద్దతు ఉంటుందని అన్నారు. సిపిఎం మొదటి నుంచీ ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం పోరాడుతుందని తెలిపారు. రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసిందని, విభజన హామీలను కేంద్రం అమలు చేయడం లేదని విమర్శించారు. ఏపికి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా కావాలని బిజెపి నేతలు అడిగారని, ఇప్పుడు వాళ్ల మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు. ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హోదా విభజన హామీల అమలు కోసం సిపిఎం మద్దతు కోరామని తెలిపారు. ఏపి ప్రజలను బిజెపి మోసం చేసిందని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయని బిజెపికి వైసిపి, టిడిపి గులాం గిరి చేస్తున్నాయని అన్నారు. ప్రత్యేక హోదా విభజన హామీల అమలు సాధనకు చివరి వరకు పోరాటం చేస్తామని అన్నారు.

శరద్ పవార్, తిరుచ్చి శివలను కలిసిన కాంగ్రెస్ బృందం

అంతకు ముందు ఎన్‌సిపి నేత శరద్ పవార్, డిఎంకె రాజ్యసభ పక్షనేత తిరుచ్చి శివలను వారి నివాసంలో, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేని ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు కెవిపి రామచంద్రరావు, రఘువీరారెడ్డి, జెడి శీలం, గిడుగు రుద్రరాజు, తులసి రెడ్డి, మస్తాన్ వలీ, సుంకర పద్మశ్రీలతో కూడిన బృందం కలిసింది. ఈ సందర్భంగా ప్రత్యేక హోదా ఉద్యమానికి మద్దతు కోరారు. డిఎంకె ఎంపి తిరుచ్చి శివ మాట్లాడుతూ "ఏపి ప్రత్యేక హోదా, విజభజన హామీలు కేంద్రం నెరవేర్చలేదు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేదు. డిఎంకె పార్టీ తరపున రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తుతా. సమాఖ్య వ్యవస్థలో కేంద్రం అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలి. ఏపికి మా సహకారం కొనసాగుతుంది" అని అన్నారు.

సిఇఓ మార్పుపై ఇన్వెస్టర్లకు ఓటింగ్ హక్కు లేదు

- బైజూస్ కంపెనీ

న్యూఢిల్లీ : వాటాదారుల ఒప్పందం ప్రకారం సిఇఓ లేదా నిర్వహణా మార్పులపై ఇన్వెస్టర్లకు ఓటింగ్ హక్కులు లేవని బైజూస్ శుక్రవారం తెలిపింది. బైజూస్ బ్రాండ్ పేరుతో పనిచేస్తున్న సాంకేతిక విద్యా సంస్థ అయిన థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌లోని సమస్యలను పరిష్కరించేందుకు, సంస్థపై కంపెనీ వ్యవస్థాపకులకు గల నియంత్రణను తొలగించేందుకు జరుగుతున్న అసాధారణ సమావేశానికి ఆరుగురు బైజూస్ ఇన్వెస్టర్లను పిలిచారు. గ్రూపు సిఇఓ, వ్యవస్థాపకుడు బైజు రవీంద్రన్‌ను మార్చే ఉద్దేశంతో జరుగుతున్న ఈ సమావేశంలో పాల్గొని ఓటు వేసేందుకు వారికి ఎలాంటి హక్కు లేదని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. కంపెనీ నాయకత్వ మార్పు కోసం, ప్రస్తుత వ్యవస్థాపకుల అధీనంలో కంపెనీని లేకుండా చేసేందుకు ఈ అసాధారణ సమావేశం జరుగుతోందని ఇటీవల ఒక ఇన్వెస్టర్ల బృందం వాటాదారులకు నోటీసు జారీ చేసింది. ఆ నోటీసుకు బైజూస్‌లో దాదాపు 30శాతం వాటాలు వున్న పలు కంపెనీలు మద్దతిచ్చాయి. అయితే పెద్ద సంఖ్యలో వాటాదారుల నుండి తమకు మద్దతు వుందని కంపెనీ ప్రకటించింది. కొంతమంది ఇన్వెస్టర్లు లేవదీసిన ఈ వివాదానికి కంపెనీ, ఉద్యోగులు మూల్యం చెల్లిస్తున్నారని కంపెనీ పేర్కొంది.

మేయర్ ఎన్నికల్లోనే రిగ్గింగ్ చేస్తే... లోక్‌సభ ఎన్నికల్లో ఏం చేయగలదో ఊహించండి

- బిజెపిపై కేజ్రీవాల్ ఆగ్రహం

న్యూఢిల్లీ : మేయర్ ఎన్నికల్లోనే బిజెపి రిగ్గింగ్ చేస్తే.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఏం చేయగలదో ఊహించుకోవాలని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం విమర్శించారు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి రిగ్గింగ్‌కు పాల్పడటం కెమెరాలో చిక్కిందని అన్నారు. 'కొన్నేళ్లుగా ఎన్నికల్లో బిజెపి అక్రమాలకు పాల్పడుతుందని వింటున్నాం. ఇవిఎంలను ట్యాంపర్ చేయడం, ఓటరు జాబితాను తారుమారు చేయడం వంటి ఆరోపణలను వింటున్నాం. వీటికి ఆధారాలు దొరకలేదు. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో రిగ్గింగ్ చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు' అని కేజ్రీవాల్ తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రధాన కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నిరసనలో పాల్గొనడానికి వస్తున్న తమ పార్టీ కార్యకర్తలను, మద్దతుదారులను పోలీసులు అడ్డుకున్నారని, కొంతమందిని నిర్బంధించారని కేజ్రీవాల్ విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమం తరువాత ఆప్ కార్యాలయం నుంచి డిడియు మార్గ్‌లో ఉన్న బిజెపి ప్రధాన కార్యాలయం వద్దకు ప్రదర్శన నిర్వహించాలని ఆప్ నిర్ణయించుకుంది. పోలీసులు భారీగా మోహరించడంతోపాటు బారికేడ్లు ఏర్పాటుచేయడంతో ఆప్ కార్యకర్తలు అక్కడకు వెళ్లలేకపోయారు.

మరోసారి ఇడి సమన్లను తిరస్కరించిన కేజ్రీవాల్

లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఇడి విచారణకు గైర్హాజరయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఇప్పటి వరకు ఐదుసార్లు సమన్లు జారీ చేయగా.. ఒక్కసారి కూడా విచారణకు హాజరుకాలేదు. ఇడి సమన్లు చట్టవిరుద్ధమని, కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడమే వారి ఏకైక లక్ష్యమని ఆప్ విమర్శించింది. శుక్రవారం కూడా కేజ్రీవాల్ ఇడి విచారణకు హాజరుకావడం లేదని ఆప్ ఒక ప్రకటన విడుదల చేసింది. చట్టబద్ధమైన సమన్లకు కట్టుబడి ఉంటామని, కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం, ఢిల్లీ ప్రభుత్వాన్ని కూల్చడమే ప్రధాని మోడీ లక్ష్యమని, దీనిని అనుమతించబోమని మండిపడింది. ఇడి సమన్లు రాజకీయ ప్రేరేపితమైనవని, చట్టవిరుద్ధమైనవని ఆప్ విమర్శించింది.

జోర్డాన్‌లో ప్రముఖుల ఫోన్లు హ్యాకింగ్ !

అమ్మాన్ : జోర్డాన్‌లో ప్రముఖ రాజకీయ నేతలు, జర్నలిస్టులు, న్యాయవాదులు, మానవ హక్కుల కార్యకర్తలు సహా 30 మంది ఫోన్లు హ్యాకింగ్‌కు గురయ్యాయి. వీరి ఫోన్లను ఇజ్రాయిల్‌కు చెందిన పెగాసెస్‌తో హ్యాక్ చేసినట్లు డిజిటల్ హక్కుల సంస్థ 'యాక్సెస్ నౌ' గురువారం ప్రకటించింది. 2020 నుండి గతేడాది నవంబర్ వరకు ఈ హ్యాకింగ్ క్రమం కొనసాగినట్లు తెలిపింది. అయితే జోర్డాన్ ప్రభుత్వం హ్యాకింగ్‌కు పాల్పడినట్లు పేర్కొనలేదు.

జార్ఖండ్ సిఎంగా చంపాయి సోరేన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపక్షాలు మోడీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశాయి.

జార్ఖండ్‌లోని కొల్హాన్ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న చంపాయి ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చారు.. నూతన ప్రభుత్వానికి బల నిరూపణ కోసం 10 రోజుల సమయం ఇచ్చారని అధికార కూటమిలోని ఒకటైన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ ఠాకూర్ తెలిపారు. 'మేం అంతా ఐక్యంగా ఉన్నాం. మా కూటమి చాలా బలంగా ఉంది' అని అన్నారు. 81 మంది ఎమ్మెల్యేలు ఉన్న రాష్ట్ర అసెంబ్లీలో అధికార కూటమికి 47 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. జెఎంఎంకు 29, కాంగ్రెస్‌కు 17, ఆర్‌జెడికి ఒక ఎమ్మెల్యే ఉన్నారు. మరోవైపు బిజెపికి 26 మంది, ఎజెఎస్‌యుకు ముగ్గురు ఉన్నారు. ఎన్‌సిపి, సిపిఐ (ఎంఎల్)లకు చెరో ఇద్దరు ఉన్నారు. ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు ఉన్నారు. బిజెపి కుట్రలకు పాల్పడుతుందనే భయంతో అధికార కూటమి తన ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు తరలించింది.

హక్కుల కార్యకర్త, మాజీ ఐఎఎస్ హర్ష మందర్ ఇల్లు, కార్యాలయంలో సిబిఐ సోదాలు

న్యూఢిల్లీ : ఎఫ్‌సిఆర్‌ఎ ఉల్లంఘన కేసులో మాజీ ఐఎఎస్ అధికారి, హక్కుల కార్యకర్త హర్ష మందర్ ఇల్లు, కార్యాలయంలో సిబిఐ సోదాలు జరిపింది. సిబిఐ నుంచి వచ్చిన నలుగురు వ్యక్తుల బృందం ఉదయం 8 గంటల నుంచి ఈ దాడులు కొనసాగించింది. ఢిల్లీలోని వసంత్ కుంజ్‌లో గల ఆయన ఇల్లు, అధిచినిలోని ఆయన కార్యాలయంలో సిబిఐ దాడులు జరిపింది. దాదాపు మూడు గంటలు సోదాలు జరిపిన సిబిఐ బృందం దాదాపు 11 గంటల ప్రాంతంలో ఆయన ఇల్లు, కార్యాలయాల నుంచి బయటకు వచ్చింది. ఎఫ్‌సిఆర్‌ఎ నిబంధనలను ఉల్లంఘించారంటూ సిఇఎస్, ఆక్స్‌ఫామ్ ఇండియా, అమన్ బిరందారీ ట్రస్ట్‌లపై కేంద్ర హోం మంత్రిత్వశాఖ లిఖిత పూర్వక ఫిర్యాదుతో విచారణ ప్రారంభించినట్లు సిబిఐ తెలిపింది. దాడుల అనంతరం హర్ష మందర్ స్పందించారు. "నా జీవితం, నా పని మాత్రమే నా ప్రతిస్పందన" అని అన్నారు. 2021, సెప్టెంబర్‌లోనూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) హర్షమందర్ ఇల్లు, కార్యాలయంతో పాటు ఆయన పిల్లలకు చెందిన సెంటర్ ఫర్ ఈక్విటీ స్టడీస్ (సిఇఎస్)లో సోదాలు నిర్వహించింది.

మరో హైజాక్ యత్నాన్ని భగ్నం చేసిన భారత నేవీ

న్యూఢిల్లీ : మరొక చేపలు పట్టే నౌకపై జరిగిన హైజాక్ యత్నాన్ని భారత నౌక దళ సిబ్బంది భగ్నం చేశారు. నౌకలో ఉన్న 19 మంది సిబ్బందిని సురక్షితంగా రక్షించారు. 'సోమాలియా తీరానికి సమీపంలో ఇరాన్ జెండాతో ఉన్న చేపలు పట్టే నౌక ఒమరిల్‌ను జనవరి 31న హైజాక్ చేసే యత్నం జరిగింది. ఈ విషయాన్ని ఈ ప్రాంతంలో నిఘా చేస్తున్న సిబ్బంది గుర్తించారు. శుక్రవారం ఐఎన్‌ఎస్ శర్దా ఆ ప్రాంతానికి వెళ్లి నౌకను రక్షించింది' అని భారత నేవీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. సముద్రపు దొంగలు వద్ద బందీలుగా ఉన్న 11 మంది ఇరానీయులు, ఎనిమిది మంది పాక్ జాతీయుల్ని రక్షించినట్లు తెలిపింది. జనవరి నెలలో మూడు హైజాక్ యత్నాలను భగ్నం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నేవీ గుర్తు చేసింది.

భారత్‌తో బంధం బలోపేతం ! : అమెరికా

వాషింగ్టన్ : భారత్‌తో అమెరికా భాగస్వామ్యం మరింత ప్రత్యేమైందని, దృఢమైందని బైడెన్ ప్రభుత్వం గురువారం వ్యాఖ్యానించింది. దాదాపు 400కోట్ల డాలర్లకు 31 సాయుధ డ్రోన్‌లను భారత్‌కు విక్రయించేందుకు నిర్ణయించినట్లు కాంగ్రెస్‌కు తెలియచేసింది. విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ విలేకర్లతో మాట్లాడుతూ, తమకు గల అత్యంత కీలకమైన ప్రాధాన్యతలపై భారత్‌తో కలిసి సన్నిహితంగా పనిచేస్తున్నామని చెప్పారు. పదవి నుండి వైదొలగుతున్న భారత రాయబారి తరంజిత్ సింగ్ సంధూతో తమకు సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతం స్వేచ్ఛా, పారదర్శకంగా వుండేలా, అభివృద్ధిని సాధిస్తూ, భద్రతకు హామీ కల్పించడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు..

జమిలి ఎన్నికలపై కమిటీ నివేదిక సమర్పణకు

నిర్దిష్ట గడువు లేదు : కేంద్ర మంత్రి మేఘ్వాల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణలో సాధ్యాసాధ్యాలపై అధ్యయనానికి భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ తన నివేదిక సమర్పించేందుకు నిర్దిష్టమైన కాలపరిమితి ఏదీ లేదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకే దేశం - ఒకే ఎన్నిక అంశంపై రాజకీయ పార్టీల నుంచి ఇప్పటి వరకు 350 స్పందనలు అందాయన్నారు. ఈ కమిటీ నివేదిక సమర్పించేందుకు మాత్రం ఎలాంటి తుది గడువు విధించలేదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాల్టీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ కసరత్తులో భాగంగా గతేడాది సెప్టెంబరులో రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించింది.

600 ఏళ్ల నాటి మసీదును

ఎందుకు ధ్వంసం చేశారు?

- డిడిఎను ప్రశ్నించిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : దేశరాజధాని న్యూఢిల్లీలోని 600 ఏళ్ల నాటి మసీదును కూల్చివేయటంపై ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ (డిడిఎ)ను ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. డిడిఎ.. బెహ్రుల్ ఉలూమ్ మదర్సాతో పాటు నగరంలోని మెహ్రౌలీ పరిసరాల్లోని అఖోండ్జి మసీదును బుల్డోజర్‌తో ధ్వంసం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండే డిడిఎ.. దేశ రాజధాని ప్రాంతంలో అర్బన్ ప్రాజెక్టుల ప్లానింగ్, నిర్మాణాలకు బాధ్యత వహిస్తుంది. జనవరి 4న ఢిల్లీ ప్రభుత్వ మతపరమైన కమిటీ చేసిన సిఫారసుల మేరకు కూల్చివేత జరిగిందని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ తెలిపింది. మతపరమైన కమిటీకి ఏదైనా కూల్చివేతకు ఆదేశించే అధికారం లేదని వక్ఫ్ బోర్డు వాదించింది.

రాజకీయ రంగస్థలంపై సినీ ప్రముఖులు

- విజయ్ ప్రకటనతో మరోసారి ముందుకొచ్చిన చర్చ

ప్రముఖ తమిళ నటుడు విజయ్ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించడంతో మరోసారి రాజకీయ - సినిమా రంగం సంబంధాల అంశం తెరపైకి వచ్చింది. రాజకీయ పార్టీ స్థాపించిన మొదటి నటుడు విజయ్ కాదని, అలాగే ఆయనే చివరి వాడు కాదని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

రాజకీయాల్లో చేరిన ప్రముఖ నటులు

ఎన్‌టి రామారావు : అవిభక్త ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావును రాజకీయాల్లో అత్యంత రాణించిన నటుడుగా చెప్పుకోవాలి. ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు ఎన్‌టి రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించారు. తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడంతోపాటు వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి చరిత్రలో చెరగని ముద్ర వేశారు. మూడుసార్లు సిఎంగా అధికారం చేపట్టారు.



ఎంజిఆర్ : మరుదూర్ గోపాలన్ రామచంద్రన్ (ఎంజిఆర్)ను రాజకీయాల్లో రాణించిన మరొక ప్రముఖ దక్షిణాది నటులు. కాంగ్రెస్‌తో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఎంజిఆర్ తరువాత 1953లో 'ద్రవిడ మున్నేట్ర కజగం'లో 1953లో చేరారు. ఆ పార్టీ వ్యవస్థాపకులు సిఎన్ అన్నాదురై 1969లో మరణించడంతో ఆ పార్టీ నుంచి ఎంజిఆర్‌ను బహిష్కరించారు. దీంతో మూడేళ్ల తరువాత అన్నాడిఎంకెను ఆయన స్థాపించారు. మూడుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు.

చిరంజీవి : ప్రముఖ తెలుగు నటులు చిరంజీవి 2008 ఆగస్టు 26న 'ప్రజారాజ్యం పార్టీ' స్థాపించారు. చివరికి కాంగ్రెస్‌లో దానిని విలీనం చేశారు. కేంద్ర మంత్రి గానూ, రాజ్య సభ సభ్యులుగా పని చేశారు. 2018లో రాజ్యసభ సభ్యత్వం ముగిసినప్పటి నుంచి రాజకీయాలకు చిరంజీవి దూరంగా ఉంటున్నారు.

విజయ్‌కాంత్ : గత నెలలో మరణించిన తమిళనటుడు విజయ్‌కాంత్ డిఎండికెను 2006లో స్థాపించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతోపాటు తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు.

పవన్‌కళ్యాణ్ : తన అన్న చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీతో రాజకీయ కెరీర్‌ను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. 2014 మార్చిలో సొంతంగా జనసేన పార్టీని స్థాపించారు.

కమల్ హాసన్ : మరొక ప్రముఖ తమిళ నటులు కమల్ హాసన్ కూడా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. 'మక్కల్ నీధి మయ్యం' అనే రాజకీయపార్టీని స్థాపించిన కమల్ త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నియోజకర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు.

ఉపేంద్ర : ప్రముఖ కన్నడ నటులు ఉపేంద్ర 2018లో 'ఉత్తమ ప్రజాకీయ పార్టీ' స్థాపించారు. 2019 సాధారణ ఎన్నికల్లో ఈ పార్టీ కర్ణాటక వ్యాప్తంగా బరిలోకి దిగినా, ఒక్క స్థానంలోనూ విజయం సాధించలేకపోయింది. ఈ తరువాత నాయకులతో విభేదాలతో ఈ పార్టీ నుంచి ఉపేంద్ర బయటకు వచ్చారు. 2017లో కూడా ఉపేంద్ర 'కర్ణాటక ప్రజ్ఞాయువంత జనతా పక్ష' అనే పార్టీని స్థాపించారు.

దేవ్ ఆనంద్ : ప్రముఖ హిందీ నటులు దేవ్ ఆనంద్ 1979 సెప్టెంబర్‌లో 'నేషనల్ పార్టీ ఆఫ్ ఇండియా' అనే పార్టీని స్థాపిం చారు. కొన్ని నెలల్లోనే దానిని రద్దు చేశారు.

శరత్‌కుమార్ : తమిళనటులు శరత్‌కుమార్ 1994 నుంచి రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. 2007లో సొంతంగా 'ఆల్ ఇండియా సమతువ మక్కల్ కట్చి (ఎఐఎస్ఎంకె)'ను స్థాపించారు.

రజినీకాంత్ : ప్రముఖ నటులు రజినీకాంత్ 2017లో 'రజినీ మక్కల్ మండ్రం'ను ప్రారంభించారు. 2020 డిసెంబరులో దానిని రద్దు చేశారు. ఆరోగ్యం సహకరించని కారణంగా తన రాజకీయాల ప్రణాళికలు రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించారు.

ఫ్రాన్స్‌లో ఆందోళన విరమించిన రైతులు

పారిస్ : తమ డిమాండ్ల సాధనకై గత కొద్ది రోజులుగా ఫ్రాన్స్‌వ్యాప్తంగా రైతులు ఆందోళనలు, నిరసనలు సాగిస్తున్న నేపథ్యంలో ప్రధాని గాబ్రియెల్ అట్టల్ హామీలివ్వడంతో ప్రధానంగా రెండు రైతు సంఘాలు శుక్రవారం తమ ఆందోళనను విరమించాయి. తక్కువ ఆదాయాలు, భారీగా ఆంక్షలు, నియంత్రణలు, విదేశాల నుండి అక్రమ పోటీని నిరసిస్తూ వీరు ఆందోళన చేపట్టారు. ప్రధాని కొన్ని కొత్త చర్యలను ప్రకటించడంతో వారు నిరసనలను విరమించారు. ఫ్రాన్స్‌లోనే అతిపెద్ద రైతు సంఘమైన ఎఫ్ఎన్ఎస్ఇఎ అధ్యక్షుడు, యంగ్ ఫార్మర్స్ యూనియన్ అధ్యక్షుడు అర్నాడ్ గాలియట్‌లు మాట్లాడుతూ, తక్షణమే హైవేలపై దిగ్బంధనాలను విరమించాల్సిందిగా సభ్యులను కోరినట్లు ప్రకటించారు. ఇబ్బందులు పడుతున్న రైతులకు, వైన్ ఉత్పత్తిదారులకు ఆర్థిక తోడ్పాటుకు సంబంధించిన పలు చర్యలను ప్రభుత్వం ప్రకటించిందని అర్నాడ్ తెలిపారు. కొత్త చర్యల ప్యాకేజీతో పాటూ మరికొన్ని హామీలను ప్రధాని అట్టల్ ప్రకటించారు. మన వ్యవసాయానికి భవిష్యత్తు వుందా అనే ప్రశ్న యూరప్ అంతటా తలెత్తుతోందని, దానికి సమాధానం అవుననే చెబుతామని అట్టల్ చెప్పారు. బ్రస్సెల్స్‌లో ఇయు ప్రధాన కార్యాలయం వెలుపల రైతాంగాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇయుకు వెలుపల నుండి పళ్ళు, కూరగాయల దిగుమతులను తక్షణమే ఫ్రాన్స్ నిషేధిస్తోందని ప్రకటించారు.

ఐదు రోజుల ఇడి కస్టడీకి హేమంత్ సోరెన్

- హైదరాబాద్‌కు 43మంది జార్ఖండ్ ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో/రాంచీ

రాంచీ : జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్‌ను ఐదు రోజుల ఇడి కస్టడీకి అనుమతిస్తూ ఇక్కడి ప్రత్యేక పిఎంఎల్‌ఎ కోర్టు శుక్రవారం ఆదేశాలు ఇచ్చింది. 8.5 ఎకరాలను హేమంత్ సోరేన్‌ను అక్రమంగా ఆక్రమించుకుని, విక్రయించారని ఆరోపిస్తూ బుధవారం రాత్రి హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టు చేసింది. అంతకుముందు సుమారు ఏడు గంటల పాటు విచారించింది. గురువారం సోరేన్‌ను ఒకరోజు జ్యుడీషియల్ కస్టడీకి కోర్టు పంపింది. దీంతో శుక్రవారం మళ్లీ ఇడి అధికారులు హేమంత్ సోరేన్‌ను కోర్టు ముందు హాజరుపర్చారు.

హేమంత్ సోరేన్ పిటీషన్‌ను తిరస్కరించిన సుప్రీం

ఇడి తనను అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ హేమంత్ సోరేన్ దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం తిరస్కరించింది. అరెస్టుపై ప్రస్తుతం జోక్యం చేసుకోవడానికి ధర్మాసనం నిరాకరించింది. హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. 'మీరు హైకోర్టుకు ఎందుకు వెళ్లరు?. ఇది రాజ్యాంగ న్యాయస్థానం. హైకోర్టులు అందరికీ తెరిచే ఉంటాయి. మీరు నేరుగా ఇక్కడికి రావడానికి మేం అనుమతిస్తే.. మేం అందర్నీ అనుమతించాల్సి ఉంటుంది' అని జస్టిస్ సంజీవ్ ఖన్నా హేమంత్ సోరెన్ తరుపున న్యాయవాదులు కపిల్ సిబాల్, ఎంఎం సింఘ్వీలకు తెలిపారు. ఈ ధర్మాసనంలో జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ బేలా ఎం త్రివేది కూడా ఉన్నారు. 'నేరుగా సుప్రీంకోర్టుకు రాకూడదు' అని ధర్మాసనం తెలిపింది. ఈ విచారణ పూర్తి చేయడానికి హైకోర్టుకు టైమ్ లైన్ నిర్దేశించాలని కపిల్ సిబాల్ అభ్యర్థించగా, ధర్మాసనం తిరస్కరించింది. తాము హైకోర్టును నియంత్రించాలని కోరుకోవడం లేదని స్పష్టం చేసింది.

హైదరాబాద్ చేరుకున్న ఎమ్మెల్యేలు

జెఎంఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 43 మంది ఎమ్మెల్యేలు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. టిపిసిసి నేతలు వారిని రెండు బస్సుల్లో ప్రత్యేక బందోబస్తు నడుమ షామీర్‌పేటలోని లియోనా రిసార్ట్‌కు తరలించారు. జార్ఖండ్ రాష్ట్ర నూతన సిఎంగా జెఎంఎం నేత చంపాయ్ సోరెన్ ప్రమాణస్వీకారం చేసినప్పటికీ ఈ నెల 5న బలపరీక్ష నేపథ్యంలో తమ ఎమ్మెల్యేలు చేజారకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా జెఎంఎం, కాంగ్రెస్ నాయకత్వం వీరికి హైదరాబాద్‌లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసింది. జార్ఖండ్ ఎమ్మెల్యేలకు సహాయకులుగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ నాయకులను టిపిసిసి నియమించింది. నలుగురు ఎమ్మెల్యేలకు ఒకరు చొప్పున టిపిసిసి ఏర్పాట్లు చేసింది. రిసార్ట్ పరిసరాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రానికే వారు హైదరాబాద్‌లోని క్యాంపునకు రావాల్సి ఉన్నా రాంచీలో వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో వారి ప్రయాణం వాయిదాపడింది. జార్ఖండ్ ఎమ్మెల్యేల వెంట ఆ రాష్ట్ర పిసిసి నాయకులూ వచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీప్‌దాస్ మున్షి ఎప్పటికప్పుడు ఎఐసిసి నాయకులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

మీ కోసం

చెక్క చెంచాలు, గరిటెలు వాసన వస్తుంటే వాటిని కొద్దిసేపు వెనిగర్ కలిపిన నీటిలో ఉంచి వాడుకోవాలి.

జీవన సౌరభం

నిత్యం పనిచేసే శ్రామికుడిని చూసి ఓటమి భయపడుతుంది.

చిత్తడి నేలలు వైవిధ్య నిలయాలు

పిల్లలూ,
చిత్తడి నేలల గురించి తెలుసుకుందామా!

సముద్రం, నది, ఇతర నీటి వనరుల తీర ప్రాంతాల్లో లోతు తక్కువ వుండి ఎక్కువ కాలం నీటి నిల్వ వుండే భూములను చిత్తడి నేలలు లేదా తేమ నేలలు అంటారు. మంచి నీటి సరస్సులు, ఉప్పునీటి సరస్సులు, మడ అడవులున్న తీర ప్రాంతాలన్నీ చిత్తడి నేలలే. ఎగువ ప్రాంతంలోని భూములు అలల తాకిడికి దెబ్బ తినకుండా ఈ చిత్తడి నేలలు అడ్డు కట్ట వేస్తాయి. అరుదైన మొక్కలకు, పక్షులకు, జంతువులకు, చేపలు గుడ్లు పెట్టడానికి ఇవి చాలా అనుకూలం. సమీప నీటి నాణ్యతను పెంచడంలోను, కాలుష్య కారకాలను గ్రహించడంలోను ఇవి ప్రముఖ పాత్ర పోషిస్తాయి. మన రాష్ట్రంలో మడ అడవులు చిత్తడినేలలోనే ఉన్నాయి.

మానవుల తప్పిదాలతో ఈ చిత్తడి నేలలకు పెద్ద హాని జరుగుతుంది. వ్యవసాయ అవసరాలకు ఈ భూములను ఆక్రమించుకొని రసాయన ఎరువులకు వాడడం వల్ల, నివాస యోగ్యం కోసం వీటిని పూడ్చడం వల్ల, చిత్తడి నేలలు విధ్వంసానికి గురవుతున్నాయి. అలాగే పరిశ్రమల కోసం ప్రభుత్వాలు ఈ చిత్తడి నేలలను వినియోగించడం వల్ల అవి మరింత విధ్వంసానికి గురవుతున్నాయి.

భూ ఉపరితలంలో ఈ నేలలు 6 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, మొత్తం వృక్ష, జంతు జాతుల్లో 40 శాతం వాటికి చిత్తడి నేలలే ఆవాసాలు. పపంచవ్యాప్తంగా వంద కోట్ల కంటే ఎక్కువ మంది ప్రజలు తమ జీవనోపాధి కోసం చిత్తడి నేలలపై ఆధారపడి ఉన్నారు. వరద నియంత్రణ, నీటి శుద్ధీకరణ వంటి పర్యావరణ వ్యవస్థ సేవలను ఈ నేలలు అందిస్తాయి. అయితే ఈ నేలలు అడవుల కంటే మూడు రెట్లు వేగంగా కనుమరుగవుతున్నాయి. గత 300 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా 87 శాతం, గడిచిన 50 ఏళ్లలో అంటే 1970 నుండి ఇప్పటివరకు ప్రపంచంలోని 35 శాతం చిత్తడి నేలలు కనుమరుగయ్యాయి.

ఈ చిత్తడి నేలల పరిరక్షణకు 1971, ఫిబ్రవరి 2న తారీఖున ఇరాన్ లోని 'రామ్-సార్'లో ఒక అంతర్జాతీయ సదస్సు జరిగింది. అప్పుడు తీసుకున్న ఉమ్మడి ఒప్పందంపై 164 దేశాలు సంతకం చేశాయి. దానినే 'రామ్-సార్' ఒప్పందం అంటారు. చిత్తడి నేలల పరిరక్షణకు ఈ ఒప్పందంలో కొన్ని ప్రమాణాలను నిర్దేశించారు. భారతదేశం కూడా ఈ ఒప్పందంపై సంతకం చేసింది.

నేను గీసిన బొమ్మ

వై. రేవతి
ఏడవ తరగతి
రాయిలాపూర్‌జి, మెదక్ జిల్లా

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

విషాదాలనే వినోదాత్మకంగా..

మున్నార్ ఫరూఖీ.. స్టాండప్ కమెడియన్‌గా ఎన్నో ఎత్తు పల్లాలు చూశాడు. ముంబయి వంటి మహానగరంలో పొట్ట కూటి కోసం పడరాని పాట్లు పడ్డాడు. స్టాండప్ కామెడీలో తన కంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నాడు. రాజకీయాలు, మత ఘర్షణలు, సాంఘిక దురాచారాలు .. ఇలా అనేక అంశాలు అతడి కామెడీలో చెర్నాకోలలా మనసును తాకుతాయి. నవ్విస్తూనే నిజాలను గ్రహించేలా ప్రేరేపిస్తాయి. కొందరికి అతడి వ్యంగ్య బాణాల వాడి తగిలింది. బెదిరించారు. కేసులు పెట్టారు. ఎన్నో విధాలుగా వేధించారు. నిర్బంధానికి గురిచేశారు. అయినా, మున్నార్ భయపడలేదు. బెదిరిపోలేదు. తాజాగా ముంబయి బిగ్‌బాస్ 17 సీజన్ విజేతగా నిలిచి, మరోసారి దేశం దృష్టిని ఆకర్షించాడు.

మున్నార్ స్వస్థలం గుజరాత్ జునాగఢ్. చీకూచింతా లేని కుటుంబం. 'ఆర్థికంగా ఇబ్బందులు పడ్డ రోజులు లేవు. అయితే నాకు 7 ఏళ్లు వచ్చేసరికి పరిస్థితులు తారుమారు అయ్యాయి. రెండునెలలకు గాను రూ.138 స్కూలు ఫీజు కట్టలేని పరిస్థితికి మా కుటుంబం వచ్చేసింది. మేమెందుకు ఇంత అథ:పాథాళానికి పడిపోయామంటే అప్పుడు అక్కడ జరిగిన మత ఘర్షణలు కారణం. ప్రాణాలు దక్కితే చాలనుకుని పారిపోయిన కుటుంబాల్లో మాది ఒకటి. రోజుల తరబడి తిండి లేకుండా తలుపులు కూడా తీయకుండా గడిపిన క్షణాలు నాకు ఇప్పటికీ గుర్తే' అని మున్నార్ చెప్పిన ఆ ఘర్షణలు గుజరాత్ గోద్రా అల్లర్ల గురించే. ఆ విద్వేష పర్వంలో ఛిద్రమైన ఎన్నో కుటుంబాల్లో మున్నార్ కుటుంబం ఒకటి.

మున్నార్‌కి 13 ఏళ్లు వచ్చేసరికి ముంబయికి మకాం మార్చాడు. అప్పటికే తల్లి చనిపోయింది. 'ఆ రోజు.. అమ్మకు బాగోలేదని చెప్పగానే నేను పరుగెత్తుకుంటూ ఆస్పత్రికి వెళ్లాను. అక్కడ అమ్మకు అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నారు. ఆమె గిలగిల కొట్టుకుని చేయి దూరంగా విసిరేసింది. అప్పుడే డాక్టరు బయటికి రావడంతో నేను పరుగెత్తుకుంటూ అమ్మ దగ్గరకి వెళ్లాను. ఆమె చెయ్యి గట్టిగా పట్టుకున్నాను. అప్పుడు నాకు ఎంత సంతోషమేసిందో! అమ్మ నాతోనే ఉందని. కానీ డాక్టర్లు నన్ను దూరంగా నెట్టేసి అమ్మను అక్కడి నుండి తీసుకెళ్లిపోయారు. ఆమె చనిపోయిందని చెప్పారు. అమ్మది సహజ మరణం కాదు. ఆత్మహత్య చేసుకుంది. కొన్ని రోజులకు వచ్చిన పోస్టుమార్టం నివేదికలో ఆమె వారం రోజుల నుంచి ఏమీ తినలేదని వచ్చింది. ఆ ఘర్షణల తరువాత అమ్మానాన్న జీవితం చాలా మారిపోయింది. ఎప్పుడూ దేనికోసమో తగాదా పడేవారు. ఆ ఘర్షణల తరువాత ఆర్థిక కష్టాలకు తోడు అమ్మ ఎంతో మానసిక వేదన పడిందని అర్థమైంద'ని మున్నార్ ఓ కార్యక్రమంలో వివరించాడు. ఆ సమయంలో ఆ షో నిర్వాహకులు, ప్రేక్షకులు కూడా కన్నీటి పర్యంతమయ్యారు.

స్కూలు ఫీజు కట్టలేక చదువు మధ్యలోనే ఆపేసిన మున్నార్ తల్లి మరణంతో ముంబయి చేరి, ఓ చిన్న దుకాణంలో పనికి చేరాడు. అక్కడికి చేరిన కొన్ని నెలలకే షాపు యజమాని కొడుకు చొరవతో మళ్లీ చదువుకు దగ్గరయ్యాడు. ఇంగ్లీషు చదవడం, రాయడం నేర్చుకున్నాడు. బాల్యం చేసిన ఎన్నో చేదు జ్ఞాపకాలతో తలమునకలౌతున్న మున్నార్ నెమ్మదిగా స్టాండప్ కామెడీవైపు దృష్టి మళ్లించాడు. 'సెలబ్రిటీ అయిపోవాలని మొదట్లో అనుకున్నా.. కానీ స్క్రిప్ట్ రాసేటప్పుడు నేను అనుభవించిన కష్టాలు, నష్టాలు కళ్ల ముందు మెదిలేవి. వాటినే నా కథా వస్తువుగా తీసుకున్నాను. నా ఏడుపు లోంచి నవ్వు పుట్టించాను. నా బాధలోంచి చిరునవ్వులు చిందించాను. నా గతం జ్ఞాపకాలను అందరికీ పంచాను. ఇదే కొందరికి నచ్చలేదు. ఫలితంగా నన్ను జైలుకు పంపారు' అని ఓ సందర్భంలో మున్నార్ చెబుతున్నప్పుడు దు:ఖంతో ఆయన గొంతు జీరబోయింది.

'37 రోజుల జైలు జీవితం ఎంతో భయంకరంగా గడిచింది. నా శత్రువు కూడా అక్కడికి వెళ్లకూడదని కోరుకుంటాను. స్టాండప్ కామెడీ ప్రారంభించిన సమయంలోనే 2020లో నాన్న చనిపోయాడు. ఆయన దహన సంస్కారాలకు కూడా నా దగ్గర డబ్బుల్లేవు. అప్పు చేసి ఆ కార్యక్రమం పూర్తి చేశాను. ఇంత ఆర్థిక ఇబ్బందుల్లో కూడా నవ్వించడం ఆపలేదు. దేవుళ్లని దూషించానని, వాళ్ల నమ్మకాలను అవమానించానన్న నెపంతో నన్ను జైలుకు పంపారు. నిజానికి, దేశాన్ని కుదిపేసిన మత ఘర్షణలను, బాధితుల వెతలను వేలెత్తి చూపాననే నన్ను కటకటాల పాల్జేశారు. ఆ నిర్బంధ రోజుల్లో,

కారణం లేకుండా అదే పనిగా నాపై లాఠీలు విరిగిపడుతున్న బాధలో కూడా నేను హాస్య సన్నివేశాలు రాసుకున్నాను. జైలు నుండి బయటికి వచ్చాక వాటిని స్టేజిపై ప్రదర్శిస్తే ప్రేక్షకులు పగలబడి నవ్వారు.' అని చెప్పాడు మున్నార్.

హాస్యం.. నవ్వుతూ నవ్వించడమే కాదు. ఆలోచింపజేసేదిగా ఉంటుందని ఎంతోమంది నిరూపించారు. శ్రామికుల నెత్తురు తాగే యజమానుల తీరు, యంత్రాల రాకతో కార్మికుల పొట్టకొట్టడం అనే విషాదభరిత అంశాలను ఎంతో హృద్యంగా, మరెంతో హాస్యంగా చూపించిన చార్లీచాప్లిన్ ఎప్పటికీ గుర్తుండిపోతారు. ఆకలితో అలమటిస్తున్న దీనార్థుల వెతలను ఆయన చూపించిన తీరుకు హాస్యంతో ఒక కంట, దు:ఖంతో మరో కంట కన్నీళ్లు వస్తాయి. మున్నార్ అలాంటి వారసత్వానికి ఒక కొనసాగింపులా అనిపిస్తాడు. అతడి కృషిని ప్రశంసిద్దాం. అతడి అధిక్షేప హాస్యాన్ని ఆస్వాదిద్దాం. ఇక ఈ జనవరి 28న బిగ్‌బాస్ విజేతగా ప్రకటించారు. ఆ రోజే మున్నార్ పుట్టినరోజు కావడం విశేషం.

వాముతో రోగ నిరోధక శక్తి పెరుగుదల

వంటింట్లో ఉండే వాములో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అజీర్తి సమస్యను దూరం చేయటంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. అన్నం అరగకపోవడం, నిద్రలేమి, నీరసం, బిపి, మలబద్ధకం వంటి సమస్యలు వాము ద్వారా దూరం చేసుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. వామును రోజూ ఆహారంలో తీసుకోవటం ద్వారా శరీరం తేలికగా ఉంటుంది. పిల్లల ఆహారంలో దీనిని వాడటం ద్వారా కడుపులో నులిపురుగులు పెరగవు. పేగుల్లో, జీర్ణాశయంలో వచ్చే సమస్యలు దూరమవుతాయి. విరేచనం సందర్భంగా ఇబ్బంది పడేవారు వాము కషాయాన్ని, ఆకును వాడటం మంచిది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు కాసింత నోట్లో వేసుకుని పడుకోవాలని పెద్దలు సూచిస్తుంటారు. ఎందుకంటే శరీరంలో పేరుకుపోయిన అనవసర కొవ్వును వాము కరిగిస్తుంది. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కల్గిస్తుంది.

వాము, మిరియాలు వేర్వేరుగా వేయించి కొద్దిగా నీరు కలిపి నూరి, వడకట్టి పిల్లలకు తాగిస్తే అజీర్తి, విరేచనాలు, కడుపు ఉబ్బరం తగ్గుతాయి. వేడి అన్నంపై కొద్దిగా వాము పొడిని, కొద్దిగా మిరియాల పొడిని తగినంత ఉప్పు వేసి కలిపి తీసుకుంటే అజీర్తిని దూరం చేస్తుంది. కషాయంగా తీసుకోవడటం ద్వారా మూత్రపిండాల్లో రాళ్లు కరుగుతాయి. తేనెతో కలిపిగానీ, పొడిగానీ తీసుకోవటం వల్ల మహిళల్లో నెలసరి సమస్యలు తగ్గుతాయి. నిప్పులపై వాము వేసి ఆ పొగ పీల్చితే జలుబు, ముక్కుదిబ్బడ తగ్గుతాయి. లోపల పేరుకున్న కఫం పడిపోతుంది. వాము ఆకును కూరగా చేసుకుని తింటే శ్లేష్మం నివారణ అవుతుంది. వాము, ఉప్పు, మిరియాలు కలిపి నూరి పరగడుపున తింటే రక్తహీనత నయమవుతుంది. శీతాకాలంలో ఎదురయ్యే జీర్ణ, శ్వాస సమస్యలకు, శరీర నొప్పులకు వాము బాగా పనికొస్తుంది.

చిరంజీవికి చిన్నికృష్ణ క్షమాపణలు

హీరో చిరంజీవికి సినీ రచయిత చిన్ని కృష్ణ క్షమాపణలు చెప్పారు. గతంలో కొందరి ఒత్తిడి కారణంగా ఆయనపై దుర్భాషలాడినందుకు ఎంతో బాధగా ఉందని వీడియో విడుదల చేశారు. 'చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చిందని ఎంతో ఆనందించా. ఆయన ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు చెప్పా. అందరూ ఏదో ఒక సమయంలో తప్పు చేస్తారు. నేనూ చేశాను. నాపై నమ్మకంతో ఇంద్రలో నాకు అవకాశమిచ్చారు. గతంలో ఆయనపై నోటికొచ్చినట్లు మాట్లాడాను. నా కుటుంబ సభ్యులు, స్నేహితులు నాపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ క్షణం నుంచి నాలో నేను ఎంతో బాధపడ్డాను. ఇటీవల చిరంజీవిని కలిసినప్పుడు ఆయన ఎంతో ఆప్యాయంగా పలకరించారు. కుటుంబ బాగోగులు తెలుసుకున్నారు. క్షమించమని అడిగాను. ఆయనే మంచి కథ ఉంటే చేద్దామని అన్నారు' అని వివరించారు.

ఏప్రిల్ 5న 'ఫ్యామిలీ స్టార్'

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. శరవేగంగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ సినిమా వేసవిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఏప్రిల్ 5న విడుదల చేస్తున్నట్లు ఓ పోస్టర్ ద్వారా చిత్రబృందం తెలియజేసింది. ఈ చిత్రానికి కేయూ మోహనన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నారు.

అసిస్టెంట్ డైరెక్టర్లు కావలెను!

అసిస్టెంట్ డైరెక్టర్లుగా సినీ రంగంలో ప్రవేశించడానికి ప్రయత్నించే వారికి మైత్రి మూవీ మేకర్స్ ఆహ్వానం పలుకుతోంది. తెలుగు, హిందీ భాషల్లో మాట్లాడడం, రాయడంలో నైపుణ్యం ఉన్నవారికి ఈ అవకాశం అని తెలిపింది. అలాగే సినిమా సెట్ ఎక్స్‌పీరియన్స్ కూడా రెండేళ్లు మినిమం ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతానికి మైత్రి మూవీ మేకర్స్ ప్రొడక్షన్లో మూడు పెద్ద సినిమాలు ఉన్నాయి. 'పుష్ప' రెండో భాగంతో పాటు 'ఉస్తాద్ భగత్ సింగ్', రవితేజ- గోపీచంద్ మలినేని ప్రాజెక్టులు ఉన్నాయి. మలయాళంలో టోవినో థామస్‌తో చేస్తున్న 'లాల్ జూనియర్ డైరెక్టోరియల్' చిత్రం కూడా ఉంది.

ఈ రోజే 'లక్కీ భాస్కర్' ఫస్ట్ లుక్

దుల్కర్ సల్మాన్ వెంకీ అట్లూరి కాంబినేషన్లో 'లక్కీ భాస్కర్' సినిమా రూపొందుతోంది. మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. తాజాగా ఈ చిత్రం నుంచి చిత్రబృందం ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ రోజు (ఫిబ్రవరి 3న) విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ బ్యాంకు ఉద్యోగిగా కనిపించబోతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

బాలీవుడ్ నటి పూనమ్ పాండే మృతి



బాలీవుడ్ ప్రముఖ నటి పూనమ్ పాండే (32) గురువారం రాత్రి మృతి చెందారు. గత కొంతకాలంగా ఆమె సర్వైకల్ (గర్భాశయ) క్యాన్సర్ చికిత్స తీసుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని తన నివాసంలో ఆమె తుదిశ్వాస విడిచారు. 2013లో నాషా చిత్రంతో ఆమె బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. తెలుగులో 'మాలిని అండ్ కో'లో నటించారు. సినిమాల కంటే ఆమె వివాదాస్పద వ్యాఖ్యలతో ఎక్కువగా వార్తల్లో నిలిచారు. ఢిల్లీలో జన్మించిన పూనమ్ అక్కడే పాఠశాల విద్యను పూర్తిచేశారు. ఇంటర్మీడియట్ తర్వాత మోడలింగ్‌ను ఎంచుకున్నారు. 2010లో గ్లాక్ రాక్స్ పత్రిక నిర్వహించిన అందాల పోటీల్లో తొలి 8 మందిలో నిలిచి గుర్తింపు పొందారు. భర్త తనను శారీరకంగా వేధిస్తున్నాడని అప్పట్లో పోలీసులను ఆశ్రయించారు. తరువాత అతని నుంచి విడాకులు కూడా తీసుకున్నారు.

సాగర్ హీరోగా 'ది 100'

ఆర్కే నాయుడుగా బుల్లితెర ప్రేక్షకులకు సుపరిచితమైన సాగర్ 'ది 100' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా ఈ చిత్ర పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. రాఘవ్ ఓంకార్ శశిధర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. గతంలో రాఘవ్ డైరెక్ట్ చేసిన ఇండిపెండెంట్ ఫిల్మ్స్ ఎన్నో అంతర్జాతీయ అవార్డ్సును సొంతం చేసుకున్నాయి. ఈ సినిమాతో వెండితెరకు పరిచయం అవుతున్నారు. ఈ మూవీలో విక్రాంత్ అనే ఐపీఎస్ అధికారి పాత్రలో ఆర్కే సాగర్ నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్యామ్ కె నాయుడు సినిమాటోగ్రఫీ అందించారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలకు సంగీతం అందించిన హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.

జైస్వాల్ ఒక్కడే..

- డబుల్ సెంచరీ దిశగా యువ బ్యాటర్
- భారత్ 336/6
- ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్

జైస్వాల్ (179బ్యాటింగ్)

విశాఖపట్నం: ఓపెనర్ యశస్వి జైస్వాల్ భారీ శతకంతో చెలరేగడంతో ఇంగ్లండ్‌తో ప్రారంభమైన రెండోటెస్ట్‌లో టీమిండియా గౌరవప్రద స్కోర్ దిశగా పయనిస్తోంది. జైస్వాల్(176నాటౌట్) ఒంటరి పోరాటం చేయడంతో భారత్ తొలిరోజు ఆట ముగిసే సమయానికి 6వికెట్ల నష్టానికి 336పరుగులు చేసింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ(14) మరోసారి విఫలమయ్యాడు. 41బంతులు ఎదుర్కొని బషీర్ వేసిన 17వ ఓవర్ మూడో బంతికి ఓలీ పోప్‌కు క్యాచ్ ఇచ్చాడు. రోహిత్ స్థానంలో వచ్చిన శుభ్‌మన్ గిల్.. ధాటిగా ఆడేందుకు యత్నించాడు. 46 బంతుల్లో ఐదు బౌండరీల సాయంతో 34 పరుగులు చేసిన గిల్‌ను ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ బోల్తా కొట్టించాడు. లంచ్‌లోపు భారత్ రెండు వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసింది. అర్థ సెంచరీ తర్వాత శ్రేయస్ అయ్యర్‌తో జతకలిసిన జైస్వాల్.. మూడో వికెట్‌కు అతడితో కలిసి 90 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించాడు. తొలి టెస్టులో విఫలమైన అయ్యర్.. రెండో టెస్టులో కూడా అదే బాటపట్టాడు. అయ్యర్‌ను టామ్ హార్ట్లీ ఔట్ చేశాడు. టీ విరామానికి ముందు జైస్వాల్ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. ఆరంభంలో నిలకడగా ఆడిన యశస్వి ఆ తర్వాత జోరు పెంచి 151బంతుల్లోనే సెంచరీ సాధించాడు. 94 పరుగుల వద్ద ఉండగా సిక్సర్‌తో శతకాన్ని కొట్టాడు. టెస్టులలో జైస్వాల్‌కు ఇది రెండో సెంచరీ కాగా స్వదేశంలో తొలి శతకం. అయ్యర్ నిష్క్రమించిన తర్వాత క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్‌తో కలిసి ఐదో వికెట్‌కు 70 పరుగులు జోడించాడు. అయితే మ్యాచ్ మరో ఐదు ఓవర్లలో ముగుస్తుందనగా అక్షర్.. బషీర్ వేసిన ఓవర్లో రిహాన్ అహ్మద్ చేతికి చిక్కాడు. లోకల్ బాయ్ శ్రీకర్ భరత్.. (17; 23బంతుల్లో 2ఫోర్లు, సిక్సర్) కూడా ధాటిగా ఆడబోయి రిహాన్ అహ్మద్ బౌలింగ్‌లో బషీర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఇంగ్లండ్ బౌలర్లలో అహ్మద్, బషీర్‌లకు రెండేసి ఆండర్సన్, హార్ట్లీకి ఒక వికెట్ దక్కాయి.

తొలి డబుల్ సాధించేనా..?

టెస్టులలో యశస్వికి ఇదే అత్యుత్తమ స్కోరు. గతేడాది వెస్టిండీస్ పర్యటనలో టెస్టుల్లో అరంగేట్రం చేసిన జైస్వాల్.. కెరీర్‌లో 6వ టెస్ట్ ఆడుతున్న జైస్వాల్.. వైజాగ్ టెస్టులో డబుల్ సెంచరీకి చేరువయ్యాడు. తొలి ఆట రెండో రోజు ముగిసేసరికి 179పరుగులతో డబుల్ సెంచరీ దిశగా పయనిస్తున్నాడు. టెస్టులలో తొలి ద్విశతకం చేయడానికి జైస్వాల్‌కు మరో 21 పరుగులు మాత్రమే కావాలి.

స్కోర్‌బోర్డు..

ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (బ్యాటింగ్) 179, రోహిత్ శర్మ (సి)పోప్ (బి)షోయబ్ 14, శుభ్‌మన్ (సి)ఫోక్స్ (బి)ఆండర్సన్ 34, శ్రేయస్ (సి)ఫోక్స్ (బి)హార్ట్లీ 27, రజత్ పటీధర్ (బి)రేహన్ అహ్మద్ 32, అక్షర్ పటేల్ (సి)రేహన్ అహ్మద్ (బి)షోయబ్ బషీర్ 27, శ్రీకర్ భరత్ (సి)షోయబ్ బషీర్ (బి)రేహన్ అహ్మద్ 17, అశ్విన్ (బ్యాటింగ్) 5, అదనం 1. (93ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 336పరుగులు. **వికెట్ల పతనం:** 1/40, 2/89, 3/17, 4/249, 5/301, 6/330 **బౌలింగ్:** ఆండర్సన్ 17-3-30-1, రూట్ 14-0-71-0, హార్ట్లీ 18-2-74-1, షోయబ్ బషీర్ 28-0-100-2, రేహన్ అహ్మద్ 16-2-61-2.

తొలి వన్డేలో ఆస్ట్రేలియా గెలుపు

వెస్టిండీస్‌తో సిరీస్

మెల్‌బోర్న్: రెండో టెస్టులో ఆస్ట్రేలియాకు షాకిచ్చి అనూహ్య విజయం సాధించిన వెస్టిండీస్.. వన్డే సిరీస్‌లో ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోయింది. మెల్‌బోర్న్ వేదికగా శుక్రవారం ముగిసిన తొలి వన్డేలో ఆసీస్.. 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. విండీస్ నిర్దేశించిన 232 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్.. 38.3 ఓవర్లలోనే ఛేదించింది. వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ (65; 43 బంతుల్లో 10ఫోర్లు, సిక్సర్)తో రాణించాడు. టాస్ నెగ్గిన ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ విండీస్‌ను బ్యాటింగ్ చేయాల్సిందిగా ఆహ్వానించాడు. నాలుగో ఓవర్లోనే ఆ జట్టు ఓపెనర్లు అలిక్ అథనాజ్ (5), జస్టిన్ గ్రీవ్స్ (1)లు పెవిలియన్ చేరారు. కెప్టెన్ షై హోప్(12)తో పాటు మిడిలార్డర్ బ్యాటర్ కవెమ్ హాడ్జ్ (11) సైతం విఫలమయ్యారు. కానీ వన్ డౌన్ బ్యాటర్ కీసీ కార్టీ (88; 108బంతుల్లో 6ఫోర్లు, 2సిక్సర్లు), రోస్టన్ ఛేజ్(59)లు రాణించారు. ఆసీస్ బౌలర్లలో జేవియర్ బార్లెట్ నాలుగు వికెట్ల (4/17)తో చెలరేగాడు. సీన్ అబాట్, కామెరూన్ గ్రీన్‌లు తలా రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనలో ఆసీస్.. తొలి ఓవర్లోనే ఓపెనర్ ట్రావిస్ హెడ్(4) వికెట్‌ను కోల్పోయింది. కానీ జోష్ ఇంగ్లిస్.. గ్రీన్ (77నాటౌట్, 104బంతుల్లో 4ఫోర్లు, 2సిక్సర్లు)లు రెండో వికెట్‌కు 79 పరుగులు జోడించారు. ఇంగ్లిస్ నిష్క్రమణ అనంతరం క్రీజులోకి వచ్చిన స్టీవ్ స్మిత్ (79; 79బంతుల్లో 8ఫోర్లు)తో కలిసి గ్రీన్ మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించాడు. మూడో వికెట్‌కు వీరు అజేయంగా 149 పరుగులు జోడించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బార్లెట్‌కు లభించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0 ఆధిక్యతలో ఉండగా.. రెండో వన్డే సిడ్నీ వేదికగా ఆదివారం జరగనుంది.

సెమీస్‌కు అస్మిత

- క్వార్టర్స్‌లో ఓడిన మిథున్, ట్రీసా-గాయత్రి జంట
- థాయ్‌లాండ్ ఓపెన్

బ్యాంకాక్: థాయ్‌లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో అస్మిత ఛాలిహా మినహా మిగతా షట్లర్లందరూ క్వార్టర్‌ఫైనల్లో పరాజయాన్ని చవిచూశారు. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో అస్మిత 21-14, 19-21, 21-13తో వార్డోయో(ఇండోనేషియా)పై చెమటోడ్చి నెగ్గింది. ఇక పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో మిథున్ 19-21, 15-21తో మార్క్ కల్జోవో(నెదర్లాండ్స్) చేతిలో ఓడాడు. ఈ మ్యాచ్ కేవలం 43 నిమిషాల్లోనే ముగిసింది. ఇక మహిళల డబుల్స్ సంచలనం ట్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జంట మూడుసెట్ల హోరాహోరీ పోరులో 12-21, 21-17, 21-23తో ఇండోనేషియాకు చెందిన 4వ ర్యాంకర్ కుసుమ-ప్రథివి చేతిలో ఓటమిని చవిచూశారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68